ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

26.7.2025 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 51 | పేజీలు : 19 Pages : 19 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789




05

## నలుగురు విద్యార్థులకు ఎలుక కాటు

- సైదాపూర్ బీసీ గురుకులంలో దారుణం
- గదిలో చొరబడి కరిచిన ఎలుక
- అపరిశుభ్రతతోనే అని ప్రిన్సిపాల్ వివరణ

## హోటల్ యజమాని నుంచి 5 లక్షలు డిమాండ్

2 లక్షలు తీసుకుంటూ పట్టుబడ్డ రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్

02



## మోడీ విదేశీ పర్యటనల ఖర్చు
# 350 కోట్లు



- 2021 నుండి 2025 మధ్య ప్రధాని విదేశీ పర్యటనలు
- వెల్లడించిన విదేశాంగ శాఖ

**న్యూఢిల్లీ, జూలై 25:** ప్రధాని మోడీ విదేశీ పర్యటనల కోసం రూ.350 కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్రం ప్రకటించింది. 2021 నుండి 2025 మధ్య ప్రధాని పర్యటనల కోసం దేశ ఖజానా నుండి సుమారు రూ. 300 కోట్లు- వరకు ఖర్చు చేసినట్లు విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో అమెరికా, ఫ్రాన్స్, మారిషస్, థాయిలాండ్, శ్రీలంక, సౌదీ అరేబియా పర్యటనకు ఖర్చు చేసిన రూ.67 కోట్లు కూడా ఇందులో ఉన్నాయి. టిఎంసి రాజ్యసభ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ ప్రశ్నలకు విదేశాంగ మంత్రిత్వ శాఖ లిఖిత పూర్వక సమాధానమిచ్చింది.

మిగతా 4 లో

## అశ్లీల కంటెంట్ యాప్‌లపై నిషేధం

- చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరిక

02



## ఇలాంటి వ్యాజ్యంతో
# గేట్లు తెరిచినట్లే

- ఇతర రాష్ట్రాలకు అవకాశం ఇచ్చినట్టే
- నియోజకవర్గాల పునర్విభజన పిటిషన్‌పై కీలక తీర్పు
- పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం కోర్టు

**ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిని ఆమోదించ లేమని, దీనివల్ల ఇతరరాష్ట్రాల్లో సమస్యలు వస్తాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. 2026లో మొదటి జనగణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని, గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది.**

**న్యూఢిల్లీ, జూలై 25:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో అసెంబ్లీ సీట్లు పెంచేందుకు నియోజకవర్గాల పునర్విభజన పక్రియ నిర్వహించేలా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు తిరస్కరించింది. జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ తో పోలిస్తే, రాష్ట్రాలలో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉన్నాయనే వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను అమలు చేసేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రకటించింది.

మిగతా 4 లో




## ఐదోరోజూ సాగని పార్లమెంట్

- ఉభయ సభల్లో విపక్షాల నిరసన సోమవారానికి వాయిదా పడ్డ ఉభయసభలు

02



## తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

- 28న జరపాలని సీఎం నిర్ణయం

02



## మామునూరు ఎయిర్‌పోర్టులో కదలిక

- భూసేకరణకు రూ.205 కోట్లు విడుదల

02

## ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక అధికారుల నియామకం

02

02



## ప్రైవేట్ కాలేజీల్లో ఫీజుల నియంత్రణకు కమిటీ ఏర్పాటు

## డ్రోన్ టెక్నాలజీలో
# ముందంజ



- ఎపోనియా దేశ రాయబారితో మంత్రి శ్రీధర్ బాబు

03

## అపరిచితుడిలా రేవంత్



- ఒక్కోసారి రెమో.. మరోసారి రామ్‌లా..
- లింగంపేట ఆత్మగర్జన సభలో కేటీఆర్

03

03



## ప్రధాని మోడీనే అవమానిస్తారా

- సీఎం రేవంత్ వ్యాఖ్యలకు బీజేపీ అధ్యక్షుడు కౌంటర్

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు..



# ఐదోరోజూ సాగని పార్లమెంట్

## ఉభయ సభల్లో విపక్షాల నిరసన

## సోమవారానికి వాయిదా పడ్డ ఉభయసభలు



**న్యూఢిల్లీ, జూలై 25:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదవరోజు శుక్రవారం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండానే వాయిదా పడ్డాయి. దీంతో సభ సోమవారానికి వాయిదా పడ్డాయి. బీహార్ ప్రత్యేక ఓటర్ల జాబితా ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాలు నిరసన చేపడుతుంటే.. చర్చ జరిపేందుకు అనుమతిని ఇవ్వకుండా ప్రభుత్వం మొండిపట్టు పడుతోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నలుగురు కన్నా ఎక్కువ సభ్యులు ఉన్న పార్టీల లోక్‌సభ ఫ్లోర్ లీడర్లతో సమావేశాలు నిర్వహించారు. సమావేశం తర్వాత, ఏకాభిప్రాయం కుదిరిందని అన్నారు. లోక్‌సభ ఆపరేషన్ సిందూర్ గురించి సోమవారం చర్చ జరపనున్నట్లు తెలిపారు. సభ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో ఎస్ఐఆర్ సవరణ అంశాన్ని లేవనెత్తడానికి యత్నించారు. వారిలో చాలా మంది నినాదాలు చేపట్టారు. స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించేందుకు అనుమతించమని చెప్పారు. ప్రతిపక్షాలు సభలో నినాదాలు చేపట్టడంతో పాటు- ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో సభను మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా వేశారు. ముందుగా సభ ప్రారంభమైన వెంటనే తమిళనాడు నుండి కొత్తగా ఎన్ని-కై-న కమల్‌హాసన్, రాజాతి, ఎస్.ఆర్.శివలింగం, పి.విల్సన్‌లు ప్రమాణస్వీకారం చేశారు. బీహార్ ఎస్ఐఆర్ సహా వివిధ అంశాలపై చర్చను డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీ-సులను డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ రారు తిరస్కరించారు. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలసకార్మికులపై వివక్ష, భారత్ -యుకెల మధ్య టిఎస్ఎ ఒప్పందం వంటి వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ రూల్ 267 కింద 28 నోటీ-సులిచ్చారు. మధ్యాహ్నం 12గంటల వరకు సభ వాయిదా పడింది. వాయిదా అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడటానికి యత్నించారు. కానీ ప్రతిపక్ష ఎంపిల నిరసనల మధ్య రాజ్యసభ సోమవారానికి వాయిదా పడింది.

# తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

## 28న జరపాలని సీఎం నిర్ణయం



**హైదరాబాద్, జూలై 25:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ భేటీ వాయిదా పడింది. ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. మంత్రులు.. పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి.. ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లినట్లు- సమాచారం. ఈ సమావేశానికి సంబంధించి వారు కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు ఢిల్లీకి వెళ్లారు. ఇతర ఇద్దరు కీలక మంత్రులు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. దీంతో శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. దుగురు మంత్రులు దిల్లీలోనే ఉండటంతో క్యాబినెట్ సమావేశం వాయిదా వేయాలని సీఎం నిర్ణయించారు. ఈనెల 28న మధ్యాహ్నం 2 గంటలకు క్యాబినెట్ భేటీ- నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# అశ్లీల కంటెంట్ యాప్‌లపై నిషేధం

## కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరిక




**న్యూఢిల్లీ, జూలై 25:** అశ్లీల కంటెంట్‌ని ప్రసారం చేస్తున్న యాప్‌లపై కేంద్రం కొరడ ఝుళిపించింది. ఉల్లు, ఎఎల్‌టిటి సహా 24 యాప్‌పై కేంద్రం నిషేధం విధించింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. 24 యాప్‌లు, వెబ్‌సైట్లపై నిషేధం విధించిన కేంద్రం.. ఆ వెబ్‌సైట్లు, యాప్‌లు ఇంటర్నెట్‌లో కనిపించకుండా చేయాలని ఇంటర్నెట్ ప్రొవైడర్లను ఆదేశించింది. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఒటిటి ప్రసార యాప్‌లు, వాటి సర్వీస్ ప్రొవైడర్లు తాము ప్రసారం చేసే కంటెంట్ విషయంలో బాధ్యతయ-ుతంగా ఉండాలని పేర్కొంది. చట్టాలను ఉల్లంఘించే కంటెంట్‌ను ప్రసారం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఉల్లు, ఎఎల్‌టిటి, బిగ్ షాట్స్, బూమెక్స్, నవరస లైట్, గులాబ్ యాప్, కంగన్ యాప్, బుల్ యాప్, జల్వా యాప్, వావ్ ఎంటర్-టైన్‌మెంట్, లుక్ ఎంటర్-టైన్‌మెంట్, హిట్ ప్రైమ్, ఫినియో, షో ఎక్స్, సోల్ టాకీస్, అడ్డా టివి, హాట్‌ఎక్స్ విఐపి, హల్‌చల్ యాప్, మూడ్‌ఎక్స్, నియాన్‌ఎక్స్ విఐపి, ఫ్యుగి, మోజ్‌ఫిక్స్, -ట్రైఫ్లిక్స్ వంటివాటిని నిషేధించారు.దేశంలో అశ్లీల కంటెంట్‌పై నిషేధం ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఏదో ఒక మార్గంలో ఆ కంటెంట్‌ని ప్రసారం చేస్తున్నారు కొందరు. కొందరైతే.. అశ్లీల కంటెంట్ కోసం ఏకంగా యాప్స్‌ని తయారు చేసి.. దాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు.


# మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణకు 205 కోట్లు విడుదల

**హైదరాబాద్, జూలై 25 :** వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం పనుల్లో మరో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.205 కోట్లు- విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటికే భూములు కేటాయించలేదని ఆరోపణలు వచ్చాయి. మామునూరు వద్ద కొత్త బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు మార్చి నెలలో పచ్చజెండా ఊపారు. ఈ విమానాశ్రయానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత దస్త్రంపై సంతకం చేశారు. మరో 253 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే కొత్త విమానాశ్రయ నిర్మాణం మొదలుపెడతామని కేంద్రమంత్రి ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే భూసేకరణ కోసం ప్రభుత్వం తాజాగా నిధులు విడుదల చేసింది. దీంతో పనుల్లో వేగం పుంజుకోనుంది. భూములను ఇచ్చేందుకు స్థానికులు వెనకాడడం కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి

# తెలంగాణలో పీజీ ఈసెట్, లాసెట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, జూలై 25:** తెలంగాణలో పీజీ ఈసెట్, లాసెట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 26న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు- అధికారులు తెలిపారు. ఆగస్ట్ 1నుండి 9 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించారు. 11,12 తేదీల్లో మొదటి విడత వెబ్ ఆప్షన్లు, 16న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. ఆగస్ట్ 18 నుండి 21 వరకు కాలేజీల్లో విద్యార్థులు రిపోర్ట్ చేయాల్సి వుంటుందని అన్నారు. లాసెట్ అడ్మిషన్లకు ఆగస్ట్ 4 నుండి 14 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇచ్చారు. 16,17 తేదీల్లో వెబ్ ఆప్షన్లు, 22 సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. 22 నుండి 25 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం ఉంది.

# ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక అధికారుల నియామకం




**హైదరాబాద్, జూలై 25:** తెలంగాణలోని పది ఉమ్మడి జిల్లాలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారిగా సీ హరికిరణ్, కరీంనగర్ ప్రత్యేక అధికారిగా సర్ఫరాజ్ అహ్మద్, నిజామాబాద్ ప్రత్యేక అధికారిగా ఆర్ హన్మంతు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రత్యేకాధికారిగా డీ దివ్యను నియమించింది. మహబూబ్‌నగర్ ప్రత్యేక అధికారిగా రవి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారిగా శశాంక, మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిగా ఏ శరత్, ఖమ్మం ప్రత్యేకాధికారిగా కే సురేంద్రన్, హైదరాబాద్ జిల్లా ప్రత్యేక అధికారిగా ఇలంబర్తికి బాధ్యతలు అప్పగించింది.

# బెంగాల్ తీరం దాటిన వాయుగుండం

## నాలుగు రోజుల పాటు తేలికపాటి వర్షాలు



**హైదరాబాద్, జూలై 25:** వాయువ్య బంగాళాఖాతం, బెంగాల్ తీర ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం పశ్చియ వాయువ్య దిశగా కదిలి ఉదయం బెంగాల్-బంగ్లా తీరాలను దాటిందని వాతావరణశాఖ తెలిపింది. సాగర్ ద్వీపానికి 80 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాబోయే 24గంటల్లో ఉత్తర ఒడిశా, జార్ఖండ్ మీదుగా వాయువ్య, పశ్చిమ దిశగా కదిలే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తరప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా వాయుగుండం కేంద్రం వరకు ఉపరితల ద్రోణి సగటు- సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల నాలుగురోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, వికారాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, వరంగల్, జనగాం, జయశంకర్, పెద్దపల్లి, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఆసిఫాబాద్ జిల్లా రవీంద్రనగర్‌లో 7.5, కౌటాలలో 7.4, లోనవెల్లి 6.7 సెంటీ-మీటర్ల భారీ వర్షపాతం నమోదైంది.



# డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ ముందంజ

## ఆపరేషన్ సిందూర్‌లో వీటి సత్తా చాటాయి

## ఎసోనియా దేశ రాయబారితో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, జూలై 25:** డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ గణనీయ అభివృద్ధి సాధించిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌లో తయారైన డ్రోన్లు 'ఆపరేషన్ సిందూర్'లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించాయని చెప్పారు. ఎస్తోనియా దేశ రాయబారి మ్యారియే లూప్ ఆధ్వర్యంలో ఆ దేశ వాణిజ్య ప్రతినిధుల బృందంతో సచివాలయంలో మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ-గవర్నెన్స్, హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్‌లో ప్రపంచంలోనే అద్భుత ప్రగతి సాధించిన ఎస్తోనియా సహకారం తీసుకుంటామన్నారు. వాణిజ్యం, ఏఐ సాంకేతికత, సైబర్ సెక్యూరిటీలో కూడా కలిసి పనిచేయాలని ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని మంత్రి కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్రాండెడ్ మద్యం ఉత్పత్తి రంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందని.. తమతో కలిసి పనిచేసే విషయాన్ని పరిశీలించాలని మంత్రి సూచించారు. సెప్టెంబరులో తమ దేశం సందర్శించాలని శ్రీధర్‌బాబును ఎస్తోనియా రాయబారి మ్యారియే లూప్ కోరారు. తమ అధికారుల బృందం వచ్చి.. విద్య, ఈ-గవర్నెన్స్, ఏఐ, రోబోటిక్స్‌లో పరస్పరం సహకారంపై చర్చిస్తుందని మంత్రి తెలిపారు. సమావేశంలో ఐటీ-, పరిశ్రమల శాఖ ప్రత్యేక సీఎస్ సంజయ్ కుమార్, మీ సేవ కమిషనర్ రవికిరణ్, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడిగా కమల్ ప్రమాణం



**న్యూఢిల్లీ, జూలై 25:** నటుడు కమల్ హాసన్ సహా తమిళనాడు నుంచి కొత్తగా ఎన్నికైన నలుగురు రాజ్యసభ సభ్యులు శుక్రవారం రాజ్యసభ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం చేసిన ఇతర ముగ్గురు ఎంపీలు రాజాతి, ఎస్ఆర్. శివలింగం, పి.విల్సన్. కమల్ హాసన్ ఎంఎన్ఎం పార్టీకి చెందినవారు కాగా, మిగిలిన ముగ్గురు డిఎంకెకి చెందినవారు. నలుగురు సభ్యులు తమిళంలో ప్రమాణస్వీకారం చేశారు. తమిళనాడుకు చెందిన ఆరుగురు సభ్యులు గురువారం తమ పదవీకాలం పూర్తయిన తర్వాత పదవీ విరమణ చేశారు.

# కులగణనతో హామీ నిలబెట్టుకున్న కాంగ్రెస్

## మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**న్యూఢిల్లీ, జూలై 25:** ఢిల్లీలో అఖిల భారత నాయకత్వంతో కీలక సమావేశాలు జరిగాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిన్న ఖర్గే నివాసంలో తెలంగాణలో కులగణన, బీసీ రిజర్వేషన్లపై చర్చ జరిగింది.. భారత్ జోడో యాత్రలో అసమానతలు గమనించి కులగణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.. కేంద్రంలో అధికారంలోకి రాకపోయినా.. తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసిన కాంగ్రెస్ కుల గణన చేసింది అన్నారు. 56 ప్రశ్నలతో.. 150 ఇండ్లను ఒక బ్లాక్ గా చేసి, శాస్త్రీయ బద్ధంగా కులగణన చేశాం.. సర్వేలో మూడున్నర కోట్ల ప్రజలు స్వచ్ఛందంగా తమ సమాచారం ఇచ్చారు.. బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును గవర్నర్ కు పంపించాం.. రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది.. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కాంగ్రెస్ ఆలోచిస్తుంది.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో పాటు- కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చాం.. తెలంగాణ భవిష్యత్ నిర్మాణానికి అద్భుతమైన సర్వేను సిద్ధం చేశారనీ అగ్రనాయకులు చెప్పారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇక, బీజేపీ అభ్యంతరాలు చెప్పాలనుకుంటే అసెంబ్లీలోనే లెవనెత్తాల్సింది.. ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంటే బీజేపీ నేతలు భయపడుతున్నారని మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు. కిషన్ రెడ్డి జాగ్రత్త.. ప్రతిపక్ష నాయకుడిగా బీజేపీ బీసీకి అవకాశం ఇవ్వలేదు.. బండి సంజయ్ ను తొలగించి.. కిషన్ రెడ్డి ప్రెసిడెంట్ అయ్యారు.. తెలంగాణలో కమలం పార్టీ గెలిచే అవకాశం లేదు.. బీఆర్ఎస్ తో కుమ్మక్కై రాష్ట్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.. ముస్లింల రిజర్వేషన్లు గురించి బీజేపీ మాట్లాడుతుంది.. ముందు మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోముస్లిం రిజర్వేషన్లు తొలగించండి అని సవాల్ విసిరారు. బీజేపీ బీసీ రిజర్వేషన్లను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రారంభమయ్యే రిజర్వేషన్లు.. చట్ట సభల వరకు పోతాయన్నారు. బీజేపీ బీసీలకు వ్యతిరేకం.. వారిపై తిరుగుబాటు- తప్పదు.. తెలంగాణలో బీజేపీ బ్రతకడానికి ఎంఐఎం జపం చేస్తుంది.. ఎంఐఎం, బీజేపీ జపం చేస్తుందని పొన్న ప్రభాకర్ విమర్శించారు.

ప్రజా నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం 26 జూలై 2025 హైదరాబాద్


# ప్రధాని మోడీనే అవమానిస్తారా

- పొన్నంనో.. మహేశ్ గౌడ్‌నో సీఎం చేస్తారా?
- సీఎం రేవంత్ వ్యాఖ్యలకు బీజేపీ అధ్యక్షుడు రామ్ కౌంటర్



**హైదరాబాద్, జూలై 25:** రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు కాదు, భాస్కర్ అవార్డు ఇవ్వాలి.. నోబెల్ ప్రైజ్ కాదు, గోబెల్స్ ప్రైజ్ ఇవ్వాలి అంటూ బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు సెటైర్లు వేశారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా రేవంత్ రెడ్డిపై రామచందర్‌రావు మండిపడ్డారు. మోడీ సీఎం అయ్యే ముందు నుంచే బీసీ.. అప్పటి నుంచి ఎన్నో కులాలు బీసీల్లో కలిసిపోయినట్లు గుర్తు చేశారు. ఇక రాహుల్ గాంధీ తల్లిదండ్రులు వేర్వేరు మతాలకు చెందినవారు. ఆయన కులం ఏంటని ప్రశ్నించారు. నిజాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. బీసీ రిజర్వేషన్లపై తప్పు పట్టించరాదన్నారు. దత్తాత్రేయని వైస్ ప్రెసిడెంట్ చేయమన్నట్టే, మేము కూడా పొన్నం ప్రభాకర్‌ను లేదా మహేష్ గౌడ్‌ను సీఎం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. బీజేపీ బీసీ పక్షపాతి.. బీసీలను పార్టీకి దూరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. మేము 42 శాతం రిజర్వేషన్‌కు సపోర్టు ఇస్తున్నాం.. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కేంద్రంపై నెట్టవద్దని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. బీజేపీలో ఉన్న రెడ్డి నేతలెవరూ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా లేరని, పార్టీ లీడర్ మహేశ్వర్ రెడ్డి కూడా ఈ విషయాన్ని తెలియజేశారని చెప్పారు. గవర్నర్ దత్తాత్రేయ మీద రేవంత్ రెడ్డికి ప్రేమ ఉండడం సంతోషం అని రామచందర్ రావు తెలిపారు. నరేంద్ర మోడీ బిసి కాదని రేవంత్ రెడ్డి అవమానించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కన్వర్టడ్ అని రేవంత్ రెడ్డి కొత్త పదం సృష్టించారని రామచందర్ రావు ఎద్దేవా చేశారు. అయితే, పార్టీలో పోస్టుల కోసం ఒత్తిడి చేయొద్దు అన్నారు. మనం అందరం పార్టీ కార్యకర్తలమే, పదవులు వచ్చినవారు ఎక్కువ కాదు, రానివారు తక్కువ కాదని వెల్లడించారు. వారం రోజుల్లో పార్టీ కొత్త కమిటీని ప్రకటిస్తుంది.. అందులో మొత్తం 20 మందిని నియమిస్తాం.. 33 శాతం మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని రామచందర్ రావు చెప్పుకొచ్చారు. ఇక, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సూచనల మేరకు పార్టీ నేతలు ఎక్కువ టూర్లు చేయాలని, కార్యకర్తల్ని కలవాలని రామచందర్ రావు పేర్కొన్నారు. పార్టీ అంతర్గత సమస్యలు కుటుంబ సమస్యల వంటివే, వాటిని బయటకు తీసుకురావద్దు అన్నారు.

# అపరిచితుడిలా రేవంత్

- ఒక్కోసారి రెమో.. మరోసారి రామ్‌లా కనిపిస్తాడు
- కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చి గొప్పలు
- గురుకులాల్లో విద్యార్థులకు విషం
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పాల్సిందే
- లింగంపేట ఆత్మగర్జన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**కామారెడ్డి, జూలై 25:** సీఎం రేవంత్‌లో అపరిచితుడు ఉన్నాడు.. ఒక్కోసారి రెమో, రామ్‌లా కనిపిస్తాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా నటిస్తున్నాడని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఓటే తూటా.. కాంగ్రెస్ బట్టలు విప్పాలి అన్నారు. ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు.. కానీ, మూటలు డిల్లీకి వెళ్తున్నాయి.. రాహుల్ గాంధీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయ్ అంటూ కేటీఆర్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించిన ఆత్మగర్జన సభలో కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పుడుతుందన్నారు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారన్నారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు-, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటు-ంది. సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటు-ందని అన్నారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వంద మంది పిల్లలు బలి అయ్యారని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటు-కు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీ-ల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని వ్యాఖ్యానించారు.

# హుస్సేన్ సాగర్‌లో పూర్తిస్థాయి నీటిమట్టం

**హైదరాబాద్, జూలై 25:** ఎగువ ప్రాంతాలనుంచి వస్తున్న వరద ప్రవాహంతో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. బంజారా, కూకట్ పల్లి, బుల్కాపూర్ నాలాలనుంచి హుస్సేన్ సాగర్ కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో హుస్సేన్ సాగర్ నీటి మట్టం ఫుల్ ట్యాంక్ లెవెల్ కు చేరింది. హుస్సేన్ సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 513.41 మీటర్లు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 513.19 మీటర్లకు చేరింది. ఎ÷ుర పరిధి దాటకుండా వాటర లెవెల్ ను మెయింటెన్ చేస్తున్నారు అధికారులు. తూముల ద్వారా మిగతా నీటిని మూసిలోకి విడుదల చేస్తున్నారు. హుస్సేన్ సాగర్ కు ఎగువనుంచి 400 క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో వస్తుండగా..776 క్యూసెక్కుల నీటి ని ఔట్ ఎ÷-లో ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ వరదనీరు అశోక్ నగర్, దోమలగూడ, అంబర్ పేట్ గోల్నాక ద్వారా వెల్లి మూసీ లో వరద నీరు కలుస్తుంది.



# రాజస్థాన్‌లో ఘోర దుర్ఘటన

## పాఠశాల కూలి ఏడుగురు మృతి



**జయపుర, జూలై 25:** రాజస్థాన్‌లోని ఝాలవర్‌లో ప్రభుత్వ పాఠశాల భవనం కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య ఏడుకు పెరిగింది. శుక్రవారం ఉదయం 8.30 గంటల సమయంలో ఝాలవర్ జిల్లా మనోహర్ థానాలోని పిప్లోడి ప్రభుత్వ పాఠశాల భవనం ఒక్కసారిగా కూలిపింది. ఈ ప్రమాదంలో నలుగురు చిన్నారులు అక్కడికక్కడే మరణించారు. మరో ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. దాంతో మొత్తం మృతుల సంఖ్య ఏడుకు పెరిగింది. ఈ ప్రమాదంలో సుమారుగా మరో 40 మంది విద్యార్థులు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. ప్రమాద సమాచారం అందుకున్న అధికారులు, సహాయక సంబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు యత్నిస్తున్నారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అనుమానిస్తున్నారు. కాగా శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనంపై గ్రామస్తులు ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఎవరూ పట్టించుకోక పోవడంతో వర్షం కారణంగా బిల్డింగ్ గోడ కూలిపోయింది. అధికారుల నిర్లక్ష్యంవల్ల ప్రమాదం జరిగిందని స్థానికులు మండిపడుతున్నారు.



# బిసి రిజర్వేషన్లు తప్పుల తడక

## కేవలం ముస్లింలకు మాత్రమే లబ్ది
## ఎంఐఎంకు లబ్ది చేకూరేలా రిజర్వేషన్లు
## బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిది
## మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జూలై 25:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రిజర్వేషన్లతో నిజమైన బిసిలు నష్టపోతారని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బిసిలకు రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తున్నారని అన్నారు. నాంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..10 శాతం ఈబిసి రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారని తెలియజేశారు. 42 శాతం రిజర్వేషన్లతో బిసిలకు న్యాయం జరగదని చెప్పారు. బిసి రిజర్వేషన్ వల్ల ఎంఐఎం పార్టీకే లబ్ది చేకూరుతుందని అన్నారు. బిసిని ముఖ్యమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందా అని ప్రశ్నించారు. బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిదే అని కొనియాడారు. రాజకీయ లబ్ది కోసమే బిసి రిజర్వేషన్ అంశాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తుకుందని విమర్శించారు. ప్రజలు తిరస్కరిస్తున్నా కాంగ్రెస్ కు బుద్ధి రాలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్న 3 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని, నరేంద్ర మోడీ కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే బిసి జాబితాలో చేర్చిందని చెప్పారు. పెంచిన బిసి రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నాం అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్ మెట్రో ఫేస్- 2 గురించి తెలంగాణ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మధ్యనే డిపీఆర్ కేంద్రానికి వచ్చింది.. మెట్రోపై అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంది.. మెట్రో గురించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా సమాచారం ఇవ్వాల్సి ఉంది.. సీఎంకి మెట్రో గురించి అవగాహన లేదు.. మెట్రో లైన్ల నిర్వాహణ ఎవరు చేస్తారు.. నష్టాలు ఎవరు భరిస్తారు.. గతంలో ఇచ్చిన సంస్థకు రెండో దశ నిర్మాణ నిర్వాహణ ఇస్తారా.. కొత్త సంస్థ వస్తే వాటితో సమన్వయం ఒప్పందం అంశాలు కేంద్రానికి తెలియజేయాల్సి ఉంటు-ందన్నారు. మెట్రో విషయంలో కేంద్రం రాష్ట్రానికి సహకారంతో పాటు- నిధులను ఇస్తుంది.. మెట్రో విషయంలో కేంద్ర- రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు-కు మోడీ సర్కార్ సిద్ధంగా ఉంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇక, నేను రాష్ట్ర అంశాలను అనేక సార్లు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వేసే పనికిరాని ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను అని తేల్చి చెప్పారు. కేసీఆర్ ను కాపాడాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు.. కాంగ్రెస్- బీఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహన కుదిరింది.. ఇక, బండి సంజయ్- ఈటల రాజేందర్ విషయంలో బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి తెలిపారు.

# చిత్తశుద్ధి ఉంటే బీసీ బిల్లు ఆమోదింపజేయండి

## బీజేపీ నేతలకు విప్ ఆది శ్రీనివాస్ సవాల్



**హైదరాబాద్, జూలై 25:** బీజేపీ అగ్రకుల పార్టీ అని, బీసీ బిల్లుకు ఆమోదం తెలపకుండా ఆ పార్టీ నేతలు అనవసరమైన మాటలు మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆక్షేపించారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిల్లును ఆమోదించేలా ఒత్తిడి తేవాలన్నారు. బిల్లును ఆమోదించాలని కేంద్రం, బీజేపీ అధిష్ఠానాన్ని ఎంపీ రఘునందన్‌రావు ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కావొద్దని ఆయన కోరుకుంటున్నారని మండిపడ్డారు. మా పీసీసీ అధ్యక్షుడు బీసీ బిడ్డ. మరి మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు? బీసీలకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని మీ అధిష్ఠానాన్ని ఎందుకు డిమాండ్ చేయట్లేదు? మేం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. భవిష్యత్తులో అన్ని అవకాశాలు కల్పించి తీరుతాం. బీసీ బిడ్డ కాకపోయినా మా సీఎం రేవంత్‌రెడ్డి బీసీ బిల్లు తీసుకొచ్చారు. కాంగ్రెస్‌కు రఘునందన్‌రావు పాఠాలు అవసరం లేదు. సామాజిక న్యాయం అంటేనే కాంగ్రెస్. మీ వల్ల కాకపోతే రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాక బిల్లును ఆమోదించుకుంటాం అని ఆది శ్రీనివాస్ అన్నారు.

# ప్రైవేట్ కాలేజీల్లో ఫీజుల నియంత్రణకు కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్, జూలై 25 :** రాష్ట్రంలోని ప్రైవేట్ కాలేజీల్లో ఫీజుల నియంత్రణకు తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ కాలేజీల్లో ఫీజుల నియంత్రణ కోసం రెగ్యులరేషన్ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 9 మందితో ఏర్పాటైన ఈ రెగ్యులరేషన్ కమిటీ చైర్మన్‌గా ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి నియమితులయ్యారు. 2025 నుంచి 28 మధ్య పారామీటర్స్ పరిగణలోకి తీసుకుని రిపోర్ట్ ఇవ్వాలని కమిటీ-ని ఆదేశించింది ప్రభుత్వం. ఈ కమిటీ- అధికారులు, ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలతో చర్చించి ఫీజుల నియంత్రణకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. ఈ కమిటీ- సిఫారసుల ఆధారంగా ప్రైవేట్ కాలేజీల్లో ఫీజుల నియంత్రణపై తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకోనుంది.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...



## సంపాదకీయం



# సమస్యలపై చర్చించే చిత్తశుద్ధి ఏదీ

పార్లమెంటులో సమస్యపై ఎలా చర్చించాలన్న వ్యూహం కనబడడం లేదు. తాము వాయిదా తీర్మానాలు ఇస్తే చర్చ జరగాల్సిందే అన్న ధోరణిలో విపక్షలు ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇది కుదరదు. వాయిదా తీర్మానాలు లేకున్నా అసవరమైన సందర్భాల్లో రూల్ పొజిషన్‌ను బట్టి సమస్యలపై చర్చకు అవకాశం ఉంది. దీనిని ఉపయోగించుకోవడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. ఎందుకంటే ఐదురోజులుగా పార్లమెంట్ ఎలాంటి కార్యలాపాలు లేకుండా సాగుతోంది. అనేక అంశాలు చర్చించాల్సి ఉంది. వారు కోరుకుంటునన బీహార్ ఓటరల్ జాబితాయే గాకుండా అనేక అంశాలు ఉన్నాయి. వాటిని ఎలా చర్చించాలో ప్రణాళిక లేకుండా పోతోంది. తమ గొంతు నొక్కుతున్నారని విపక్షనేత రాహుల్ చెప్పడం సిగ్గుచేటు. రూల్ ప్రకారం పోతే ప్రభుత్వమే దిగివస్తుంది. చచ్చినట్లు అంశం ఏదైనా చర్చిస్తారు. సమాధానం ఇస్తారు. అలా చేయడంలో విపక్ష పార్టీలో విఫలం అవుతున్నాయి. కేవలం వాయిదా తీర్మానాలు ఇవ్వడం, సభను అడ్డుకోవడం, బయటకు వచ్చి మీడియాతో మాట్లాడడం మాత్రమే చేస్తున్నారు. నిజానికి జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం, రైతుల సమస్యలు చర్చించడానికి సమయం కావాలి. వీటిని ఎజెండగా చేసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్థులు నకిలీలతో రైతులను నిలువునా ముంచుతున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే ఋణాలలో కోత పెడుతున్నారు. అడ్తిదారులు, కమీషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్దంగా ఉంటున్నారు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వీటికితోడు భారీ వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నాయి. జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. పార్లమెంటులో ఇలాంటి సమస్యలు చర్చకు రావడం లేదు. ఎంతసేపు ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప సమస్యలపై ఎంపిలకు అవగాహన లేకుండా పోతోంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించు కోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకో వాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ రంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. రైతులనే ప్రోత్సహించి పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలపై చర్చ చేయాలి. రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ వాగ్దానాన్ని నెరవేర్చగలగాలి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. ఈ విధానాలనే పార్లమెంటులో చర్చించడం లేదు. రాజకీయ పార్టీల ప్రాధాన్యాలు మారాలి. ప్రజల సమస్యలను ఎంచుకున ముందకు సాగితేనే మంచిది.

# ఇలాంటి వ్యాఖ్యంతో గేట్లు తెరిచినట్లే

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలన విషయంలో గల తేడాను కూడా ధర్మాసనం ప్రస్తావించింది. జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ ను కేంద్రపాలిత ప్రాంతంగా తిరిగి ఏర్పాటు చేయడం వల్ల రాజ్యాంగంలోని 7వ భాగంలోని 3వ అధ్యాయంలోని నిబంధనలు వర్తించబోవని జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మాత్రమే డీలిమిటేషన్ పక్రియ చేపట్టి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగం ఆర్టికల్ 170(3) ప్రకారం డీలిమిటేషన్ కోసం వచ్చిన పిటిషన్ ను స్వీకరించడానికి వీలు లేదని కోర్టు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థికరణ చట్టం లోని సెక్షన్ 25 డీలిమిటేషన్ కు సంబంధించిన రాజ్యాంగం ఆర్టికల్ 170కి లోబడి ఉందని, దీని ప్రకారం 2026 లో చేపట్టనున్న జనాభా లెక్కల షెడ్యూల్ గణాంకాలను ప్రచురించిన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతకు ముందు విచారణ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ, ఏపీ, తెలంగాణాలను మినహాయించి, కొత్తగా ఏర్పడిన జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోనే అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టడం అసమంజసం, రాజ్యంగ విరుద్ధమని పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్ కోసం చేపట్టిన డీలిమిటేషన్ పక్రియను ప్రస్తావిస్తూ, ఆంధప్రదేశ్ పునరవ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నియమింపబడిన ఏకై-క కమిషన్ ఈ డీలిమిటేషన్ కమిషన్ అని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదించారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు జస్టిస్ జోక్యం చేసుకుంటూ, కేంద్రం ఎప్పుడు డీలిమిటేషన్ చట్టం చేసినా అది అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా వర్తింపజేయాలన్నది మీ ఉద్దేశ్యమా అని న్యాయవాదిని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తరుపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్ తన వాదనలో ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను ఎత్తిచూపారు. ఈ రాష్ట్రాలు డీలిమిటేషన్ పక్రియకోసం 2026 జనాభా లెక్కలవరకూ వేచి ఉండవలసిందేనని పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది పెద్దఎత్తున చేపట్టవలసిన కసరత్తు అనీ, రాత్రికి రాత్రే దీనిని చేపట్టలేమని నాగరాజ్ వాదించారు. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. జమ్ముకశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ.. 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటిషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం.. ఏకపక్షం, వివక్ష కాదని స్పష్టం చెప్తూ పురుషోత్తం రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## ప్రధాని మోడీ విదేశీ పర్యటనల ఖర్చు
# రూ.350 కోట్లు

మొదటి పేజీ తరువాయి



ఫిబ్రవరి 10 నుండి 13 మధ్య మోడీ ఫ్రాన్స్, అమెరికాలను సందర్శించారని, ఫ్రాన్స్ పర్యటనకు అత్యధికంగా 25 కోట్లు, అమెరికా పర్యటనకు రూ.16 కోట్లు ఖర్చు అయ్యాయని డేటా వెల్లడించింది. ఏప్రిల్ 3-6ల మధ్య థాయిలాండ్, శ్రీలంక పర్యటనలకు రూ.9 కోట్లకు పైగా ఖర్చయింది. థాయిలాండ్‌కు రూ.4 కోట్ల 92 లక్షలు, శ్రీలంకకు రూ.4 కోట్ల 46 లక్షలు). ఏప్రిల్ 22-23 మధ్య సౌదీ అరేబియాకు వెళ్లారు. ఈ పర్యటనకు రూ.15 కోట్ల 54 లక్షల 03వేల 792.47 ఖర్చయింది. మార్చి 11-12 మధ్య ప్రధాని మారిషస్‌కు, జులై 15-19 తేదీల మధ్య సైప్రస్, కెనడా , క్రొయేషియా మరియు ఘనాల్లో పర్యటించారు. జులై 2-9ల మధ్య ట్రినిడాడ్, టబాగో, అర్జెంటీ-నా, బ్రెజిల్ మరియు నమీబియాలను సందర్శించారు. కానీ ఈ బిల్లులు పూర్తికానందున ఖర్చుల వివరాలను వెల్లడించలేదు. 2024 లో, ఫిబ్రవరి 13-15 మధ్య ప్రధాని యుఎఇ, ఖతార్‌లను సందర్శించారు. ఆ సమయంలో దేశ ఖజానా 3 కోట్ల14 లక్షల30వేల 607 రూపాయలు ఖర్చు చేయగా, మార్చి 22-23 మధ్య భూటాన్ పర్యటనకు 4కోట్ల 50లక్షల27వేల 271రూపాయలు ఖర్చు చేసింది. జూన్ 13-14 మధ్య ఇటలీ పర్యటన కోసం రూ. 14కోట్ల 36లక్షల 55వేల 289 ఖర్చు చేసింది. జులై8-10 మధ్య ఆస్ట్రియా మరియు రష్యా పర్యటనల కోసం వరుసగా రూ. 4 కోట్లకు పైగా, రూ. 5 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024 ఆగస్టు 21-23 మధ్య జరిగిన రెండు పర్యటనల కోసం ఈ క్రింది ఖర్చు చేసినట్లు- విదేశాంగ శాఖ తెలిపింది. పోలాండ్ కు రూ.10 కోట్లకు పైగా, ఉక్రెయిన్‌కు రూ.2కోట్లకు పైగా ఖర్చు చేసింది. సెప్టెంబర్ 3-5 మధ్య బ్రూనై పర్యటనకు కేంద్రం రూ కోట్లకు పైగా ఖర్చు చేయగా సింగపూర్ పర్యటన కోసం రూ.7కోట్లకు పైగా ఖర్చు చేసింది. సెప్టెంబర్ 21-23 మధ్య అమెరికా పర్యటన కోసం కేంద్రం రూ.15కోట్ల 33లక్షల 76వేల 348 ఖర్చు చేసింది. అక్టోబర్ 10-11 మధ్య తేదీలలో లావో డిపిఆర్ పర్యటనకు రూ.3 కోట్లు- ఖర్చు చేసింది. అక్టోబర్ 22-23 తేదీలలో జరిగిన రష్యా పర్యటనకు రూ.10 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024లో నవంబర్ 16-21 మధ్య నైజీరియా (రూ.4,46,09,640), బ్రెజిల్ (రూ.5,51,86,592) మరియు గయానాల్లో (రూ.5,45,91,495) ఖర్చయ్యాయి. డిసెంబర్ 22న కువైట్ పర్యటన కోసం రూ.2 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు- తెలిపింది. 2023లో మే 19 నుండి డిసెంబర్ 1 వరకు ప్రధాని మోడీ 11 దేశాలకు ఆరు సార్లు పర్యటించారు. ఖర్చులు జపాన్ (రూ.17,19,33,365), ఆస్ట్రేలియా (రూ.6,06,92,057), అమెరికా (రూ.22,89,68,509), ఫ్రాన్స్ (రూ.13,74,81,530, దక్షిణాఫ్రికా (రూ.6,11,37,355), యుఎఇకి రూ.4 కోట్ల 28 లక్షల 88వేల 197రూపాయలు ఖర్చైనట్లు- విదేశాంగశాఖ వెల్లడించింది.

# మాల్దీవులకు భారత్ అండ

**రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తాం ● ప్రధాని మోడీ వెల్లడి**



**న్యూఢిల్లీ,జూలై 25:** భారత్‌కు మాల్దీవులు అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మన పొరుగు దేశంగా ఆ దేశానికి ప్రముఖ స్థానం ఉందని, ఆ దేశాన్ఇన అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రకటించారు. లైన్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తామన్నారు. ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జుతో భేటీ- అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వాణిజ్య, రక్షణ మౌలిక వసతులు తదితర రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయని చెప్పారు. భారత్-మాల్దీవుల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు ప్రారంభమైనట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక పెట్టు-బడుల ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు కృషి చేయనున్నాయని చెప్పారు. భారత్ అనుసరించే 'పొరుగుకే తొలి ప్రాధాన్యం', 'మహాసాగర్' విధానాల్లో మాల్దీవులకు ముఖ్యమైన స్థానం ఉందన్నారు. రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకునేందుకు ద్వీప దేశానికి భారత్ ఎప్పుడూ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం మాల్దీవులకు వెళ్లిన ప్రధాని మోదీకి అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు సహా కీలక మంత్రులు వెలెనా ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సైనికుల నుంచి ప్రధాని మోదీ గౌరవ వందనం స్వీకరించారు. ఇరుదేశాల మంత్రుల స్థాయిలో చర్చలతోపాటు- మోదీ, మొయిజ్జుల మధ్య భేటీలు జరిగాయి. ఈ సందర్భంగా పలు ద్వైపాక్షిక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిసింది.

# సరిహద్దులో పేలిన ల్యాండ్ మైన్

**పేలుడు ధాటికి జవాన్ మృతి**



**శ్రీనగర్, జూలై 25:** జమ్మూ కాశ్మీర్‌లో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ వెంబడి ల్యాండ్‌మైన్ పేలింది. మందు పాతర పేలుడు ధాటికి ఒక భారత జవాన్ మృతి చెందగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అధికారుల వివరాల ప్రకారం.. పూంచ్ జిల్లాలోని కృష్ణ ఘాటి ప్రాంతంలో శుక్రవారం (జూలై 24) రోజు మాదిరిగానే సైనికులు కుంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలోనే ఎప్పుడో అమర్చిన ల్యాండ్ మైన్ బ్లాస్ట్ అయ్యింది. పేలుడి తీవ్రతకు7 ఓఆ÷ రెజిమెంట్‌కు చెందిన అగ్నివీర్ జవాన్ లలిత్ కుమార్ ప్రాణాలు కోల్పోగా జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ తో సహా మరో ఇద్దరు గాయపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించామని, చికిత్స కొనసాగుతోందని తెలిపారు. ప్రస్తుతం వారి హెల్త్ కండిషన్ నిలకడగానే ఉందని వెల్లడించారు. కాగా, జమ్మూ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి ల్యాండ్‌మైన్ పేలుళ్లు కొత్తేమీ కాదు. 2025, మే నెలలో కూడా ఇలాంటి సంఘటనే ఒకటి చోటు-చేసుకుంది. పూంచ్ జిల్లాలోని ఎల్‌ఓసీ వెంబడి ల్యాండ్ మైన్ పేలి ఓ జవాన్ తీవ్రంగా గాయపడ్డాడు. దిగ్వార్ సెక్టార్‌లోని ఫార్వర్డ్ ప్రాంతంలో సైనికులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

# అటవీ అధికారి ఇంట్లో నోట్ల కట్టలు

**విజిలెన్స్ సోదాల్లో బంగారం, నగదు పట్టివేత**



**భువనేశ్వర్,జూలై25:** ఒడిశాలో మరో బారీ అవినీతి చేప ష్టబడింది. శుక్రవారం ఉదయం రామచంద్ర నేపక్ అనే అటవీశాఖ అధికారి ఇంట్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించి భారీగా నగదుతోపాటు- బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు 16 బంగారు నాణేలు , రూ.1.44 కోట్ల నగదు గుర్తించినట్లు వెల్లడించారు. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. రామచంద్ర గతంలో జైపూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారిగా విధులు నిర్వర్తించే వారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో.. ఒడిశా, జైపుర్‌లో ఆరు చోట్ల ఏక కాలంలో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. జైపుర్‌లో అతడు నివాసం ఉన్న అపార్ట్‌మెంట్‌లో గుట్టలు గుట్టలుగా నగదు బయటపడుతుండటంతో.. లెక్కించేందుకు ప్రత్యేకంగా కరెన్సీ కౌంటింగ్ మెషీన్‌ను తీసుకెళ్లాల్సి వచ్చింది. ఆయన నివాసంతోపాటు-, ఆయన పని చేసిన కార్యాలయం, అత్తవారిల్లు, భువనేశ్వర్‌లోని ఆయన సోదరుడి ఇంట్లోనూ సోదాలు ఇంకా కొనసాగుతున్నట్లు- అధికారులు వెల్లడించారు. నాలుగు రోజుల క్రితం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న నిత్యానంద నాయక్ అనే అధికారి ఇంట్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించగా.. 115 ప్లాట్లు- ఉన్నట్లు- తేలిన సంగతి తెలిసిందే. నాయక్ పేరుతో 53 ప్లాట్లు-, ఆయన భార్య పేరుపై 42, ఇద్దరు కుమారులపై 16, కుమార్తె పేరు మీద మరో నాలుగు ప్లాట్లు- రిజిస్టర్ అయినట్లు- గుర్తించారు. తాజాగా ఒడిశాకు చెందిన మరో అధికారి ఇంట్లో ఇంత భారీ మొత్తంలో డబ్బు, బంగారం బయటపడటం మరోసారి చర్చనీయాంశమైంది.

# నేడు బీఆర్‌ఎస్వీ విద్యార్థి సదస్సు

**హైదరాబాద్,జూలై25:** బీఆర్‌ఎస్వీ రాష్ట్రస్థాయి తెలంగాణ విద్యార్థి సదస్సు జూలై 26వ తేదీన శనివారం జరగనుంది. హైదరాబాద్ ఉప్పల్‌లోని మల్లాపూర్ వీఎన్‌ఆర్ గార్డెన్స్‌లో ఈ సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి తదితరులు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో సభా స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, గ్యాదరి కిశోర్, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరిశీలించారు. శనివారం ఉదయం 10 గంటలకు మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు ఉపన్యాసంతో ఈ సదస్సు ప్రారంభం కానుంది. లంచ్ తర్వాత ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ప్రసంగిస్తారు. తదనంతరం బీఆర్‌ఎస్వీ విద్యార్థులకు కేటీ-ఆర్ దిశానిర్దేశర చేయనున్నారు.

# నలుగురు విద్యార్థులకు ఎలుక కాటు

- సైదాపూర్ బీసీ గురుకులంలో దారుణం
- గదిలో చొరబడి కరిచిన ఎలుక
- అపరిశుభ్రతతోనే అని ప్రిన్సిపాల్ వివరణ






**నేటి సాక్షి, హుజురాబాద్ టౌన్:** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న సైదాపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో నలుగురు విద్యార్థులకు ఎలుక కరిచింది. శుక్రవారం ఉదయం గదిలో చొరబడి ఏకంగా కొరికింది. ఈ విషయాన్ని విద్యార్థులు ప్రిన్సిపాల్‌కు చెప్పగా, వారిని ఆస్పత్రికి తరలించారు. పాఠశాల ఆవరణలో రైస్ మిల్లు ఉండటంతో అపరిశుభ్ర వాతావరణం కారణంగా ఎలుకల తీవ్రత ఎక్కువైందని, ఈ క్రమంలో పాఠశాలలో ఎలుకలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని ప్రిన్సిపాల్ రాణి తెలిపారు. గదిలో ఉన్న నలుగురిని ఎలుక కొరకగా, వారితో పాటు ఆ గదిలో ఉన్న అందరు విద్యార్థులకు చికిత్సలు చేయించామని తెలిపారు. ఎలుకల నివారణకు చర్యలు తీసుకున్నామని, చుట్టుపక్కల చెత్తాచెదారం నిండి రైస్ మిల్లు ఉండటంతో ఎలుకల బాధ ఎక్కువైందని చెప్పారు. పాఠశాల భవనం చుట్టు పక్కల కలుషిత వాతావరణం ఉందని, కీటకాల బెడద కూడా ఉందన్నారు. ఈ సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

# 7వ క్లస్టర్ కబడ్డీ టోర్నమెంట్ షురూ



- అట్టహాసంగా ప్రారంభించిన కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు
- మూడు రోజుల పాటు పోటీలు.. 800 మంది కబడ్డీ క్రీడాకారులు హాజరు

నేటి సాక్షి, కరీంనగర్: కరీంనగర్ లోని వివేకానంద సీబీఎస్సీ హైస్కూల్‌లో ఏపీ, తెలంగాణ 7వ క్లస్టర్ కబడ్డీ పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు హాజరై, సీబీఎస్ఈ క్లస్టర్ కబడ్డీ టోర్నమెంట్ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కబడ్డీ టోర్నమెంటు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. 800 మంది కబడ్డీ క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కబడ్డీ అంటేనే కరీంనగర్ జిల్లా కేరాఫ్‌గా తీర్చిదిద్దుతామని, ఇందుకోసం కబడ్డీ క్రీడాకారులకు శిక్షణతోపాటు అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా కబడ్డీ క్రీడాకారులకు నిలయంగా మారుస్తామని, ఇందుకు ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ సహాయం తీసుకుంటామని తెలిపారు. క్రికెట్ తర్వాత అత్యంత క్రేజ్ ఉన్న క్రీడ కబడ్డీ అని, క్రీడాకారులు కబడ్డీపై ఆసక్తి కనబరచాలని సూచించారు. ఈ క్లస్టర్ కబడ్డీ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన జట్లకు తాను స్వయంగా నగదు బహుమతి అందిస్తానని రాజేందర్‌రావు ప్రకటించగా, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నాడి అమిత్ కుమార్, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సీహెచ్ సంపత్ రావు, జిల్లా కార్యదర్శి మల్లేశం గౌడ్, రెఫరీ బోర్డు చైర్మన్ లక్ష్మీనారాయణ, సీబీఎస్ఈ అబ్జర్వర్ లెంక వెంకటరమణ, వివేకానంద సీబీఎస్ఈ హైస్కూల్ చైర్మన్ పోల్సాని సుధాకర్, డైరెక్టర్ లలిత కుమారి, ప్రిన్సిపాల్ రేణుక, వైస్ ప్రిన్సిపాల్ ప్రశాంత్, హెచ్ఎం అనిత, అడ్మిన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చిత్తరంజన్, అడ్వైజరీ మెంబర్ గంద్ర లక్ష్మణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ టీ సత్యనారాయణ, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# అల్ఫోర్స్‌లో 'శ్రావణ మహోత్సవ్'

## ఉత్సవాలను ప్రారంభించిన నరేందర్‌రెడ్డి





**నేటి సాక్షి, కరీంనగర్:** శ్రావణమాసం ప్రారంభోత్సవం సందర్భంగా కరీంనగర్‌లోని కొత్తపల్లిలో ఉన్న అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో 'శ్రావణ మహోత్సవ్' కార్యక్రమానికి వైభవంగా నిర్వహించారు. దీనికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి హాజరై, కార్యక్రమాన్ంని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శ్రావణమాసం అనగానే పండుగ వాతావరణం వ్యాపిస్తుందని, ఈ మాసం అత్యంత పవిత్రమైనదిగా హిందువులు భావిస్తారని చెప్పారు. శ్రావణమాసం శివునికి అత్యంత ప్రీతికరమైన మాసమని, ఈ మాసంలో అనేక రకాలైన పూజలు నిర్వహిస్తారని, ముఖ్యంగా మహిళలు సౌభాగ్యం కోసం అనేక వ్రతాలు చేస్తారన్నారు. ఈ మాసంలోనే నాగుల పంచమి, రాఖీ పౌర్ణమి, శ్రీకృష్ణాష్టమి వేడుకలను చాలా శోభాయమానంగా నిర్వహిస్తారని చెప్పారు. మహిళలు ప్రతి శుక్రవారం గౌరీ మాత వ్రతాన్ని ఆచారిస్తారన్నారు. ఈ సందర్భంగా భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హెూటల్‌యజమాని నుంచి 5 లక్షలు డిమాండ్

## రూ.2 లక్షలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్



**నేటి సాక్షి, రాజేంద్రనగర్ :** ఏసీబీ అధికారులకు మరో అవినీతి తిమింగళం పట్టుబడింది. హెూటల్‌యజమాని నుంచి రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్‌రవికుమార్‌ఏసీబీ అధికారులకు పట్టుబడగా, హాట్‌టాపిక్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. ఓ హెూటల్‌లో తనిఖీలు చేయకుండా ఉండేందుకు యజమాని నుంచి రవికుమార్‌రూ.5 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో సదరు యజమాని ఏసీబీని ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సూచన మేరకు డిప్యూటీ కమిషనర్‌తో రూ.2 లక్షలకు ఒప్పందం కుదుర్చుకొని, శుక్రవారం రూ.2 లక్షలు అప్పగించగా, ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. డిప్యూటీ కమిషనర్‌ను అరెస్టు చేసి, జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు. ఈ కేసు ప్రస్తుతం దర్యాప్తులో ఉంది.

## టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా

# న్యాయవాది హనుమంతు



**నేటి సాక్షి, రంగారెడ్డి:** టీపీసీసీ లీగల్‌సెల్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా హ్యూమన్‌రైట్స్, ఆర్టీఐ కన్వీనర్‌గా వి కారాబాద్ జిల్లా ధారూర్ మండలం అంతారం గ్రామానికి చెందిన భ్యాగారి హనుమంతు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ లీగల్‌సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్, టీపీసీసీ లీగల్‌సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ భిక్షమయ్య గౌడ్ నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ భిక్షమయ్య గౌడ్‌ను న్యాయవాది హనుమంతు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీపీసీసీ లీగల్‌సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ మాట్లాడుతూ.. యువ న్యాయవాది హనుమంతుకు టీపీసీసీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. టీపీసీసీ లీగల్‌సెల్ కోసం కృషిచేస్తూ మరింత ఉన్నతంగా ఎదగాలని ఆక్షాక్షింస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ లీగల్‌సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ దేవగౌడ్, టీపీసీసీ లీగల్‌సెల్ రాష్ట్ర కన్వీనర్ కుర్మ నరేందర్ పాల్గొన్నారు.

### చాలా సంతోషంగా ఉంది..

టీపీసీసీ లీగల్‌సెల్‌లో అవకాశం కల్పించిన రాష్ట్ర చైర్మన్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ భిక్షమయ్యగౌడ్‌కు భ్యాగారి హనుమంతు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. గౌరవ పెద్దలు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నా బాధ్యతలను జాగ్రత్తగా నిర్వహిస్తానని చెప్పారు. టీపీసీసీ లీగల్‌సెల్‌కు తన వంతు సహకారం అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని చెప్పారు.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
26 జూలై 2025
హైదరాబాద్




# రోజూ గంటల తరబడి కూర్చుని పని చేస్తున్నారా..?

## కొన్నేళ్ల తర్వాత మీకు వచ్చే అనారోగ్య సమస్యలు ఇవే..!

ప్రస్తుతం చాలా మంది గంటల తరబడి కూర్చుని పనిచేసే ఉద్యోగాలే చేస్తున్నారు. ఒకప్పుడు శారీరక శ్రమ ఎక్కువగా చేసే ఉద్యోగాల్లో ఉండేవారు. మన పూర్వీకులు చేతి వృత్తులు, వృత్తి పనులు చేసేవారు. దీంతో వారికి రోజూ శారీరక శ్రమ ఉండేది. కానీ ఇప్పుడు అలా కాదు. ఎక్కడ చూసినా కంప్యూటర్లు వచ్చేశాయి. దీంతో మన పని చాలా తేలికైపోయింది. శారీరక శ్రమను మొత్తానికే తగ్గించేశారు. నూటికి 90 శాతం మంది కూర్చుని చేసే ఉద్యోగాలే చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు లేదా నైట్ షిఫ్ట్ అయితే రాత్రి నుంచి ఉదయం వరకు కూర్చుని గంటల తరబడి పనిచేస్తున్నారు. అయితే అంతా బాగానే ఉన్నా ఇలాంటి జీవన విధానం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. రోజూ శారీరక శ్రమ కచ్చితంగా ఉండాలని అంటన్నారు. రోజుకు 8 గంటల కన్నా ఎక్కువగా కూర్చుని పనిచేసే వారికి భవిష్యత్తులో పలు అనారోగ్య సమస్యలు వస్తాయని అంటున్నారు.

**వెన్నుపై భారం..**

రోజుకు 8 గంటలకన్నా ఎక్కువగా కూర్చుని పనిచేస్తే మన వెన్నెముక ఆకారం మారుతుందని వైద్య నిపుణులు అంటున్నారు. ఎక్కువ సేపు కూర్చుని ఉండడం వల్ల వెన్నెముక కండరాలు బలహీనంగా మారిపోతాయి. అలాగే పొట్ట, ఛాతి దగ్గర ఉండే కండరాల పటుత్వం తగ్గిపోతుంది. ఆయా భాగాల్లో రక్త సరఫరా సరిగ్గా జరగక వెన్నెముక ఆకారం పోతుంది. దీంతో వెన్ను నొప్పి మొదలవుతుంది. అలాగే చూపులో కూడా తేడా వస్తుంది. దృష్టి తగ్గుతుంది. తలనొప్పి సమస్య అధికంగా వస్తుంటుంది. రోజూ శారీరక శ్రమ లేకుండా గంటల తరబడి కూర్చుని పనిచేసేవారికి కొన్ని సంవత్సరాలకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని వైద్య నిపుణులు అంటున్నారు. అలాంటి వారికి ముందుగా బీపీ వస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగిపోతాయి. దీంతో హార్ట్ ఎటాక్ ముప్పు పెరుగుతుంది. ఏదో ఒక సమయంలో గుండె పోటు వస్తుంది. ఫలితంగా ప్రాణాంతకం అవుతుంది. కనుక రోజూ శారీరక శ్రమ ఉండాలని అంటున్నారు.

**షుగర్ వచ్చే అవకాశం..**

గంటల తరబడి కూర్చుని పనిచేసేవారిలో కాళ్లలో రక్త నాళాల్లో రక్త సరఫరా సరిగ్గా జరగక ఆయా భాగాల్లో రక్తం గడ్డ కడుతుంది. దీంతో వెరికోస్ వీన్స్ సమస్య వస్తుంది. అలాగే ఎక్కువ సేపు కూర్చుని పనిచేసేవారు అధికంగా బరువు పెరుగుతారు. శరీరంలో కొవ్వు చేరుతుంది. కండరాలు, ఎముకలు సైతం బలహీనంగా మారుతాయి. తీవ్రమైన నొప్పులు వస్తాయి. ఆయా భాగాలను కదిలించాలంటేనే నొప్పిగా ఉంటుంది. గంటల తరబడి కూర్చుని పనిచేయడం జీర్ణ వ్యవస్థపై కూడా ప్రభావం చూపిస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం కాదు. దీంతో అజీర్తి ఏర్పడుతుంది. ఇది మలబద్ధకానికి దారి తీస్తుంది. టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మానసికంగా ఒత్తిడి అధికంగా ఉంటుంది కనుక నిద్రపై ప్రభావం చూపిస్తుంది. నిద్ర సరిగ్గా పోలేకపోతుంటారు. డిప్రెషన్, ఆందోళన బారిన పడతారు.

**ఇలా చేయండి..**

ఆయా అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే రోజూ కనీసం 30 నిమిషాల పాటు ఏదైనా తేలికపాటి వ్యాయామం అయినా చేయాలని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే పనిచేసే సమయంలో వీలైనంత వరకు లేచి తిరిగే ప్రయత్నం చేయాలి. మధ్య మధ్యలో కాసేపు విరామం తీసుకోవాలి. ఆఫీసుల్లో లిఫ్ట్‌కు బదులుగా మెట్లను ఉపయోగించండి. సొంత వాహనాలు కాకుండా వీలున్నంత వరకు ప్రజారవాణాకు ప్రాధాన్యం ఇవ్వండి. మధ్యాహ్నం భోజనం చేయగానే సీట్‌లో కూర్చుని పనిచేయకుండా కాసేపు నిలబడి ఉండండి. ఆఫీసుల్లో మీటింగ్స్ పెడితే నిలబడి ఉండండి. రాత్రి పూట వీలైనంత త్వరగా నిద్రించేందుకు ప్రయత్నించండి. ఈ సూచనలు పాటిస్తే భవిష్యత్తులో వచ్చే అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.



# అధిక బరువు రొమ్ము క్యాన్సర్‌కు ప్రమాదం

## WHO తాజా హెచ్చరిక..!



హృదయ సంబంధ వ్యాధులతో బాధపడుతున్న మహిళలు, ముఖ్యంగా రుతుక్రమం ఆగిన మహిళల్లో బరువు ఎక్కువగా ఉన్నట్లయితే (అధిక BMI) రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) తాజా అధ్యయనంలో తెలిపింది. BMIలో ప్రతి 5 $kg/m^2$ పెరిగితే, గుండెజబ్బులు ఉన్న మహిళల్లో రొమ్ము క్యాన్సర్ ప్రమాదం 31% పెరుగుతుంది. గుండెజబ్బులు లేనివారిలో ఈ ప్రమాదం 13% పెరుగుతుంది. బరువు ఎక్కువగా (అధిక BMI) ఉండటం వల్ల, టైప్ 2 షుగర్ ఉన్నా లేకపోయినా, రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఒకే రకంగా పెరుగుతుందని WHO నివేదిక చెబుతోంది. అంటే షుగర్ కన్నా బరువు ఎక్కువగా ఉండటమే ఎక్కువ ముప్పుగా మారుతోంది.

ఈ అధ్యయనం ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO)కు చెందిన అంతర్జాతీయ క్యాన్సర్ పరిశోధనా సంస్థ (IARC) నేతృత్వంలో జరిగింది. ఇందులో యూరప్‌లోని EPIC, UK బయోబ్యాంక్ అనే డేటా ఆధారంగా 1.68 లక్షల మందికి పైగా రుతుక్రమం ఆగిన మహిళల ఆరోగ్య సమాచారం పరిశీలించారు. సగటుగా 10 సంవత్సరాలపాటు వీరి ఆరోగ్యాన్ని గమనించారు. ఆ కాలంలో 6,793 మహిళలకు రొమ్ము క్యాన్సర్ వచ్చినట్లు గుర్తించారు.

బరువు ఎక్కువగా ఉండడం, గుండెజబ్బులు కలిపి ఉన్న మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం గణంగా పెరుగుతోంది. అంచనా ప్రకారం, ప్రతి లక్ష మంది మహిళల్లో సాధారణంగా వచ్చే సంఖ్యతో పోల్చితే, అదనంగా 153 కేసులు రొమ్ము క్యాన్సర్ వస్తున్నాయని WHO అధ్యయనంలో తెలిపింది. ఈ విషయాలు భవిష్యత్‌లో క్యాన్సర్ పరీక్షలు (స్క్రీనింగ్‌లు) ఎలా చేయాలో, వాటిని ఎవరికి ప్రాధాన్యత ఇవ్వాలో నిర్ణయించడంలో ఉపయోగపడతాయని పరిశోధకులు తెలిపారు.

**ముఖ్యగమనిక:**

మహిళల ఆరోగ్యానికి బరువు నియంత్రణ చాలా అవసరం. ఇది కేవలం గుండె ఆరోగ్యం లేదా షుగర్ (డయాబెటిస్) కోసమే కాదు.. క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా బరువు ప్రధాన పాత్ర పోషిస్తుంది. కాబట్టి, రొమ్ము క్యాన్సర్‌కు గురయ్యే అవకాశమున్న మహిళలు బరువు తగ్గేందుకు ప్రయత్నించాలని ఈ అధ్యయనం సూచిస్తోంది.

# ఈ ముఖ్య విషయాలపై జాగ్రత్త.!

# ఇంట్లోనే బీపీ చెక్ చేసుకుంటున్నారా?




రక్తపోటు (బీపీ) చాలా మందికి సాధారణ సమస్యగా మారింది. దీనిని నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. అయితే, తరచూ హాస్పిటల్‌కి వెళ్లకుండానే, మనం ఇంట్లోనే బీపీ చెక్ చేసుకోవచ్చు. ముఖ్యంగా అధిక రక్తపోటు లేదా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు రెగ్యులర్‌గా బీపీ చెక్ చేసుకోవడం తప్పనిసరి. అయితే, ఇంట్లో బీపీ సరిగ్గా కొలవాలంటే పాటించాల్సిన కొన్ని జాగ్రత్తలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**సరైన బీపీ యంత్రాన్ని ఎలా ఎంచుకోవాలి**

- బ్రాచియల్ కఫ్ తీసుకోండి. ఇది మణికట్టు కఫ్ కంటే మీకు మరింత ఖచ్చితమైన రీడింగ్ ఇస్తుంది.
- ఆటోమేటిక్ మానిటర్ తీసుకోవడం ఉత్తమం.
- మెమోరీ ఉన్న మానిటర్ తీసుకోండి. ఇది పాత రీడింగ్‌లను సేవ్ చేస్తుంది.
- కఫ్ మీ చేయికి సరిగ్గా సరిపోయేలా చూసుకోండి.
- పరికరం కరెక్ట్‌గా పని చేస్తుందో లేదో చెక్ చేయండి. ఒకసారి డాక్టర్ వద్ద లేదా ఫార్మసీలో సరిచూసుకోండి.

**బీపీ చెక్ చేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- బీపీ చెక్ చేసే 30 నిమిషాల ముందు ధూమపానం చేయడం, టీ/కాఫీ తాగడం, లేదా వ్యాయామం చేసే అలవాటు మానుకోండి.
- ఐదు నిమిషాలు ప్రశాంతంగా కూర్చొని విశ్రాంతి తీసుకోండి.
- సరిగ్గా కూర్చొని బీపీ చెక్ చేసుకోవాలి. వెన్ను నిటారుగా ఉంచండి, పాదాలు నేలపై చదునుగా ఉంచండి. చేయి మడతపెట్టకుండా స్ట్రెయిట్‌గా ఉంచి బీపీ చెక్ చేసుకోండి.

**బీపీ ఎలా, ఎప్పుడు కొలవాలి?**


- కఫ్‌ను మోచేయి మడతకి ఒక అంగుళం పైన పెట్టాలి.
- ఒక నిమిషం తేడాతో రెండు సార్లు కొలవండి.
- ఉదయం ఒకసారి (మందు వేసుకునే ముందు), రాత్రి ఒకసారి (భోజనానికి ముందు) చెక్ చేయండి.
- ప్రతిరోజూ రెండు సార్లు బీపీ కొలవండి.
- మీ పరికరం, రీడింగ్‌లు డాక్టర్‌కి చూపించండి.

**ముఖ్య సూచన:**

ఇంట్లో కొలిచే బీపీ రీడింగ్‌లు, ఆసుపత్రిలో కొలిచే రీడింగ్‌లతో కొద్దిగా తేడా ఉండవచ్చు. కానీ మీరు వాడుతున్న పద్ధతి సరైందా? యంత్రం సరిగ్గా పని చేస్తుందా? అనే విషయంపై దృష్టి పెట్టండి.

# రోజుకు 7,000 అడుగులు..

## ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలు.!



రోజుకు కేవలం 7,000 అడుగులు నడవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని లాన్సెట్ పబ్లిక్ హెల్త్ తాజా అధ్యయనం వెల్లడించింది. ఈ అధ్యయనం ప్రకారం, నడక వల్ల శరీరానికే కాదు మనస్సుకు కూడా ప్రయోజనాలు కలుగుతాయి. ఈ అధ్యయనం ప్రకారం, రోజుకు 7,000 అడుగులు నడిస్తే మొత్తం మరణ ప్రమాదం 47% తగ్గుతుంది. డిమెన్షియా వచ్చే అవకాశం 38% తక్కువగా ఉంటుంది.

2014 నుండి 2025 మధ్యకాలంలో ప్రచురితమైన 88 ప్రముఖ అధ్యయనాల డేటాను పరిశీలించారు. మొత్తం 1.6 లక్షల మందికి పైగా పెద్దవారి జీవన శైలిని విశ్లేషించారు. ఇది నడక ఆరోగ్యంపై ఇంత వరకు జరిగిన పరిశోధనల్లోనే అత్యంత సమగ్ర అధ్యయనం అని పరిశోధకులు చెబుతున్నారు.


ఈ అధ్యయనం ప్రకారం, రోజుకు 7,000 అడుగులు నడవడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం 6% తక్కువగా ఉంటుంది. గుండె సంబంధిత వ్యాధులు 25%, టైప్ 2 డయాబెటిస్ 14% తక్కువగా ఉంటుంది. 7,000 అడుగులు నడవడం వల్ల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయని పరిశోధకులు స్పష్టం చేశారు. ముఖ్యంగా చురుకుగా లేని పెద్దవారికి ఇది మరింత ప్రాయోజనకరమని అంటున్నారు.

రోజుకు 7,000 అడుగులు నడవడం వల్ల:
మీ శారీరక ఆరోగ్యం మెరుగవుతుంది
మనోస్థితి స్థిరంగా ఉంటుంది
దీర్ఘకాలిక వ్యాధుల ముప్పు తగ్గుతుంది
జీవన నాణ్యత మెరుగవుతుంది

అందుకే రోజూ నడకకు కొద్దిపాటి సమయం కేటాయించాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# మెదడుకు మేత

భూమిపై ఉన్న జీవకోటిలో మనిషిని ప్రత్యేకంగా నిలిపేది.. అతని మెదడు మాత్రమే! తనకున్న అదనపు అర్హత.. అతని తెలివితేటలే! వాటి సాయంతోనే.. అన్ని జీవులపైనా ఆధిపత్యాన్ని చూపుతున్నాడు. ఈ క్రమంలో మనిషి మనుగడలో 'మెదడు' కీలకంగా మారుతున్నది. తాజాగా, వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా.. 'మెదడు ఆరోగ్యం'పై 'హార్వర్డ్ హెల్త్ పబ్లిషింగ్' కొన్ని సూచనలు చేసింది. వాటిని పాటిస్తే.. మెదడు ఆరోగ్యంతోపాటు మానసిక స్థితినీ మెరుగుపరుచుకోవచ్చు.



బ్రెయిన్‌ను నిత్యం పనిచేయిస్తూనే ఉండాలి. అప్పుడే దానిలో కొత్తకొత్త కనెక్షన్లు పుట్టుకొస్తాయి. కాబట్టి.. ఎప్పుడూ ఏదో ఒకటి చదువుతూ ఉండండి. క్రాస్‌వర్డ్స్, సుడోకు లాంటి పజిల్స్‌ను పూర్తిచేయడం, చదరంగా ఆడటం, వేరే భాష నేర్చుకోవడం.. ఇలా సరికొత్త సమాచారంతో మీ మెదడు కుస్తీ పడేలా చూసుకోండి.

**క్రమంతప్పని వ్యాయామం..**

మీ శరీరంతోపాటు మెదడునూ కాపాడుతుంది. రోజూ కనీసం 30 నిమిషాలపాటు నడిస్తే.. మెదడుకు కావాల్సిన ఆక్సిజన్ అందుతుంది. ఇది బ్రెయిన్‌లో కొత్త న్యూరాన్ల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. వ్యాయామంతో రక్తపోటు, ఒత్తిడి కూడా తగ్గుతుంది.

భోజనంలో అన్నిరకాల పదార్థాలు ఉండేలా చూసుకోండి. ఆకుకూరలు, బెర్రీలు, గింజలు, చేపలు, బీన్స్‌ను ఎక్కువగా తీసుకోండి. ఇవన్నీ మెదడు ఆరోగ్యానికి భరోసా ఇచ్చే ఒమేగా-3, ఫోలేట్, యాంటి ఆక్సిడెంట్లను అందిస్తాయి.

రక్తపోటును అదుపులో ఉంచుకోండి. ముఖ్యంగా, మధ్య వయస్కులలో అధిక రక్తపోటు.. చిత్తవైకల్య ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. కాబట్టి, బరువును నియంత్రణలో ఉంచుకోవడంతోపాటు ఆహారంలో ఉప్పును తగ్గించుకోండి.

ఇక ధూమపానం, మద్యపానం కూడా మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పొగాకులో ఉండే నికోటిన్, మద్యంలో ఉండే కెఫీన్.. రక్త నాళాలపై ప్రభావం చూపుతాయి. వీటిని పక్కన పెట్టేస్తే.. బ్రెయిన్ బాగుంటుంది.

భావోద్వేగాలతోపాటు నిద్రనూ జాగ్రత్తగా చూసుకోండి. ఆందోళన, నిరాశ, అలసట, దీర్ఘకాలిక నిద్రలేమి.. ఏకాగ్రతతోపాటు జ్ఞాపకశక్తినీ దెబ్బతీస్తాయి. మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజూ ఏడు నుండి తొమ్మిది గంటలపాటు కంటినిండా నిద్రపోండి.

తలకు గాయం కాకుండా కాపాడుకోండి. ద్విచక్రవాహనాలు నడిపేటప్పుడు, క్రీడల సమయంలో తలకు దెబ్బతగలకుండా.. హెల్మెట్ ధరించండి. ఇలాంటి ఆరోగ్యకరమైన అలవాట్లు.. మెదడును సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచుతాయి.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
శనివారం 26 జూలై 2025 హైదరాబాద్


# భారత్ 358కు ఆలౌట్



## ఇంగ్లాండ్‌తో భారత్ నాలుగో టెస్ట్

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్, రెండో రోజు భారత్ 358 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మాంచెస్టర్ టెస్ట్‌లో మొదటి రోజు రిషబ్ పంత్ గాయపడిన కారణంగా, ఈ రోజు ధ్రువ్ జురెల్ వికెట్ కీపర్ బాధ్యతలు చేపట్టాడు. అయితే అవసరమైతే రిషబ్ పంత్ బ్యాటింగ్‌కు వస్తాడని బీసీసీఐ ముందే చెప్పింది.రెండో రోజు ఆట మొదలైన తరువాత జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో హ్యారీ బ్రూక్‌కు క్యాచ్ ఇచ్చి రవీంద్ర జడేజా (20 పరుగులు) వెనుదిరిగాడు. ఈ విధంగా భారత్ టీమ్ 5వ వికెట్ కోల్పోయింది. శార్దూల్ ఠాకూర్? 41 పరుగుల వద్ద (ఆరో వికెట్) ఔట్ అయ్యాడు. దీని తరువాత మొదటి రోజు రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడిన రిషబ్ పంత్ బ్యాటింగ్‌కు వచ్చాడు. తరువాత వాషింగ్టన్ సుందర్ (27 పరుగుల) భారీ షాట్ ఆడి క్రిస్ వోక్స్‌కు చిక్కాడు. ఈ విధంగా భారత్ టీమ్ ఏడో వికెట్ కోల్పోయింది. తరువాత వచ్చిన అన్షుల్ కాంబోజ్ డకౌట్ అయ్యాడు. ఈ క్రమంలోనే రిషబ్ పంత్ అర్ధ శతకం సాధించాడు. అయితే ఆర్చర్ రిషబ్ పంత్‌ను (54 పరుగుల వద్ద) క్లీన్ బౌల్డ్ చేశాడు. బుమ్రా (4 పరుగులు) పదో వికెట్?గా వెనుదిరిగాడు. దీనితో తొలి ఇన్నింగ్స్?లో 358 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మరోవైపు ఇంగ్లాండ్ బౌలర్లలో బెన్ స్టోక్స్ 5, ఆర్చర్? 3, వోక్స్, డాసన్ చెరో వికెట్ పడగొట్టారు.ఇంగ్లాండ్ ఇన్నింగ్స్?ను ప్రారంభించిన జాక్ క్రాలీ, డకెట్ దూకుడుగా ఆడారు. బెన్ డకెట్ కేవలం 46 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. మరోవైపు జాక్ క్రాలీ కూడా 73 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అయితే వీరి భాగస్వామ్యాన్ని జడేజా విడదీశాడు. జడేజా వేసిన 32 ఓవర్ చివరి బంతికి స్లిప్?లో కేఎల్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి జాక్ క్రాలీ (84 పరుగులు) వెనుదిరిగాడు. మంచి దూకుడుతో ఆడిన బెన్ డకెట్ (94 పరుగులు) వద్ద అన్షుల్ కాంబోజ్ వేసిన బంతిని ఆడి వికెట్ కీపర్ జురెల్?కు క్యాచ్ ఇచ్చాడు. అన్షుల్‌కు టెస్ట్ కెరీర్?లో ఇదే తొలి వికెట్ కావడం గమనార్హం. రెండో రోజు ఆట ముగిసే సమయానికి జో రూట్ (11 పరుగులు), ఓలీ పోప్ (20 పరుగులు) చేశారు. ఇంగ్లాండ్ రెండో రోజు ఫస్ట్ ఇన్నింగ్స్?లో రెండు వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. అంటే ఇంగ్లాండ్ ఇంకా 133 పరుగుల వెనుకంజలో ఉంది.నాలుగో టెస్ట్ మొదటి రోజు ఆడుతున్న సమయంలో బంతి బ్యాట్‌కు తగిలిన తర్వాత కుడి పాదానికి బలంగా తాకడంతో రిషబ్‌పంత్‌కు గాయమైంది. పాదం బాగా వాయడంతోపాటు రక్తస్రావం కూడా జరిగింది. దీంతో రిషబ్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. నడవలేని పరిస్థితుల్లో ఉన్న రిషబ్ పంత్‌ను గోల్ఫ్‌కార్ట్‌లో పెవిలియన్‌కు తరలించారు. పంత్ 6 వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అయితే ఇవాళ అనూహ్యంగా రిషభ్? పంత్ బ్యాటింగ్‌కు దిగడం, అర్ధ సెంచరీ చేయడం గమనార్హం. మరోవైపు జోఫ్రా ఆర్చర్ లైన్-లెంగ్త్ తో విధ్వంసం సృష్టించాడు. మ్యాచ్ ప్రారంభంలో రాణించినప్పటికీ.. ఆర్చర్ భారత తొలి ఇన్నింగ్స్ లోయర్ ఆర్డర్ లో వికెట్లు తీశాడు. ఆర్చర్ టీమిండియాకు గట్టి షాక్ ఇచ్చాడు. ముఖ్యమైన మూపడు వికెట్లు పడగొట్టాడు. దీంతో టీమిండియాకు భారీ ఎదురుదెబ్బ తగిలిందని చెప్పవచ్చు. రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రాలను అవుట్ చేసి..ఇంగ్లీష్ జట్టుకు ఊపిరిపోశాడని చెప్పవచ్చు. కాలు నొప్పితో బాధపడుతున్నప్పటికీ బ్యాటింగ్ కు వచ్చిన రిషబ్ పంత్ వికెట్ కీలకమైంది. శార్దూల్ ఠాకూర్ ఔట్ అయిన తర్వాత పంత్ బ్యాటింగ్ కు వచ్చాడు. 17 పరుగులు చేశాడు. తన 37 పరుగుల ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లాడు. పంత్ క్రీజులో తన సమయాన్ని ఉపయోగించుకున్నాడు. కాలు నొప్పి ఉన్నప్పటికీ పంత్.. పోరాట స్ఫూర్తితో దూకుడు బ్యాటింగ్ కొనసాగింది. ఆర్చర్ బంతికి పంత్ సిక్స్ కూడా కొట్టాడు. ఫైనల్‌గా ఆర్చర్ వేసిన బౌల్ కు బౌల్డ్ అయ్యాడు. మాంచెస్టర్ టెస్ట్‌లో, జోఫ్రా ఆర్చర్ భారత ఇన్నింగ్స్‌లో 113వ ఓవర్‌ను బౌలింగ్ చేశాడు. ఈ ఓవర్‌లోని మూడవ బంతిని.. మంచి లెంగ్త్‌తో బౌలింగ్ చేశాడు. అది ఆఫ్ స్టంప్ దగ్గర నుండి స్వింగ్ అయింది. పంత్ దానిని డిఫెండ్ చేయడానికి ప్రయత్నించడంలో విఫలమైంది. బంతి నేరుగా స్టంప్‌ను తాకింది. బంతి చాలా వేగంగా తగిలి స్టంప్ గాలిలోకి ఎగిరి చాలా దూరం వెళ్లి వెనక్కి పడిపోయింది. గాయం ఉన్నప్పటికీ బ్యాటింగ్‌కు వచ్చిన పంత్, ఈ విధంగా అవుట్ అవడంతో నిరాశకు గురయ్యాడు. మహ్మద్ సిరాజ్ పంత్ ను ఓదార్చాడు. పంత్‌ను అవుట్ చేసిన తర్వాత, జోఫ్రా ఆర్చర్ చాలా ఉత్సాహంగా సంబరాలు చేసుకుంటున్నట్లు కనిపించాడు. స్టంప్‌ను కాలితో తన్నుతూ సంబురాలు చేసుకోవడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



## చరిత్ర సృష్టించిన కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్

చెస్ ప్రపంచ కప్‌లో భారత్ చరిత్ర సృష్టించింది. చెస్ వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకున్న మొదటి భారత క్రీడాకారిణిగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచింది. ఫైనల్ చేరిన రెండో భారత క్రీడాకారిణిగా తెలుగు తేజం, గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి నిలిచింది. అంతకు ముందు ఫిడె చెస్ వరల్డ్ కప్ సెమీఫైనల్లోకి ప్రవేశించిన తొలి భారత క్రీడాకారిణిగా కోనేరు హంపి చరిత్ర సృష్టించగా, ఈ జాబితాలో రెండో క్రీడాకారిణిగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచింది. భారతదేశానికి చెందిన గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి ఫిడే చెస్ ప్రపంచ కప్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం రాత్రి జరిగిన సెమీ-ఫైనల్ టై బ్రేక్‌లో చైనాకు చెందిన టింగ్‌జీ లేయిని ఓడించి కోనేరు హంపి ఫైనల్లోకి ప్రవేశించింది. ఈ విజయంతో కోనేరు వచ్చే ఏడాది జరగనున్న కాండిడేట్స్ టోర్నమెంట్‌కు నేరుగా అర్హత సాధించారు. ఫైనల్లో భారత్‌కే చెందిన దివ్య దేశ్‌ముఖ్‌తో హంపి తలపడనుంది.చెస్ ప్రపంచకప్‌లో రెండో సెమీఫైనల్ భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి, చైనాకు చెందిన టింగ్‌జీ లేయి మధ్య జరిగింది. అయితే ఈ సెమీఫైనల్‌లో 2 క్లాసికల్ లెగ్‌లు డ్రాగా ముగియడంతో ఫలితాన్ని తేల్చడానికి టై బ్రేక్ నిర్వహించాల్సి వచ్చింది. గురువారం రాత్రి జరిగిన టైబ్రేక్‌లో చైనా క్రీడాకారిణి టింగ్‌జీని 5-3 తేడాతో ఓడించి కోనేరు హంపి ఫైనల్‌కు చేరుకుంది. చెస్ వరల్డ్ కప్‌లో ఫైనల్ చేరడం ఆమెకు ఇదే తొలిసారి. ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. తొలిసారి ఇద్దరు భారత క్రీడాకారిణులు ఫైనల్ చేరుకున్నారు. తెలుగు తేజం, భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి, 19 ఏళ్ల టీనేజ్ సంచలనం దివ్య దేశ్‌ముఖ్ ఫైనల్లో తలపడనున్నాయి.

## 15 ఫోర్లు, 7 సిక్సర్లతో ఏబీ డివిలియర్స్ ఊచకోత

దక్షిణాఫ్రికా ఆటగాడు ఏబీ డివిలియర్స్ 2025 వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో దుమ్మురేపుతున్నాడు. ఇంగ్లాండ్ ఛాంపియన్స్‌తో జరిగిన 8వ మ్యాచ్‌లో, డివిలియర్స్ తన తుఫాను బ్యాటింగ్‌తో బౌలర్లను ఆశ్చర్యపరిచాడు. దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ తరపున డివిలియర్స్ కేవలం 41 బంతుల్లోనే సెంచరీ చేసి జట్టుకు సులభమైన విజయాన్ని అందించాడు. టోర్నమెంట్‌లో దక్షిణాఫ్రికాకు ఇది వరుసగా రెండో విజయం. ఈ మ్యాచ్‌లో ఏబీ డివిలియర్స్ 51 బంతుల్లో 116 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 15 ఫోర్లు, 7 సిక్సర్లు కూడా ఉన్నాయి. ఈ విధంగా, దక్షిణాఫ్రికా ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా మ్యాచ్‌ను గెలుచుకుంది.



## పరుగుల వర్షం కురిపిస్తున్న తిలక్ వర్మ



తిలక్ వర్మ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో పరుగుల వర్షం కురిపిస్తున్నాడు. ఈ టీమిండియా బ్యాటర్ ఇప్పటి వరకు రెండు సెంచరీలు చేశాడు. ఈ క్రమంలో ఇంగ్లండ్ గడ్డపై ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపిస్తున్నాడు. ఒకవైపు భారత జట్టు ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ ఆడటంలో బిజీగా ఉండగా, మరోవైపు ఇంగ్లాండ్‌లో జరిగిన కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో తన అద్భుతమైన ప్రదర్శనతో తిలక్ వర్మ బౌలర్ల పాలిట యముడిలా మారాడు. 2025 కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో హాంప్‌షైర్ తరపున ఆడుతున్న తిలక్ వర్మ నాటింగ్‌హామ్‌షైర్‌పై 112 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. దాని ఆధారంగా హాంప్‌షైర్ ఈ మ్యాచ్‌లో అద్భుతమైన పునరాగమనం చేసింది. ఈ సమయంలో, అతను పాకిస్తాన్ దిగ్గజ బౌలర్‌పై సత్తా చాటాడు.కౌంటీ ఛాంపియన్‌షిప్ 2025 డివిజన్-1లో జరిగిన 47వ మ్యాచ్‌లో, హాంప్‌షైర్ బ్యాటర్ తిలక్ వర్మ నాటింగ్‌హామ్‌షైర్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అతను 256 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సర్లతో 112 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను పాకిస్తాన్ బౌలర్ మహ్మద్ అబ్బాస్ బౌలింగ్‌లో రెచ్చిపోయాడు. అతని అద్భుతమైన ఇన్నింగ్స్ ఆధారంగా, హాంప్‌షైర్ మూడవ రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్లకు 367 పరుగులు చేసింది.అంతకుముందు, నాటింగ్‌హామ్‌షైర్ తన తొలి ఇన్నింగ్స్‌ను 8 వికెట్లకు 578 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. హాంప్‌షైర్ ఇంకా నాటింగ్‌హామ్‌షైర్ కంటే 211 పరుగులు వెనుకబడి ఉంది. ఈ మ్యాచ్‌లో, తిలక్ వర్మ బ్యాటింగ్‌కు వచ్చేసరికి, జట్టు స్కోరు 2 వికెట్లకు 111 పరుగులు. ఆ తర్వాత, అతను జాగ్రత్తగా ఆడటం ప్రారంభించి ఒక ఎండ్‌లో నిలిచిపోయాడు. మరోవైపు, హాంప్‌షైర్ 173 పరుగుల వద్ద నాలుగు వికెట్లు కోల్పోయింది. కానీ తిలక్ వర్మ, కెప్టెన్ బిన్ బ్రౌన్ (28 పరుగులు) కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు.తిలక్, బ్రౌన్ ఐదవ వికెట్‌కు 58 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. బ్రౌన్ ఔట్ అయిన తర్వాత, ఫెలిక్స్ ఆర్గాన్ (71 నాటౌట్) తిలక్‌కు మద్దతుగా నిలిచాడు. ఆరో వికెట్‌కు ఇద్దరూ 126 పరుగులు జోడించారు. ఈ సమయంలో తిలక్ వర్మ ఈ సీజన్‌లో తన రెండవ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఈ సమయంలో అతను నాటింగ్‌హామ్‌షైర్ బౌలర్లు మహ్మద్ అబ్బాస్ , జోష్ టంగ్, బ్రెట్ హట్టన్, ఫర్హాన్ అహ్మద్‌లపై పరుగుల వర్షం కురిపించాడు. అంతకుముందు అతను తన తొలి మ్యాచ్‌లోనే సెంచరీ చేసిన సంగతి తెలిసిందే.కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో తన తొలి మ్యాచ్‌లోనే తిలక్ వర్మ సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్ హాంప్‌షైర్, ఎసెక్స్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో తిలక్ వర్మ ఎసెక్స్‌పై 241 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్లతో 100 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ డ్రా అయింది. ఆ తర్వాత, వూస్టర్‌తో జరిగిన రెండవ మ్యాచ్‌లో, అతను 56, 47 పరుగుల ఇన్నింగ్స్‌లు ఆడాడు. తిలక్ వర్మ తొలిసారి కౌంటీ క్రికెట్ ఆడుతున్నాడు.

## గిల్ మైండ్‌సెట్‌ను మార్చుకోవాలి


### మాజీ క్రికెటర్ మైఖేల్ వాన్ సూచన



ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో టీమిండియా పుంజుకోవాలంటే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన మైండ్‌సెట్‌ను మార్చుకోవాలని మాజీ క్రికెటర్ మైఖేల్ వాన్ అన్నాడు. విరాట్ కోహ్లీ తరహాలో దూకుడుగా కెప్టెన్సీ చేయాలని సూచించాడు. మాంచెస్టర్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో టీమిండియా వెనుకంజలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులే చేసింది. అనంతరం ఇంగ్లండ్ దూకుడుగా తమ తొలి ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. ఓపెనర్ బాజ్ బాల్ గేమ్‌తో ఎదురుదాడికి దిగడంతో ఒక్క సెషన్‌లోనే 148 పరుగులు చేసింది.రెండో రోజు ఆట అనంతరం శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీపై మాట్లాడిన మైఖేల్ వాన్.. ఇలా అయితే కష్టమని చెప్పాడు. మైదానంలో దూకుడుగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించాడు. మూడో రోజు ఆటలో మెరుగైన ప్రదర్శన చేస్తేనే టీమిండియా ఈ మ్యాచ్‌తో పాటు సిరీస్‌లో పుంజుకోగలదన్నాడు. 'ఈ సిరీస్ గమనాన్ని మూడో రోజు ఆట నిర్దేశించనుంది. మూడో రోజు ఆటలో ఇంగ్లండ్ మెరుగైన ప్రదర్శన చేస్తే ఈ మ్యాచ్ గెలవడంతో పాటు సిరీస్‌ను కైవసం చేసుకుంటుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా పుంజుకోవాలంటే టీమిండియా తమ మైండ్‌సెట్‌ను మార్చుకోవాలి. శుభ్‌మన్ గిల్ విరాట్ కోహ్లీ మైండ్ సెట్‌తో రావాలి. మూడో రోజును ఆటను గెలవాలనే కసితో ఆడాలి. మూడో రోజు ఆటలో భారత్ గెలిస్తే.. ఈ మ్యాచ్ సజీవంగా ఉంటుంది. ఈ మ్యాచ్ గెలిచే అవకాశాలు కూడా ఉంటాయి. అలా కాకుండా మూడో రోజు చేతులెత్తేస్తే మాత్రం మ్యాచ్‌తో పాటు సిరీస్ కూడా చేజారుతుంది.'అని మైఖేల్ వాన్ హెచ్చరించాడు.ఇక రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 46 ఓవర్లలో 2 వికెట్లకు 225 పరుగులు చేసింది. ఓపెనర్లు బెన్ డకెట్(100 బంతుల్లో 13 ఫోర్లతో 94), జాక్ క్రాలీ (113 బంతుల్లో 13 ఫోర్లు, సిక్స్‌తో 84) తృటిలో శతకాలు చేజార్చుకున్నారు. క్రీజులో ఓలిపోప్(16 బ్యాటింగ్)తో పాటు జోరూట్(0 బ్యాటింగ్) ఉన్నాడు. భారత బౌలర్లలో అరంగేట్ర పేసర్ అన్షూల్ కంబోజ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ తీసారు.

## హల్క్ హొగన్ మరణం

### గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి




ఆగ్నేయాసియాతోపాటు ప్రపంచవ్యాప్తంగా రెజ్లింగ్ అభిమానులకు బిగ్ షాక్. ప్రొఫెషనల్ రెజ్లింగ్‌లో కొత్త చరిత్ర సృష్టించిన లెజెండరీ రెజ్లర్ హల్క్ హొగన్ 71 ఏళ్ల వయసులో మరణించారు. ఫ్లోరిడా, క్లియర్‌వాటర్‌లోని తన నివాసంలో గుండెపోటు (కార్డియాక్ అరెస్ట్) రావడంతో ఆయనను వెంటనే ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూనే ఆయన మరణించినట్టు అంతర్జాతీయ మీడియాలో చెబుతోంది. ఈ ఘటన రెజ్లింగ్ ప్రపంచాన్ని విషాదంలో ముంచెత్తింది. ఆయన అభిమానులను షాక్‌కి గురయ్యారు. హల్క్ హొగన్ గత కొన్ని నెలలుగా ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్నారని వార్తలు వచ్చాయి. మే 2025లో ఆయన గొంతు, మెడకు సంబంధించిన శస్త్రచికిత్స (ఫోర్-లెవల్ ఎంటీరియర్ సెర్వికల్ డిస్కెక్టమీ అండ్ ఫ్యూషన్) చేయించుకున్నారు. ఈ శస్త్రచికిత్స ఆయన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపింది. అయినప్పటికీ ఆయన కోలుకుంటున్నారని కుటుంబం ప్రకటించింది. ఇటీవల ఆయన కోమాలో ఉన్నారని రుమర్లు వచ్చినప్పటికీ, ఆయన భార్య స్కై డైలీ ఈ ఆరోపణలను ఖండించారు. ఆమె ఇన్‌స్టాగ్రామ్ ద్వారా "ఆయన కోమాలో లేరు, ఆయన గుండె చాలా స్ట్రాంగ్‌గా ఉంది. కోలుకుంటున్నారు" అని ప్రకటించారు. ఇంతలో ఆయన మరణించారనే వార్త అభిమానుల్లో నిరాశను కలిగించింది. హల్క్ హొగన్ అసలు పేరు టెర్రీ యూజీన్ బోలియాగా .1953 ఆగస్టు 11న అమెరికా జార్జియా రాష్ట్రంలోని ఆగస్టాలో జన్మించారు. రెజ్లింగ్ రంగంలోకి అడుగుపెట్టిన తర్వాత ఆయన "హల్క్ హొగన్" అనే పేరుతో ప్రసిద్ధి చెందారు. 1970ల నాటికి ఆయన రెజ్లింగ్‌లో తన ప్రత్యేక శైలితో ఆకట్టుకున్నారు. 1980లలో ఆయన "హల్కమేనియా" అనే ఉత్సాహభరితమైన స్టోరీని క్రియేట్ చేశారు. రెజ్లింగ్‌ను ప్రపంచవ్యాప్త క్రీడగా మార్చారు. ఆయన ఎరుపు, పసుపు రంగుల డ్రెస్‌లు, హ్యాండిల్‌బార్ ముస్తాచ్,అనే ప్రసిద్ధ డైలాగ్‌తో అభిమానులను మంత్రముగ్ధులను చేశారు.హల్క్ హొగన్ రెజ్లింగ్ రంగంలో అనేక రికార్డులను సృష్టించారు. హల్క్ హొగన్ ఏడు సార్లు ఛాంపియన్‌షిప్ గెలిచారు. మొదటి తొమ్మిది రెజ్ల్‌మేనియా ఈవెంట్‌లలో ఎనిమిదిసార్లు ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఆయన ఆంద్రే ది జెయింట్, రాండీ సేవేజ్, ది రాక్ వంటి లెజెండ్‌లతో పోరాడిన విషయం రెజ్లింగ్ చరిత్రలో ప్రత్యేకమైనది. 1996లో ఆయన తన "హాలీవుడ్ హల్క్ హొగన్" పేరుతో న్యూ వరల్డ్ ఆర్డర్యాక్షన్‌ను స్థాపించి, తన కెరియర్‌లో కొత్త అధ్యాయం ప్రవేశపెట్టారు. ఈ మార్పు రెజ్లింగ్ రంగంలో భారీ మలుపు తిప్పింది. రెజ్లింగ్ బియోండ్: సినిమాలు మరియు టీవీరెజ్లింగ్‌తోపాటు హల్క్ హొగన్ హాలీవుడ్‌లోనూ తన గుర్తింపు సాధించారు. 1982లో వచ్చిన "రాకీ %×××%" సినిమాలో థండర్‌లిప్స్ పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకర్షించారు. "నో హోల్డ్స్ బార్డ్", "సబర్బన్ కమాండో", "మిస్టర్ నానీ" వంటి సినిమాల్లో నటించిన ఆయన, తన రెజ్లింగ్ బలాన్ని సినిమాల్లోనూ ప్రదర్శించారు. "హొగన్ నోస్ బెస్ట్" అనే రియాలిటీ టీవీ షోలో తన కుటుంబంతో కలిసి పాల్గొనడం ద్వారా ఆయన ప్రజల మదిలో మరింత స్థిరపడ్డారు. ఈ షో 2005 నుంచి 2007 వరకు ప్రసారం అయ్యింది. హల్క్ హొగన్ తన రెజ్లింగ్ కెరియర్‌లో అనేక విధాలుగా గాయపడ్డారు. ఇవి ఆయన ఆరోగ్యంపై ఎక్కువ ఒత్తిడి తీసుకొచ్చాయి. గత దశాబ్దంలో ఆయన 25 శస్త్రచికిత్సలు చేయించుకున్నారని ఆయన ఒకసారి వెల్లడించారు. అయినా తన ఆరోగ్య సమస్యలను అధిగమించి రెజ్లింగ్ రంగంలో తిరిగి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. 2025లో రియల్ అమెరికన్ ఫ్రీస్టైల్ రెజ్లింగ్ అనే కొత్త వెంచర్‌ను ప్రారంభించి, దాని కమిషనర్‌గా నియమితులయ్యారు. ఈ క్రీడను ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు ఆయన ఆసక్తి చూపించారు. హల్క్ హొగన్ మరణించిన రోజున ఉదయం, ఫ్లోరిడాలోని నివాసానికి అత్యవసర సేవల విభాగాలు చేరుకున్నాయి. గుండెపోటు రావడంతో ఆయనను స్ట్రెచర్‌పై ఆస్పత్రికి తరలించగా, అక్కడ ఆయన మరణించినట్టు నిర్ధారణ అయ్యింది.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# వార్ -2 ట్రైలర్ విడుదల

## అదరగొట్టిన ఎన్టీఆర్, హృతిక్

జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న మల్టీస్టారర్ వార్-2 ట్రెండింగ్ లోకి వచ్చేసింది. ఆగస్టు 14న రిలీజ్ కాబోతున్న ఈ సినిమా ట్రైలర్ ను తాజాగా రిలీజ్ చేశారు. ఇందులో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ పాత్రలకు సమాన న్యాయం దక్కినట్టు- కనిపిస్తోంది. ఇందులో ఎన్టీఆర్ ను హృతిక్ రోషన్ పాత్రకు సమానంగా యాక్షన్ సీన్లు ఇచ్చేశారు. ఎవరిని ఎక్కువ చేయకుండా.. ఎవరినీ తక్కువ చేయకుండా ఇందులో ఇద్దరినీ సమానంగా చూపించిన విధానినికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆ మధ్య ఎన్టీఆర్ బర్త్ డే గిఫ్ట్ గా వచ్చిన టీజర్ పై ఎన్టీఆర్ ఫ్యాన్స్ తీవ్రంగా హర్ట్ అయ్యారు. ఈ టీ-జర్ పై ట్రోల్స్ స్టార్ట్ చేశారు. ఎన్టీఆర్ ను కావాలనే తక్కువ చేసి చూపించారంటూ నానా రచ్చ చేశారు. అయాన్ ముఖర్జీ, హృతిక్ రోషన్, యష్ రాజ్ ఫిలిమ్స్ ను సోషల్ మీడియాలో ఏకి పారేశారు.  దాంతో మూవీ టీజర్ కు ఎన్టీఆర్ టీజర్లకు వచ్చేంత ఆదరణ రాలేదు. ఆ ఎఫెక్ట్ -ట్రైలర్ లో స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్టీఆర్ ను ఏ మాత్రం తక్కువ చేయకుండా ట్రైలర్ లో చూపించారు. ఒక రకంగా చెప్పాలంటే హృతిక్ రోషన్ పాత్ర కంటే ఎన్టీఆర్ పాత్రకు ఎక్కువ స్పేస్ ఇచ్చారు. ఇది ఆయన ఫ్యాన్స్ ను సంతృప్తి పరుస్తోంది. ఇప్పటి వరకు ఎన్టీఆర్ ఇలాంటి పాత్రలో కనిపించలేదు. ఇందులో ఆయన లుక్స్, యాక్షన్ లో ఆయన స్క్రీన్ ప్రజెన్స్ ఆకట్టు-కుంటు-న్నాయి. ఇది చూసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇందులో ఇద్దరూ సోల్జర్స్ అని.. ఇది వార్ అంటూ అశుతోష్ రానా చెప్పిన డైలాగ్ ను బట్టి ఇద్దరి పాత్రలు సమానంగానే ఉ ంటాయనే హింట్ అయితే ఇచ్చారు. మొత్తానికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎఫెక్ట్ మూవీ -ట్రైలర్ పై బాగానే కనిపిస్తోంది. ఇదే ఇంపార్టెన్స్ థియేటర్లలో కనిపిస్తే ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు అంతకు మించి ఇంకేం కావాలి అంటున్నారు ట్రేడ్ పండితులు. ఈ మూవీ ఆగస్టు 14న రజినీకాంత్ కూలీ సినిమాతో పోటీ-పడుతోంది.







## లక్ కోసం ఎదురు చూస్తున్న కృతిశెట్టి

తొలి సినిమాతోనే పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ముద్దుగుమ్మ కృతి శెట్టికి అదృష్టం ఎక్కువ కాలం నిలవలేదు. శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు వంటి సినిమాల్లో కృతి ఓకే అనిపించుకున్నా.. ఆ తర్వాత వరుసగా చేసిన సినిమాలు మాత్రం ఆమెను స్టార్‌గా నిలబెట్టలేక పోయాయి. ప్రేక్షకులు పెద్దగా కనెక్ట్ కాకపోవడంతో ఆమెపై ఆసక్తి తగ్గిపోయింది. చివరగా.. 'మనమే' చిత్రతో కూడా నిలవలేకపోయింది. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో తమిళ సినిమాల వైపు దృష్టి పెట్టిన కృతి. ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జీనీ సినిమాలు చేస్తుంది. ఈ రెండు సినిమాల పై ఆమె చాలా హోప్స్ పెట్టుకుంది. టాలీవుడ్‌లో మళ్లీ తన మార్క్ చూపించాలంటే, ఈ సినిమాల సక్సెస్ చాలా ఇంపార్టెంట్. ప్రస్తుతం టాలీవుడ్ డైరెక్టర్లు న్యూ ఫేస్‌లను ఎక్కువగా ఇంపార్టెన్స్ ఇస్తున్న సమయంలో, కృతిశెట్టి మళ్లీ గట్టిగా రీ ఎంట్రీ-ఇవ్వాలంటే, కంటెంట్ బేస్డ్ సినిమా లేదా.. పవర్‌ఫుల్ పాత్రతో రీబౌండ్ కావాల్సిందే. తమిళ సినిమాల్లోని ఆమె పనితీరు బాగుంటే, టాలీవుడ్‌కి తిరిగి రావడం పెద్ద విషయమేమీ కాదు. అంటే కోలీవుడ్‌లో ఆమె చేసిన ఈ కొత్త ప్రయత్నం ఆమె ఫేట్‌ని మళ్లీ ఎత్తుకు తీసుకెళ్తుందా లేదా అన్నది. అందుకే ఇంతకు ముందు గ్లామర్ షో విషయంలో రిజర్వ్‌డ్‌గా ఉండే కృతి.. ఇప్పుడు మాత్రం ఫుల్ రెచ్చిపోయి ఫోటోషూట్‌లలో కొత్త లుక్‌లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సినిమాల ఛాన్సులు తగ్గినా, అభిమానుల్లోనూ, ట్రెండ్‌లోనూ తన ప్రెజెన్స్‌ని కొనసాగించేందుకు ఆమె ప్రయత్నం చేస్తోంది.

## నటన నుంచి రిటైర్ అయ్యాక డ్రైవర్‌గా మారుతా

### నటుడు ఫహాద్ ఫాజిల్ ఆసక్తికర విషయం వెల్లడి



నటుడిగా రిటైర్ అయ్యాక బార్సిలోనాలో ఊబర్ డ్రైవర్‌గా బతికేస్తానని నటుడు ఫాజిల్ అన్నారు.  వైవిధ్యమైన సినిమాల్లో నటిస్తూ భాషతో సంబంధం లేకుండా అందరినీ ఆకట్టుకుంటున్నారు నటుడు ఫహాద్ ఫాజిల్ . తాజాగావడివేలుతో కలిసి 'మారీశన్' అంటూ కామెడీ థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకుల ముందుకువచ్చారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. భవిష్యత్తులో సినిమాలకు విరామం ప్రకటించిన తర్వాత తాను క్యాబ్ డ్రైవర్ అవుతానని చెప్పారు. బార్సిలోనాలో క్యాబ్ నడుపుతానని అది తనకెంతో ఇష్టమైన పని అని పేర్కొన్నారు. మేము కొన్ని నెలల క్రితం కూడా బార్సిలోనా వెళ్లాం. నాకెంతో ఇష్టమైన ప్రదేశమది. ప్రేక్షకులు నన్ను తెరపై చూసి 'ఇక చాల్లే చూడలేకపోతున్నాం..' అనుకున్న రోజు అక్కడికి వెళ్లి స్థిరపడతాను. ప్రజలను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకువెళ్తా. నేను సరదాగా చెప్పడం లేదు. జనాలను వారి గమ్యస్థానాలకు తీసుకువెళ్లడం కంటే మంచి విషయం ఏముంటుంది. అది నా దృష్టిలో చాలా గొప్ప పని. డ్రైవింగ్ అంటే నాకెంతో ఇష్టం. అది నాకు ఎప్పుడూ బోర్ కొట్టదు. అందుకే రిటైర్ అయిన తర్వాత స్పెయిన్‌లోని బార్సిలోనా వెళ్లి అక్కడ ఉబర్ డ్రైవర్‌గా వర్క్ చేస్తానని చెప్పారు. గతంలోనూ ఫహాద్ ఇదే విషయాన్ని చెప్పారు. సినిమాలు కాకుండా మీకు ఏ పని అంటే ఇష్టమని అడిగితే.. 'ఉబర్ డ్రైవర్‌గా ఉండడం కంటే నాకు ఆనందాన్నిచ్చే పని మరొకటి ఉండదు. ఈ విషయాన్ని తన భార్య నజ్రియాకు కూడా చెప్పినట్లు- తెలిపారు. ఆమె కూడా ఓకే అన్నదని వివరించారు.

## పవన్ అభిమానుల అత్యుత్సాహం

### లండన్‌లో హరిహర వీరమల్ల నిలిపివేత





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీర మల్లు' చిత్రం లండన్‌లోని ఓ థియేటర్‌లో ప్రదర్శితమవుతుండగా అనూహ్య ఘటన చోటు చేసుకుంది. సినిమా స్క్రీనింగ్ సమయంలో కొందరు అభిమానులు కాన్ఫెట్టి (రంగు కాగితాలు) చల్లడంతో, థియేటర్ సిబ్బంది వెంటనే స్క్రీనింగ్‌ను నిలిపివేశారు. గురువారం ఈ సినిమా విడుదల కాగా.. యూకేలోని ఓ సింగిల్ స్క్రీన్ థియేటర్‌లో 'హరి హర వీర మల్లు' సినిమాను ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ సినిమాను చూడటానికి వెళ్లిన అభిమానులు తమ హీరోపై అభిమానాన్ని చాటుకునేందుకు థియేటర్ లోపల కాన్ఫెట్టి చల్లడం మొదలుపెట్టారు. ఇండియాలో తమ హీరోలకు ఇలాంటివి చల్లడం మనకు కనిపిస్తునే ఉ ంటాయి. అయితే విదేశాల్లోని థియేటర్లలో ఇలాంటి వాటికి అనుమతిలేదు. ఒకవేళ ఇలా పేపర్లు చింపి వేయాలి అనుకుంటే ముందుగానే థియేటర్ యాజమాన్యం వద్ద అనుమతిని తీసుకోవాలి. అయితే పవన్‌పై అభిమానం చూపేందుకు కాన్ఫెట్టిని చల్లిన అభిమానులపై థియేటర్ సిబ్బంది సీరియస్ అయ్యింది. దీంతో వెంటనే స్పందించి సినిమా ప్రదర్శనను నిలిపివేశారు. కాన్ఫెట్టి చల్లిన అభిమానులను థియేటర్ నుండి బయటకు వెళ్లిపోవాలని, ఇలాంటి చర్యలు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## తాండవం షూటింగ్‌లో బాలకృష్ణ



చిత్రసీమలో కొన్ని కలయికలు ఎంతో ప్రత్యేకం. వాళ్లు మళ్లీ జట్టు కట్టారంటే చాలు... అంచనాలు ఆకాశాన్ని తాకుతాయి. అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తారు. నందమూరి బాలకృష్ణ - బోయపాటి శ్రీను కలయిక అలాంటిదే! వరుసగా మూడు సినిమాలతో సంచలన విజయాల్ని సొంతం చేసుకున్నారు ఈ ఇద్దరూ. నాలుగో చిత్రం కోసం మరోసారి జట్టు- కట్టారు. ఆ చిత్రం విజయవంతమైన 'అఖండ'కి కొనసాగింపుగా 'అఖండ 2: తాండవం' పేరుతో రూపొందుతోంది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఇందులో బాలకృష్ణ సరసన సంయుక్తా మేనన్ నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ముఖ్య భూమిక పోషిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అడవుల్లో చిత్రీకరణ సాగుతోంది. వారం రోజులపాటు- సాగే ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణపై కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నట్టు- సినీ వర్గాలు తెలిపాయి. దసరా సందర్భంగా సెప్టెంబరు 25న ప్రేక్షకుల ముందుకొస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: సి.రాంప్రసాద్, సంతోశ్ డిటాకే, కళ: ఎ.ఎస్.ప్రకాశ్, కూర్పు: తమ్మిరాజు.

## విశ్వంభర షూటింగ్ బిజీలో చిరంజీవి

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'విశ్వంభర' సినిమా షూటింగ్ శరవేగంగా పూర్తి కావస్తోంది. ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.  సోషియో-ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ నుంచి తాజాగా అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు వశిష్ఠ. ఈ మూవీ చివరి షెడ్యూల్ షూటింగ్ తాజాగా స్టార్ట్ అయినట్లు- మెగాస్టార్ చిరంజీవి సెట్స్‌లో జాయిన్ అయినట్లు- ప్రకటించాడు. ఈ సందర్భంగా సెట్స్‌లో ఉన్న చిరు ఫొటోను పంచుకున్నాడు. అయితే లాస్ట్ షెడ్యూల్‌లో పాటను చిత్రీకరించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో ఓ రీమిక్స్ సాంగ్ ఉండబోతోందని ప్రచారం జరుగుతోంది. చిరంజీవి నటించిన సూపర్ హిట్ సినిమాలోని ఏదైన ఒక పాటను 'విశ్వంభర' సినిమాలో రీమిక్స్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందో తెలియదు కానీ సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చ జరుగుతోంది. బాలీవుడ్ నటి మౌని రాయ్ ఈ స్పెషల్ సాంగ్ లో చిరంజీవితో కలిసి స్టెప్పులు వేయనున్నారని కూడా సమాచారం. 'విశ్వంభర' సినిమాకు ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.




Printed, Published and Owned by SHAIK FAREED, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# విదేశీ మెడికల్ గ్రాడ్యుయేట్ల ఇంటర్న్‌షిప్ సమస్యపై ప్రశ్నించిన ఎంపి

- **విదేశీ మెడికల్ గ్రాడ్యుయేట్ల ఇంటర్న్‌షిప్ సమస్యపై లోక్‌సభలో ప్రశ్నించిన తిరుపతి ఎంపి గురుమూర్తి**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఆంధ్రప్రదేశ్‌లో విదేశీ మెడికల్ గ్రాడ్యుయేట్లు ఎదుర్కొంటున్న ఇంటర్న్‌షిప్ సమస్యల గురించి తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి పార్లమెంటులో ప్రశ్నించారు. ఇదే సమస్యపై గతంలో కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిన ఎంపి శుక్రవారం మ-రోసారి పార్లమెంటు ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళారు. ఆంధ్రప్రదేశ్‌లో విదేశీ మెడికల్ గ్రాడ్యుయేట్లు తప్పనిసరిగా మూడేళ్ల కోర్సు చేయాలని నిబంధన ఉందని కేంద్ర ప్రభుత్వానికి తెలుసా, ఈ నిబంధన ఇతర రాష్ట్రాలలో ఉన్న ఇంటర్న్‌షిప్ వ్యవధి, స్టైపెండ్‌కు భిన్నంగా ఉన్నాయా, ఆంధ్రప్రదేశ్‌తో సహా ఇతర రాష్ట్రాలలో ఇంటర్న్‌షిప్ పరిస్థితులలో వ్యత్యాసాలకు కారణాలు ఏమిటి, జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకాల ప్రకారం, అన్ని రాష్ట్రాలలో ఇంటర్న్‌షిప్ వ్యవధిలో ఒకటే నిబంధన ఉండేలా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంది, ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందా, అలా అయితే వివరాలు తెలుపగలరు అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ సమాధానం ఇచ్చారు. విదేశీ వైద్య గ్రాడ్యుయేట్లు భారతదేశంలో వైద్యం చేయడానికి లైసెన్స్ లేదా పర్మనెంట్ రిజిస్ట్రేషన్ పొందడానికి నేషనల్ మెడికల్ కమిషన్ 2021లో జారీ చేసిన నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. ఈ నియమాలు దేశవ్యాప్తంగా



విదేశీ వైద్య గ్రాడ్యుయేట్లు అందరికీ ఒకేలా వర్తిస్తాయని పేర్కొన్నారు. కంపల్సరీ రొటేటింగ్ మెడికల్ ఇంటర్న్‌షిప్ కు సంబంధించిన నియమాలను నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలు 2021ని అనుసరించి నిర్వహించబడతాయని తెలిపారు. కోవిడ్-19 మహమ్మారి, యుద్ధాలు వంటి పరిస్థితుల వలన విద్యను అభ్యసించడంలో వచ్చిన అడ్డంకులను దృష్టిలో ఉంచుకుని, నేషనల్ మెడికల్ కమిషన్ 2023 డిసెంబర్ 7న, 2024 జూన్ 19న పబ్లిక్ నోటీసుల ద్వారా కొన్ని మార్గదర్శకాలను జారీ చేసిందని తెలియజేసారు. నేషనల్ మెడికల్ కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు గురించి వివరిస్తూ విదేశాలలో వైద్య, విద్యను అభ్యసిస్తూ చివరి సంవత్సరంలో బ్రేక్ వచ్చి, ఆన్‌లైన్ ద్వారా కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు 1 సంవత్సరం క్లినికల్ క్లర్క్ షిప్ చేయాలి. ఆ తర్వాత వైద్య కళాశాల నుండి లేదా గుర్తింపు పొందిన సంస్థలో 1 సంవత్సరం కంపల్సరీ రొటేటింగ్ మెడికల్ ఇంటర్న్‌షిప్ చేయాలని పేర్కొన్నారు. చివరి సంవత్సరానికి ముందు సంవత్సరంలో బ్రేక్ వచ్చి, ఆన్‌లైన్ ద్వారా కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు 2 సంవత్సరాల క్లినికల్ క్లర్క్ షిప్ చేయాలి. ఆ తర్వాత 1 సంవత్సరం కంపల్సరీ రొటేటింగ్ మెడికల్ ఇంటర్న్‌షిప్ చేయాలని తెలిపారు. ఆన్‌లైన్ క్లాసులకు బదులుగా నేరుగా హాజరై, సరిపడా ప్రాక్టికల్ శిక్షణ పొంది, పూర్తి కోర్సు ఉత్తీర్ణులైన విద్యార్థులు 1 సంవత్సరం కంపల్సరీ రొటేటింగ్ మెడికల్ ఇంటర్న్‌షిప్ పూర్తయిన తర్వాత పర్మనెంట్ రిజిస్ట్రేషన్‌కు అర్హులని తెలియజేసారు. నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలు దేశవ్యాప్తంగా ఒకే విధంగా ఉండేలా రూపొందించబడ్డాయని, వీటి విషయంలో రాష్ట్రాలు వేర్వేరు నిర్ణయాలు తీసుకునే అవకాశం లేదని కేంద్రం ప్రభుత్వం స్పష్టంగా చెప్పినట్లుగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు ఎంపి గురుమూర్తి స్పందన బీ - ఆంధ్రప్రదేశ్‌లో విదేశీ వైద్య గ్రాడ్యుయేట్లకు మూడు సంవత్సరాల ఇంటర్న్‌షిప్ తప్పనిసరి చేస్తున్నారని, ఇది ఇతర రాష్ట్రాలలో అమలవుతున్న నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలలో వేర్వేరు ఇంటర్న్‌షిప్ వ్యవధి, స్టైపెండ్ పాలసీలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఈ విధానాన్ని అనుసరించడం వల్ల విద్యార్థులకు తీవ్ర ఆర్థిక, వృత్తి పరమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఇటీవల విదేశీ వైద్య గ్రాడ్యుయేట్ల నిరసన కార్యక్రమంలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఒకే విధమైన నిబంధనలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపి గురుమూర్తి డిమాండ్ చేసారు.

# అర్ధరాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం

- **మిడ్ నైట్ కోరుట్ల, జగిత్యలలో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ**

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** శాంతి భద్రతల పరిరక్షణకు గస్తీని మరింత ముమ్మరం చేసినట్టు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తున్నామన్నారు. అదనంగా నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. శుక్రవారం అర్ధ రాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థను స్వయంగా పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... అర్ధరాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ ద్వారా ప్రజలో భద్రత భావం ను పెంపొందించడం జిల్లా పోలీసుల లక్ష్యం అని రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా




వరకు నేరాలను నియంత్రించవచ్చు అన్నారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను తనిఖీ చేయడం తో పాటు వారి వేలిముద్రలను సేకరించి, గత నేర చరిత్ర గల నిందితులతో సరిపోల్చడం జరుగుతోంది అన్నారు. అలాగే, అనుమానాస్పద మరియు అక్రమ కార్యకలాపాలను అడ్డుకునే ఉద్దేశంతో జిల్లాలో అనేక ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచడం జరిగిందని దీని ద్వారా జిల్లాలోని ప్రజలు ప్రశాంతం ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు.

# అంధ క్రీడాకారునికి ప్రోత్సాహం అందించిన కలెక్టర్

- **అంధ క్రీడాకారునికి ప్రోత్సాహం అందించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, డాక్టర్ రమేష్ నాథ్**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** అంధ క్రీడాకారునికి సాయం అందించిన డాక్టర్ రమేష్ నాథ్ భారతదేశం గర్వించదగిన రీతిలో అంధ క్రీడాకారుడు ముప్పాళ్ళ శేషగిరి ఇటీవల జరిగిన జాతీయ స్థాయి గోల్బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ చూపి సెప్టెంబర్ ఒకటి 2025న ఈజిప్టు దేశంలోని అలెగ్జాండ్రియా లో జరిగే అంతర్జాతీయ పోటీలకు ఎన్నికలుగా విదేశాలకు వెళ్లి క్రీడా పోటీలలో పాల్గొనడానికి శేషగిరి కి ఆర్థికంగా సాయమందించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ని ఆంధ్ర ప్రదేశ్ అందులకు క్రీడా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెంచల నరసయ్య అభ్యర్థించగా ఈ విషయం రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల దృష్టికి రాగా వెంటనే స్పందించిన రమేష్నాథ్ భారత దేశ జెండా అంతర్జాతీయ విని వీధులలో రెపరెపలాడడం మన దేశానికి గర్వకారణం అని ప్రత్యేక ప్రతిభావంతుడైన శేషగిరిని అభినందించి



ప్రోత్సహించడం దేశభక్తునిగా నాకు గర్వంగా ఉందని సాయం అందిస్తానని ముందుకొచ్చి కలెక్టర్ చేతుల మీదుగా ఒక లక్ష రూపాయలు చెక్కునందించి శుభాకాంక్షలు తెలియజేశారు

# రోడ్లపై వరి నాట్లు వేసిన యువకులు

**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 25 :** అధ్వానంగా మారినా ధన్వాడలో రోడ్లు. రోడ్డుపై వరి నాట్లు యువకులు వేశారు. ధన్వాడ యువకులు సంతబజార్ నుంచి పెద్ద చెరువు వరకు రోడ్డు తక్షణమే వేయించాలని యువకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు ఇర్ఫాన్ మాట్లాడుతూ. గత రెండు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న ధన్వాడ పాతపల్లి కొత్తపల్లి ప్రజలు ధన్వాడ మండల కేంద్రంలో ఎమ్మెల్యే,ఎంపీ గారి సొంత ఊరిలో సొంత గేరిలో రోడ్డు అధ్వానంగా మారిందని, గత రెండు నెలలుగా ప్రజలు మొరపెట్టుకున్నా పటించుకోని పాలకులు ధన్వాడ ఆడబిడ్డలని మా ఊరు నుండి ఇద్దరు ఆడబిడ్డలను గెలిపించి ఒకరిని అసేబ్లికి ఒకరిని పార్లమెంటుకు పంపిస్తే ఎమ్మెల్యే గారు గెలిచి రెండు సంవత్సరాలు కావస్తోన్న ఎంపీ గారు గెలిచి సంవత్సరం దాటినా ఇప్పటివరకు ఎంపీ నిధుల్లోంచి ధన్వాకు ఒక్క రూపాయి కూడా తేలేదు పర్ణికమ్మా,అరుణమ్మా ఇద్దరు సొంత ఊరికి చేసిందేమీ లేదు ప్రజలను పట్టించుకుందేమి లేదు. తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికల వరకు రోడ్డు వేయించాలి లేకపోతే మీకు ఓట్లు అడిగే హక్కు లేదు ధన్వాడ ప్రజలు బీజేపీ %డ% కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓట్లు వేయరని బీఆర్ఎస్ యువ నాయకులు ఇర్ఫాన్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు అలుగు మీది వెంకటేష్,



వసీం,ఆరిఫ్, బాలకృష్ణ ధన్వాడ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యలపై ప్రత్యేక దృష్టి

**కిచ్చెన్నతో భేటీ అయిన కుర్మల్ గూడ వాసులు**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో.. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..కాలనీల సమస్యలను తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బడంగ్ పేట కార్పొరేషన్ కుర్మల్ గూడ జన్నురం కాలనీ వాసులు... సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోద్రమోని మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో కేఎల్ఆర్ ను కలిశారు. తుక్కుగూడ కార్యాలయంలో పార్క్, మంచినీటి కొరత, స్మశానవాటిక సమస్యలపై కిచ్చెన్నకు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి... సంబంధిత అధికారులతో మాట్లాడారు. సమస్యలు లేని కాలనీలుగా తీర్చిదిద్దాలని కోరారు. బోనాల సందర్భంగా విద్యుత్, వాటర్, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని కేఎల్ఆర్ సూచించారు. అమ్మవారి బోనాలకు రావాలని కిచ్చెన్నగారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**నేటి సాక్షి,దేవరకద్ర, జూలై 25 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మండలం మండలం గుడిబండ లో శుక్రవారం బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. గ్రామానికి చెందిన నల్లన్న గారి సరోజనమ్మకు రూ.60 వేల ఈ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌని అమరేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి. చంద్రారెడ్డి, జి నరసింహారెడ్డి,ఏ. శ్రీనివాస్ రెడ్డి, ఎం. శ్రీనివాసులు, ఎం. పాపన్న, పి.బలరాం లతోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థులను కొరికిన ఎలుకలు

**నేటి సాక్షి హుజురాబాద్ :** అపరిశుభ్ర వాతావరణంలో గురుకుల పాఠశాలలు నిర్వహించడం వలన విద్యార్థులు ఎలుక కాట్లకు గురవుతున్నారు. ఈ సంఘటన హుజురాబాద్ లో జరిగింది. సైదాపూర్ మండలంలో ఉండాల్సిన జ్యోతిరావు పూలే బిసి గురుకుల పాఠశాల, అక్కడ సరైన భవనం లేనందున కొంతకాలంగా హుజురాబాద్ పట్టణంలోని ఒక అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం ఎలుకలు పాఠశాల గదిలోకి చొరబడి నలుగురు విద్యార్థులను కరిచింది. విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ వెంటనే విద్యార్థులను స్థానిక ఏరియా ఆసుపత్రి కి తరలించి చికిత్స చేయించారు. ఇదే విషయమై పాఠశాల ప్రిన్సిపాల్, రాణి ని వివరణ కోరగా నలుగురు విద్యార్థులను ఎలుక కొరికింది నిజమేనని, వారితో పాటుగా గదిలో వున్న మిగతా విద్యార్థులకు కూడా చికిత్స చేయించామని ప్రమాదం ఏమి లేదని తెలిపారు. పాఠశాల భవనం చుట్టు ప్రక్కల కలుషిత వాతావరణం చెత్త ఎక్కువగా ఉండడం వలన మరియు పాఠశాల పక్కనే రైస్ మిల్లు ఉండడంతో ఎలుకలు ఎక్కువగా వస్తున్నాయని ఈ సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 25,( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలంలో ని ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కి చెందిన మాజీ సర్పంచ్ సుజాత రవికుమార్ శుక్రవారం నారాయణపేటలో మాజీ డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివకుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలోని సీవీఆర్ భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ నాయకులు అధ్యక్షుడు సత్యనారాయణ, సుదర్శన్ రెడ్డి, దూల శ్రీను, జనార్దన్, బంగారు శ్రీను, గుడిసె వెంకటేష్, తెలుగు శివ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# పెళ్లిళ్లకు శుభ ముహూర్తాలు ఇవే

## వేద పండితులు మణిశంకర్ శర్మ



**నేటి సాక్షి,గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన వేద పండితులు మణిశంకర్ శర్మ మాట్లాడుతూ జూలై 26 నుండి శుభ ముహూర్తాలు ఉన్నాయని తెలిపారు. జులై నెలలో 26,30,31, ఆగస్టు నెలలో1, 3, 5,6, 7,8,9,10, 11,12, 13, 14,17, తేదీల్లో మంచి ముహూర్తాలు ఉన్నాయి. ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 21 వరకు భద్ర పద మాసం ఇది శూన్యమాసం పెళ్లి ముహూర్తాలు లేవు మళ్లీ సెప్టెంబర్ నెలలో23,24,26,27,28, అక్టోబర్ నెలలో 1,2,3,4,7,8,10, 11,12, 22,24,29, 30,31, నవంబర్ నెలలో 1.2, 7, 8,12, 13,15, 22,23,26, 27,29,30, ఈ తేదీలలో మంచి ముహూర్తాలు ఉన్నాయని వేద పండితులు మణిశంకర్ శర్మ తెలిపారు.

# కుక్కల బెడద నుండి కాపాడండి కమిషనర్ సార్



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 25 :** కాగజ్‌నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ. మార్కెట్ ఏరియా సర్ సిల్క్ ఓల్డ్ కాలనీ పెట్రోల్ పంప్ ఏరియా లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. వీటి ఉనికి స్థానికులకు నానా ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. ప్రతీరోజు ఉదయం, సాయంత్రం స్కూళ్లు వెళ్లే పిల్లలపై వీధికుక్కలు దాడి చేసేందుకు ఉండడం వల్ల పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వాహనదారులపై కూడా వీటి ఆగడాలు పెరిగాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో బైక్ పై పోయే వారికి వీధికుక్కలు గుంపులుగా ఎదురవస్తుండటం మూలంగా ప్రమాదాలకు తావు ఏర్పడుతోంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వీధికుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాలనీలో తిరుగుతున్న కుక్కలను పకడ్బందీగా పట్టుకుని వాటిని తరలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణవాసులు కోరుతున్నారు.

# గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో కోట ప్రసాద్



**నేటి సాక్షి.కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 25 :**కాగజ్ నగర్ మండలములోని బలగల పరిధిలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల -1 ను కోట ప్రసాద్ ఎంపిడీఓ తనిఖీ చేయడం జరిగింది. ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల హాజరు పట్టిక పరిశీలించి, వంట సరుకులు, కూరగాయలు వంటగది పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించడం జరిగింది. తరువాత నాణ్యతా ప్రమాణాలతో కూడిన నిత్యావసర వస్తువులు, కూరగాయలు పంపిణి జరుగుతున్నాయా లేదా అని ప్రిన్సిపాల్ .ని అడిగి తెలుసుకోవడం జరిగింది. మంచినీటి ఒర్ ఓ ప్లాంట్ పనితీరు పరిశీలించడం జరిగింది. ప్రిన్సిపాల్ రూమీ ఫాతిమా, చంద్రశేఖర్ ఏపిఓ, కార్యదర్శి హరీష్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ మాజీ జోన్ చైర్ పర్సన్ పుట్టినరోజు వేడుకలు

## ఆశా వర్కర్లకు నూతన వస్త్రాలను పంపిణీ



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** లయన్స్ క్లబ్ ఆఫ్ గన్నేరువరం ఆధ్వర్యంలో మాజీ జోన్ చైర్ పర్సన్ బూర శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా వారు గన్నేరువరం లోని ఆశా వర్కర్లకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ రాజేంద్రప్రసాద్, బొడ్డు సునీల్, జీల ఎల్లయ్య, తెల్ల భాస్కర్, బూర రాజమణిలు పాల్గొన్నారు

# ఘనంగా ప్రారంభమైన ఏ డే విత్ తుడా చైర్మన్

- శ్రీకాళహస్తి శాసనసభ్యులతో కలసి కాలాస్త్రి నియోజకవర్గం లో పర్యటించిన తుడా చైర్మన్..
- ఎమ్మెల్యే నిధులు తుడా నిధులతో శ్రీకాళహస్తికి మహర్దశ
- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి,తుడా చైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఏ డే విత్ తూడా చైర్మన్ అనే కార్యక్రమంలో భాగంగా తుడా పరిధిలోని 9 నియోజకవర్గాలలో స్థానిక శాసనసభ్యులతో కలిసి పర్యటించి సమస్యలను గుర్తించి వాటిని అక్కడే పరిష్కరించే విధంగా సరికొత్త కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా మొదటగా శుక్రవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా అధికారులతో కలిసి శ్రీకాళహస్తి నియోజకవర్గం చేరుకున్నారు.అక్కడ స్థానిక శాసనసభ్యులు మున్సిపల్ అధికారులు అందరూ కలిసి నగరంలో సమస్యలను గుర్తించేందుకు పర్యటించారు. ముందుగా ఏపీ సీడ్స్ వద్దకు చేరుకొని అక్కడ ఉన్న పార్కును అభివృద్ధి తుడా నిధులతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.అక్కడే స్వర్ణముఖి ఈట్ ఫుడ్స్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అనంతరం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఇరువురు బైక్ పైన నగరంలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు, తాగునీటి సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. ఇరువురు అక్కడికక్కడే అధికారులను పిలిపించి. డ్రైనేజీ మరమ్మతులు, త్రాగునీటి పైప్లైన్ల కోసం ఎస్టిమేషన్లు తయారుచేసి ప్రతిపాదనలు సిద్ధం చేయమని ఆదేశించారు. అనంతరం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కి చేరుకొని అక్కడి మౌలిక వసతుల కల్పన కోసం చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా తుడా నిధులతో ఆస్పత్రి ఆవరణలో గ్రీనరీ ఏర్పాటు చేయాలని తుడా చైర్మన్ అధికారులకు ఆదేశించారు..జయ రామారావు వీధిలో పురాతన డ్రైనేజీ కాలువ ల ను ఆధునికరించి డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడానికి పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికుల ను డ్రైనేజ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తిరుపతి తుడా అధికారులను సన్మానించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తుడా నిధులతో పట్టణాన్ని ఆకర్షణయంగా చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన జరినామాలు ఉంటాయని హెచ్చరించారు. తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో డ్రైనేజీ కాలువల అభివృద్ధికి ఐదు కోట్లు నిధులు మంజూరు చేస్తామని, గ్రీనరీ డెవలప్మెంట్ వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం అందిస్తామని తెలిపారు.

# మండల స్థాయి బిజెపి కార్యకర్తల సమావేశం

## స్థానిక ఎన్నికలపై కార్యకర్తలతో సమావేశం



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 25, ( ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని నంది ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి బిజెపి కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావ్ నామాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఎంపిటిసిలు జడ్పిటిసిలు, సర్పంచులు స్థానాలను గెలవాలని ఆయన కార్యకర్తలను కోరారు. రాబోయే ఎన్నికల్లో నరేంద్ర మోడీ నిరుపేదల కోసం ఏర్పాటు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి . భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గ్రామీణ స్థాయిలో విజయం సాధించాలన్నారు. ఈ సమావేశంలో పేట జిల్లా నాయకులు ఏ నర్సన్ గౌడ్, తిరుపతి రెడ్డి, వడ్డే శ్రీరామ్, మండల అధ్యక్షులు మంగలి వేణుగోపాల్, నాయకులు వెంకటేష్, సురేంద్ర గౌడ్, పెద్ద చింతకుంట అశోక్ గౌడ్. రమేష్, మోహన్ రెడ్డి, వైడి గుప్త, మాజీ ఉపసర్పంచ్ శివకుమార్, మహేష్ శెట్టి, లక్ష్మీ కాంత్ రెడ్డి, బి భాస్కర్, గొల్ల రాజేష్ కుమార్, రెడ్డి, కుమ్మరి తిరుపతయ్య, ప్రతాప్ రెడ్డి, నరసింహారెడ్డి, కుసురు రవి, కురుమయ్య, నర్సింలు, శ్రీనివాసులు, నితిన్ కుమార్, దేవేందర్ గౌడ్, స్వామి, అశోక్, రమేష్ కుమార్, ల్యాబ్ నరసింహ, పల్లెగడ్డ కురుమూర్తి, సురేష్, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో నిరసన

- 49.GO,ను శాశ్వతంగా రద్దు చేయాలి? రత్నం పోషం ఏఐకేఎంఎస్ జిల్లా కన్వీనర్ డిమాండ్



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జూలై 25 :** కాగజ్ నగర్ మండలం, సార్ సాల గ్రామంలో అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా.రత్నం పోశం, జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ. ఆదివాసుల ఉద్యమానికి తలొగ్గుతూ, రేపు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి వారి ఓట్లు సీట్లు రాజకీయాన్ని మనపై రుద్దడానికి, మన ఉద్యమాన్ని నీరుగార్చడానికి వేసిన ఎత్తుగడే 49 GO, ను అభయన్స్ లో పెట్టడం. కార్పొరేట్లకు మాత్రం లక్షల హెక్టార్ల భూములను ధారా దత్తం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆటవి చట్టాలు, వైల్డ్ లైఫ్ చట్టాలు, టైగర్ కారిడార్లు అడ్డు రావు, ప్రభుత్వం అడవి నీ నమ్ముకుని జీవిస్తున్న శతాబ్దాలు, దశాబ్దాల తరబడి జీవన వైవిధ్యాన్ని, తమ జీవిక కు ఆటవినే ఆధారం చేసుకొని బ్రతుకుతున్న వాళ్ల బ్రతుకులను చిద్రం చేయటానికి మాత్రం అన్ని చట్టాలు ఆటంకాలు సృష్టిస్తాయి.2014 నుండి 10, ఏళ్ల వ్యవధిలో వివిధ కార్పొరేట్లకు, మైనింగ్ , ఇతర పరిశ్రమలకు రోడ్లకు ఇతర అవసరాలకు 1.73, లక్షల హెక్టార్లు మళ్లించినట్టు లోక్ సభలో మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ప్రకటించారు. దీంట్లో 63% మైనింగ్, ఇరిగేషన్, రోడ్ల కోసం అనుమతించారు. తయారీ పారిశ్రామిక ప్రాజెక్టుల కోసం 2014 - 2023, ఆటవి అనుమతులు గణనీయంగా 150% పెరిగాయి అని చెప్పారు. రైల్వే, థర్మల్, డిఫెన్స్ ప్రాజెక్టులకు అనుమతించినట్టుగా వెల్లడించారు. అంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ముఖ్యంగా ఆటవిపై సర్వాధికారాలు న్న కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు సేవ చేయడానికి ఆటవిని ఎంత విధ్వంసం సృష్టిస్తున్నారు లోక్ సభలో సంబంధిత మంత్రి వెల్లడించిన అంశాలు అద్దం పడుతున్నాయి. అడవి పై, ఆదివాసులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, కార్పొరేట్లు పరిశ్రమ అధిపతులు యుద్ధం చేస్తున్నారనేది మనకు బోధపడుతున్నది. టైగర్ కారిడార్ పేరుతో, కన్జర్వేషన్ ఫారెస్ట్ పేరుతో రేపు కార్పొరేట్లకు, అడవిని దానిలోని ఖనిజాలను కట్టబెట్టడానికి అడవికి దానిలోని ఖనిజాలకు అండదండగా ఉన్న ఆదివాసులను గెంటి వేయడమే కేంద్ర ప్రభుత్వ విధానం, దాన్ని అమలు జరప పూనుకోవడం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆదివాసి వ్యతిరేక జీవోలు అణిచివేతలు అక్రమ కేసులు అనేది నిర్వివాదాంశం. కాబట్టి 49 జీవోను తాత్కాలికంగా తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు వాయిదా వేయడం పట్ల మనము ఎటువంటి భ్రమలకు లోను కాకుండా, పెండింగ్ లో ఉన్న పోడు పట్టాలు గిరిజన, గిరిజనే తరులకు లకు ఇచ్చేవరకు, ఆదివాసుల పై పోడు రైతులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపే వరకు, మన పోరాటాన్ని వివిధ రూపాల్లో మన ఉద్యమాన్ని కొనసాగిద్దాం ఈ నిరసన కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కన్వీనర్ రత్నం. పోషన్న, మరియు జాడి. పెంటు, శ్యామ్ రావు, రత్నం. లక్ష్మణ్, హే మాజీ, సంజీవ్, జాడి లింగయ్య, కార్తీక్, లక్ష్మణ్, రత్నం మహేందర్.తదితరులు. పాల్గొన్నారు

# ఘనంగా ఎర్ర సత్యం జయంతి వేడుకలు

**నేటి సాక్షి,నారాయణపేట, జులై 25 :**నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల మత్స శాఖ అధ్యక్షులు కానుగంటి నారాయణ ఆధ్వర్యంలో ఎర్ర సత్యం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరికల్ అఖిలపక్ష నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి, హన్మీ రెడ్డి, వీర బసంత్, గోవర్ధన్ ,బెలగొంది వీరన్న, ముదిరాజ్ సంఘం నాయకులు నర్సింలు, సత్యం , రాజు, రామకృష్ణ, కృష్ణయ్య, కొండన్న, హనుమంతు, కురుమన్న, శేఖర్, శ్రీను, రజనీకాంత్, మొగులయ్య, ఆంజనేయులు, ఆంజనేయులు, బి.సతీష్, రఘు, అఖిల పక్ష నాయకులు హరీష్, ఎల్. రాములు, రాజు, రఘు,మతీన్, కృష్ణయ్య మరియు అన్ని కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ధన్వాడ మండల కేంద్రంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
26 జూలై 2025


# డెంగ్యూపై అలెర్ట్ గా ఉండండి-డిఎంఅండ్ హెచ్ఓ

**జగిత్యాల డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ శ్రీనివాస్**



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల మండలంలోని యూసఫ్ నగర్ గ్రామంలో గత వారం రోజులుగా డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో శుక్రవారం జగిత్యాల జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని పలు కాలనీలను పరిశీలించారు.అనంతరం ప్రజలకు వ్యక్తిగత శుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వర్షపు నీరు నిలువ లేకుండా చూసు కోవాలన్నారు. గ్రామంలో చేపట్టిన మెడికల్ క్యాంపును సందర్శించి పలువురికి రక్త పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. డెంగీ జ్వరాలు రాకుండా ప్రజలకు మరియు గ్రామ పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సురేష్ గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పృథ్వి, హెల్త్ సూపర్వైజర్ ధనుంజయ్, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, ఏఎన్ఎంరజిత, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన

- పేట 11వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి బోరు ప్రారంభం ప్రారంభం
- పేట మాడ్రన్ స్కూల్లో టీవీ పంపిణీ
- భీష్మ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 25 :** భక్తుల సౌకర్యార్థం దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండపాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజకుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతనపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించనున్న నూతన కల్యాణ మండప నిర్మాణానికి దేవాలయ నిర్వాహకులు, గ్రామస్తులు, ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వీరభద్రేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండపం లేక ఎంతో మంది భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండప నిర్మాణానికి సహకరించాలని గతంలో దేవాలయ నిర్వాహకులు తమను కోరారని, వారి విజ్ఞప్తి మేరకు కల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండపాన్ని నిర్మించి భక్తుల సౌకర్యార్థం అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. పెళ్లిల సీజన్ లో ఇక్కడ భక్తులు వివాహాలు జరుపుకుంటారని, అలాంటి వారికి ఈ కల్యాణ మండపం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డిని, ఫౌండేషన్ సభ్యులను దేవాలయ నిర్వాహకులు, పురోహితులు శాలువలతో సత్కరించి స్వామి వారి ఫోటోను బహూకరించారు. అంతకుముందు దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా నారాయణ పేట మాడ్రన్ స్కూల్లో చదువు కుంటున్న విద్యార్థుల సౌకర్యార్థం కోసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల తో ఎల్ఈడి టీవీ ని భీష్మ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి అందజేశారు. అదేవిధంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని 11 వ వార్డులో మంచినీటి సమస్య పరిష్కారానికి భీష్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోరు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నారాయణ, ఉపాధ్యక్షులు బసంత్ రాజ్ పటేల్, కోడ్లీ శరణప్ప, బసిరెడ్డి, మోహన్ రెడ్డి, గంగాధర్, పురోహితులు శివకుమార్, శరణయ్య, గణేష్, చెన్ను, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, రాఘవేందర్ గౌడ్, చల్లా వెంకటేష్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, వై.సంతోష్, నర్సింహ, శ్రీనివాస్, అశోక్, ప్రవీణ్, విజయ్, రాజు, భక్తులు ధానప్ప, రాములు, వీరేష్, లాలప్ప, వెంకటయ్య, వెంకోబా, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత మాజీ ఎమ్మెల్యే జయంతి వేడుకలు

- జడ్చర్లలో ఘనంగా దివంగత మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం జయంతి వేడుకలు
- హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్




**నేటి సాక్షి, దేవరకద్ర జులై 25 :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో శుక్రవారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మరియు ఆయన అభిమానుల ఆధ్వర్యంలో దివంగత మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం 68వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాశ మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల నాయకులు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. దివంగత మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం అనగానే మొదటగా గుర్తుకు వచ్చేది పేద ప్రజల గుండె అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గా పేరొందిన ఆయన సేవలు మాత్రం నేటికీ వివిధ రూపాలలో నిరుపేదలలో కనబడుతుందన్నారు. సత్యమన్న ఆశయాలను నెరవేర్చుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా దివంగత మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శేఖర్ తో పాటు మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం అభిమానులు, ఎర్ర శేఖర్ యువసేన నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి సాక్షి కథనానికి స్పందన

**ప్రమాదకరంగా కల్వర్టు అనే శీర్షిక వార్త ప్రచురితం**

**కల్వర్టును బాగు చేయించిన పోలీసులు**



**నేటి సాక్షి,కోటపల్లి(ఆత్రం మధుకర్) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నక్కలపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డులో ఉన్నటువంటి కల్వర్టు పూర్తిగా దెబ్బతినడంతో పూర్తిగా రాకపోకలు స్తంభించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తడంతో రెండు రోజులుగా నేటి సాక్షిలో ప్రచురితం అవ్వగా స్పందించిన రాష్ట్ర కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి డా.గడ్డం వివేక్ వెంకటస్వామి తక్షణమే కల్వర్టు మరమ్మతులకు ఆదేశాలు జారీ చేయగా రోడ్డు మరమ్మతులు చేపట్టారు.గ్రామస్తుల సహకారంతో నక్కలపల్లి మార్గంలో ఉన్న కూలిపోయిన కల్వర్ట్ కు మరమ్మతులు పూర్తిచేసి, రాకపోకలు మళ్లీ ప్రారంభమయ్యేలా చేశారు.చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్ ,కోటపల్లి ఎస్సై రాజేందర్,స్థానిక నాయకులు,గ్రామస్తుల సాయంతో మరమ్మతులు చేయించారు.దీంతో పోలీసులను,తోట అశోక్,శ్రావణ్ రెడ్డిలను గ్రామస్థులు అభినందించారు.

# మున్సిపల్ కమిషనర్ కు సన్మానం



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** ఇటీవల కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ జి.రవీందర్ ను శుక్రవారం కోరుట్ల విశ్వబ్రాహ్మణ సంఘసభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మండలోజు పవన్ కుమార్ , ఉపాధ్యక్షులు వనతడుపుల మారుతి , సహాయ కార్యదర్శి బెజ్జారపు సత్యం, వనతడుపుల నాగరాజు, గుండోజి మురళీకృష్ణ , గుండోజి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంపై అవగాహన సదస్సు



**నేటి సాక్షి, గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలం లోని పారువెల్ల గ్రామంలో కేంద్ర వ్యవసాయతర అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పలు పంటలపై సలహాలు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా ఎరువుల వాడకం తగ్గించాలని, సేంద్రీయ ఎరువులపై దృష్టి పెట్టాలని రైతులకు తెలియజేశారు. ఎరువులు తగిన మోతాదులో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏవో కిరణ్మయి, ఏ ఈ వో అనూష, కేంద్ర వ్యవసాయ అధికారులు వెంకటరెడ్డి, అన్నప్ప గౌడ్, బసవన్న, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు సన్మానం



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** ఇటీవల కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ జి.రవీందర్ ను కోరుట్ల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమం లో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మండలోజు పవన్ కుమార్ , ఉపాధ్యక్షులు వనతడుపుల మారుతి , సహాయ కార్యదర్శి బెజ్జారపు సత్యం, వనతడుపుల నాగరాజు, గుండోజి మురళీకృష్ణ , గుండోజి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం



**నేటి సాక్షి,నల్లబెల్లి ప్రతినిధి జూలై 25 :** నల్లబెల్లి మండల కేంద్రంలోని అర్వయ్యపల్లి అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమం సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. 6 నెలలు దాటిన పిల్లలకు అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించి, ఆరు నెలల వరకు పిల్లలకు కేవలం తల్లిపాలు, ఆరు నెలలు దాటిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం మొదలుపెట్టాలని, తల్లి రోజు ఆహారంలో ఆకుకూరలు,కూరగాయలు, పండ్లు, గుడ్డు, పాలు, గింజ ధాన్యాలు, లాంటి ఆహారంపై తల్లులకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్ భాగ్యమ్మ, ఆయా వెంకటలక్ష్మి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# సన్నాహక జిల్లా సదస్సును విజయవంతం చేయండి



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 25 :** 04-08-2025 సోమవారం రోజున కాగజ్ నగర్ లో జరిగే వికలాంగుల వృద్ధుల వితంతుల నేత గీత వివిధ రకాల చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13 హైదరాబాద్ లో జరిగే పెన్షన్ దారుల సింహ గర్జన సన్నాహక సభా ను విజయవంతం చేయడానికి జిల్లా లోని అన్ని రకాల పెన్షన్ దారులు పాల్గొని విజయవంతం చేయలని కోరుతున్నాము సామాజిక ఉద్యమ నమస్సులత.మంత్రి మల్లేష్ మాదిగ. ఎం ఆర్ పి ఎస్.జిల్లా కో ఇంచార్జ్ బన్న. మూర్తి వి హెచ్ పి ఎస్ జిల్లాఅధ్యక్షులు. దూలంపల్లి శ్రీనివాసు మాదిగ. పిట్టల సత్యనారాయణ మాదిగ నిట్టూరి శ్రీశైలం మాదిగ జూపల్లి మహేష్ మాదిగ ఎండి ఖయ్యూం. సైదం అశోక్.ముఖ్య అధితులు సామాజిక ఉద్యమ నేత పద్మ మంద కృష్ణ మాదిగ . తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# మైత్రి జనతా గ్యారేజ్ ఆధ్వర్యంలో అన్నదానం

**ఘనంగా దివంగత మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం జయంతి**



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 25 :** మహబూబ్ నగర్ బస్టాండ్ చౌరస్తాలో శుక్రవారం మైత్రి జనతా గ్యారేజ్ ఆధ్వర్యంలో స్వర్గీయ జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నీరు పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం అని అన్నారు. ఈ సందర్భంగా ఎర్ర సత్యం చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మురళి ముదిరాజ్, పండుగ సాయన్న సేవా సంస్థ అధ్యక్షుడు కృష్ణ, ముదిరాజ్ పటేల్ రాకేష్, ప్రవీణ్ కుమార్, నాచ శ్రీనివాస్, గూడెం ఆంజనేయులు, రెడ్డి రాములు, బాల గోపి లతోపాటు వివిధ కుల సంఘాల నాయకులు, ఎర్ర శేఖర్ యువసేన నాయకులు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రావణ మాస రుద్రాభిషేకం



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :**కోరుట్ల పట్టణం జవహర్ రోడ్ లోని ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రావణ మాసం పురస్కరించుకొని, పట్టన పురోహితులు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో శివునికి అభిషేకం మరియు అన్నపూజ వైభవంగా నిర్వహించారు. ముందుగా గణపతి పూజ పుణ్యావాచనం చేసి, ప్రధానకలశ స్థాపన చేసినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అల్లాడి ప్రవీణ్, తాటికొండ ఆంజనేయులు, చిత్రాల వినోద్ భక్తులు పాల్గొన్నారు.

# పారుశుద్ధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లు పంపిణీ

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**నేటి సాక్షి ఉప్పల్ జులై 25 :** డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని గ్రౌండ్ లో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి జిహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది సేవలు అభినందనీయమని వారు చేసే సేవకు ఎంత పారితోషికం ఇచ్చిన తక్కువే అని, శానిటేషన్ సిబ్బంది ఒక్కరోజు లేకున్న హైదరాబాద్ హస్త వ్యస్తం అవుతుందని వారితో ప్రతి ఒక్కరు కూడా గౌరవంతో మేళాగాలని అన్నారు, కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి సానిటేషన్ సిబ్బంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువు దుకాణాలపై ఆకస్మిక తనిఖీ




**నేటి సాక్షి - లక్షెట్టిపేట,(రేగుంట ప్రసాద్) :**పట్టణంలోని యూరియా కి సంబంధించి ఎరువుల దుకాణాలు, యూరియాను వాడేందుకు అవకాశం ఉన్న పరిశ్రమలను ఇతర అనుమానాస్పల ప్రదేశాలను మండల స్థాయి టాస్క్ ఫోర్స్ బృందం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మరియు ఎరువుల నిల్వ పట్టిక ప్రతిరోజు అప్డేట్ చేయాల్సిందిగా ఫర్టిలైజర్ డీలర్లకు హెచ్చరించారు. తనిఖీలో తహసీల్దార్ దిలీప్, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ లు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యం



**నేటి సాక్షి. కొడిమ్యాల జూలై 25:** శుక్రవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డ్ ల పంపిణీ తెలంగాణ రాష్ట్రంలోని చొప్పదండి నియోజకవర్గం లో కొడిమ్యాల గ్రామ పంచాయతీ ఆవరణలో కొత్త రేషన్ కార్డులు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యం. ఈ విషయంపై మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజా పాలన కార్యక్రమంలో మండలంలో 20950 దరఖాస్తులు రాగా అందులో వెయ్యి 50 కార్డులు పంపిణీ చేశారు. జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు అంటే దాదాపు 15 రోజులపాటు రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరుగుతుంది అని. ప్రస్తుతం కొత్తగా రేషన్ కార్డు రానివారు ఇబ్బందులు పడవలసిన పని లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్రంలో రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని మి సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకునే వీలు ఉంటుంది ఇది కూడా ప్రజాపాలనలో భాగంగా తీసుకుంటారు మీ వివరాలు పరిశీలించి అర్హత ఉంటే కార్డువెంటనే మంజూరు చేస్తారు అంతే కాకుండా కుటుంబ సభ్యుల పేర్లు జోడింపు ప్రక్రియ కూడా వేగంగా చేస్తారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యప్రసాద్, ఆర్డిఓ, ఎంపీడీవో సరూప, తాసిల్దార్ కిరణ్ కుమార్,ఆర్ ఐ కరుణాకర్, చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, కొడిమ్యాల మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు సిలివేరి నారాయణ గౌడ్, కేడీసీసీ చైర్మన్ మెన్నెని రాజా నరసింహారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, కాంగ్రెస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ లింగాల అజయ్, మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ వార్డు సభ్యులు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీమా సంరక్షణ అనేది ప్రతి ఒక్క కుటుంబానికి అవసరం

**ఎల్ఐసి డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి**




**నేటి సాక్షి రిపోర్టర్( సుధాకర్ గౌడ్ ) శంకర్పల్లి న్యూస్ :** శంకర్పల్లి బీమా సంరక్షణ అనేది ప్రతి ఒక్క కుటుంబానికి అవసరం అని భారతీయ జీవిత బీమా సంస్థ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి అన్నారు. ఈ సందర్భంగా శు క్రవారం శంకర్పల్లి మండల కేంద్రానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ సుధాకర్ గౌడ్ ఈనెల 07/07/2025 తేదీన ఏడు పాలసీలు ఒకటే రోజు చేసి డివిజనల్ అధికారులచే శభాష్ అనిపించుకున్నాడు. అనంతరం ఎల్ఐసి ఏజెంట్ సుధాకర్ గౌడ్ ను పై అధికారులు ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుధాకర్ గౌడ్ లాంటి ఏజెంట్ ను ఆదర్శంగా తీసుకొని మరి కొంత మంది ముందుకు రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఇదే ఉత్సాహంతో రాబోయే రోజుల్లో మరెన్నో కుటుంబాలకు భీమా రక్షణను అందిస్తూ ఆర్థికంగా స్థిరపడేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్ఐసి ఏజెంట్లను కోరారు. ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరు బీమా చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో ప్రజలు బీమా తీసుకునేలా వారికి తెలియజెప్పి ఏజెంట్లు కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో వికారాబాద్ బ్రాంచ్ మేనేజర్ శ్రీరాములు, మార్కెటింగ్ మేనేజర్ ప్రసాదరావు, మేనేజర్ సేల్స్ ఏవీఎస్ సుధాకర్, వికారాబాద్ బ్రాంచ్ అభివృద్ధి అధికారి బాదం లక్ష్మీనారాయణ ఎల్ఐసి ఏజెంట్లు ఈ అశోక్ గౌడ్ కే సుధాకర్ విష్ణు వెంకట్ రెడ్డి , వికారాబాద్ ఏజెంట్లు పాలసీ హోల్డర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహా భారత ఉత్సవాల్లో వైభవోపేతంగా అర్జున తపస్మాన్

- **సి రామాపురం మహా భారత ఉత్సవాల్లో వైభవోపేతంగా అర్జున తపస్మాన్.. సంతానం కోసం తపస్సుమాను క్రింద వరపడిన మహిళలు. 500 మంది భక్తులకు అన్నదానం.**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని చుట్టుగుంట రామాపురంలో శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వార్షిక మహాభారత ఉ త్సవాలలో భాగంగా అర్జున తపస్మాన్ కార్యక్రమం శు క్రవారం వైభవంగా జరిగింది. దిగువ రామాపురం గ్రామానికి చెందిన మాజీ సింగల్ విండో డైరెక్టర్ కె ముద్దుకృష్ణారెడ్డి, అచ్చమ్మ దంపతులు అర్జున తపస్మాన్ కార్యక్రమానికి ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఉ భయ దాతల స్వగృహం నుండి అర్జున తపస్మాను కార్యక్రమానికి పూజా సామాగ్రిని మంగళ వాయిద్యాలు, భక్త భజనలు, శ్రీకృష్ణనామ స్మరణల నడుమ ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువచ్చారు. ఆలయంలో శ్రీ ద్రౌపదీ సమేత పంచ పాండవుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఎత్తైన తపస్మాను వద్ద శ్రీ వెంకటేశ్వర నాట్య కళా మండలి కళాకారుడు అర్జునుడు వేషధారణలో తపస్మాన్ ఘటంలో పోషించిన పాత్ర ప్రేక్షకులను అలరింపజేసింది. పాండవ మధ్యముడైన అర్జునుడు భవిష్యత్తులో జరుగబోయే కురుక్షేత్ర యుద్ధంలో గెలవడానికి శ్రీకృష్ణుడి సలహా మేరకు మహాశివుడిని ప్రసన్నం చేసుకుని అరివీర భయంకరమైన అస్త్రం పొందడానికి అడవులకు బయలుదేరి వెళ్లి తపస్సులో కూర్చుంటాడు.సాధుసన్యాసి రూపం. వచ్చినవాడు అర్జునుడేనా అన్న అనుమానం. సందేహం లేదు... విల్లు, విల్లంబులు ధరించాడు కాబట్టి అర్జునుడే. నిర్ణయానికి వచ్చారు. అప్పటికే తండోపతండాలుగా చేరిన భక్తులు. మధ్యలో నిలబెట్టి ఉంది ఆకాశమెత్తున తపస్మాన్. సమీపించాడు అర్జునుడు. ఆత్మబంధువైన శ్రీకృష్ణుడిని, ఆ ఆది దేవుని ప్రార్థిస్తూ పద్యమందుకుని తపస్సు మానుకు ప్రత్యేక పూజలు చేసి మొక్కాడు. మెట్లను అధిరోహించడం మొదలు పెట్టాడు. మెట్టుమెట్టుకూ ఓ పద్యం.. పులకించి పోయారు. చంద్రగిరి నియోజకవర్గ, రామచంద్రపురం మండలం, చుట్టుగుంట రామాపురం ధర్మరాజుల మహాభారత ఉత్సవాల్లో శుక్రవారం ఆవిష్కృతమైన దృశ్యమిది. అతడి భక్తిని, శక్తిని పరీక్షించడానికి మహాశివుడు సంకల్పిస్తాడు. వరాహాన్ని సృష్టించి అర్జునుడి తపస్సు భంగం చేయడానికి ప్రయత్నిస్తాడు. అదే సమయంలో కిరాతుని రూపం ధరించి అక్కడికి వస్తాడు. ఒకవైపు పార్థుడు, మరోవైపు కిరాత రూపంలో ని శంకరుడు వేసిన బాణాలు ఇరువైపులా నాటుకుని వరాహం ప్రాణం విడుస్తుంది. నావల్ల చనిపోయిందంటే, నావల్ల చనిపోయిందని ఇద్దరి మధ్య ఘర్షణ జరిగి, భీకర యుద్ధం చేస్తారు. చివరకు కిరాతుని రూపాన్ని విసర్జించి అర్జునుడికి మహాశివుడు ప్రత్యక్షమై మహిమాన్వితమైన పాశుపతాస్త్రాన్ని ప్రసాదిస్తాడు. ఈ ఘట్టాన్ని కిరాతీర్జునీయంగా వీధి నాటక ప్రదర్శిస్తారు. అర్జునుడి ఉన్నత తపస్సు లక్ష్యానికి ప్రతీకగా ఆకాశమెత్తు మానును నిలబెట్టి, దాన్ని ఆయన అధిరోహించే ఘట్టమే అర్జున తపస్మాన్. చివరిదాకా అధిరోహించిన అర్జున పాత్రధారి తనతోపాటు జోలెలో తీసుకెళ్లిన, విభూది పండ్లు, నిమ్మకాయలను అక్కడినుంచి నలువైపులా వెదజల్లాడు. ఈ నిమ్మకాయ ంలకోసం భక్తులు ఎగబడ్డారు. పవిత్రమైనవిగా భావించే ఈ నిమ్మకాయలు తింటే సంతానం,కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మికం, అర్జున తపస్మాన్ ఉత్సవాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు వందల సంఖ్యలో వచ్చారు. ఉత్సవాన్ని తిలకించి ఆలయంలో ద్రౌపదీ సమేత పంచ పాండవులను దర్శించుకుని తరించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# డిగ్రీ అడ్మిషన్ల దరఖాస్తులకి ఆహ్వానం

**ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో**




**నేటి సాక్షి ఉప్పల్ జులై 25 :** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం డిగ్రీ బి.ఏ / బి.కాం/ బి.ఎస్సీ లో చేరుటకు స్పెషల్ ఫేజ్ అడ్మిషన్ల కొరకు నోటిఫికేషన్ విడుదల చేయబడింది. ఈ స్పెషల్ ఫేజ్ లో ఇంతవరకు దోస్తు రిజిస్ట్రేషన్ చేసుకోనటువంటి అభ్యర్థులకు చివరి అవకాశం ఇవ్వడం జరిగింది. అర్హత గలవారు ఈనెల 25 నుండి 31 తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ పెట్టుకునే అవకాశం ఉందని, అలాగే ఈ ఫేజ్ లో లోకల్ మరియు నాన్ లోకల్ అభ్యర్థులకు కూడా అవకాశం ఇవ్వడం జరిగిందని ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ జల్దా విశ్వనాథ్ కుమార్ తెలిపారు. కావున ఇంతవరకు డిగ్రీలో అప్లై చేయనటువంటి విద్యార్థులకు, ఏ కళాశాలలో కూడా ఇంతవరకు జాయిన్ కానటువంటి విద్యార్థులకు మరియు నాన్ లోకల్ అభ్యర్థులకు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కళాశాల ప్రిన్సిపల్ డా.కె. విజయ్ కుమార్ తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
26 జూలై 2025


# పేదోడి సొంతింటి కలను నిజం చేస్తున్నం

## జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్కుమార్



**నేటిసాక్షి, రాయికల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో మాట ఇచ్చిందని, ఆ మాటను నిలబెట్టుకునేందుకు పేదోడి సొంతింటి కలను నిజం చేస్తున్నట్లు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్కుమార్ అన్నారు. రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ లబ్దిదారుల ఇంటి నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. అంతకుముందు రాయికల్, ఇటిక్యాల గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం, అన్ని వర్గాలను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు అందజేస్తామని ఎవరు అందోళన చెందవద్దని సూచించారు. రాయికల్ పట్టణంలో పద్మశాలి సంఘ భవనంలో 27 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సాయం ద్వార మంజూరైన రూ. 9లక్షలసాయం చెక్కులను, కళ్యాణ లక్ష్మి పథకం కింద రూ. 4లక్షల చెక్కులను ఆయన పంపిణీ చేసారు. స్థానిక పటేల్ విగ్రహం నుండి వీరాపూర్ రోడ్డు వరకు రూ. 12.50లక్షల వ్యయంతో చేపట్టే వాటర్ సప్లై పైపులైన్ పనులను, రూ. 20లక్షలతో చేపట్టే డివైడర్ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసారు. రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద 100 శాతం సబ్సీడితో మంజూరైన కాటమయ్య కిట్లను 80 మందికి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమాశాఖాధికారి సునిత, ఎక్సైజ్ సిఐ సర్వేశ్వర్, విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, దీటి రాజరెడ్డి, గౌడ సంఘ అధ్యక్షులు ఎనగందుల శ్రీనివాస్, ఎంపిడిఓ చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున, కమిషనర్ మనోహర్గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, వైస్ చైర్పర్శన్ గండ్ర రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# జెల్ పల్లి మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వినోద్ కుమార్

- మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ చేతుల మీదుగా నియామక పత్రం
- జెల్ పల్లి ప్రజలకు న్యాయం చేస్తా యంజాల వినోద్ కుమార్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్లపల్లి మున్సిపాలిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా యంజాల వినోద్ కుమార్ నియామకం...మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోగల తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేసి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచెన్నగారి లక్ష్మారెడ్డి చేతులా మీదుగా జల్పల్లి మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా యంజాల వినోద్ కుమార్ ని నియమించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో టీపీసీసి కార్యదర్శి దేపా భాస్కర్ రెడ్డి , మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ వత్తుల నారాయణ, సమన్వయకర్త, స్వర్ణగంటి సుభాష్, జలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాంగిర్ భాయ్ , ఐఎన్టియుసి అధ్యక్షులు నవీన్ గౌడ్,జనరల్ సెక్రెటరీ భాను ప్రసాద్, తుక్కుగూడ మున్సిపాలిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కప్పల రాజుగారు, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోల్లపల్లి కుమారస్వామి,వైస్ చైర్మన్ ఎర్ర సురేందర్,12 వార్డు సీనియర్ నాయకుడు పందెం కొండలు యాదవ్, జలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు మాధవ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

# మహేశ్వరం గడ్డపై కాషాయం జండా ఎగరవేస్తాం

- తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గ పర్యటన లో తెలంగాణ బిజెపి చీఫ్ ఎన్.రామచందర్ రావు... ఘన స్వాగతం పలికిన శ్రీరాములు అందెల స్థానిక సంస్థల ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటాం - ఎన్.రామచందర్ రావు తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ఎన్.రామచందర్ రావు తొలిసారి మహేశ్వరం నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ తో కలిసి తెలంగాణ బిజెపి చీఫ్ ఎన్.రామచందర్ రావుకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించినటువంటి పత్రిక సమావేశంలో ఎన్.రామచందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పేరుతో ముస్లింలకు కేటాయిస్తున్న రిజర్వేషన్ ఎత్తివేస్తే బిజెపికి ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకుంటామని అలాగే జడ్పీ చైర్ పర్సన్ ని కూడా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం బిజెపి కిసాన్ మోర్చా ఏపీఎంసీ కన్వీనర్ మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి నూతనంగా నిర్మించినటువంటి ఏ.ఆర్.ఆర్ రిసార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సుధాకర్ శర్మ, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఆర్కే పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు వీరకర్ణ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్, డివిజన్ అధ్యక్షులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకురాలు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాగిదారి న్యాయ సమ్మేళనంలో పాల్గొన్న శ్రీనివాస్ ముదిరాజ్



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 25 :** ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ ఓబీసీ లీడర్షిప్ భాగిదారి న్యాయ సమ్మేళన కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రానికి చెందిన రాష్ట్ర ఓబిసి వైస్ చైర్మన్ టి సి శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల కాంగ్రెస్ ఓబిసి అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నట్లు శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు.

# బిజెపి సీనియర్ నాయకులు,కాంగ్రెస్ పార్టీలో చేరిక

## మాజీ సర్పంచ్. మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి దశరథ ఆధ్వర్యంలో.. కొర్ర రవి నాయక్ పార్టీలో చేరిక



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామం లో తీగలకుంట తండాకు చెందిన కొర్ర. రవి నాయక్, మాజీ సర్పంచ్. మాజీ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి దశరథ ఆధ్వర్యంలో... కాంగ్రెస్ పార్టీలో చేరారు.. రవి నాయక్ మాట్లాడుతూ... నేను ఒక్కడినే కాదు.. అతి త్వరలోనే నాతోపాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నాం అని తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు. హై స్కూల్ చైర్మన్, గాజులపల్లి నరసింహ. వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

# నేడు దేవరకద్ర ఎమ్మెల్యే పర్యటన



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 25 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లో శనివారం ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆయా మండలాలలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆరోజు ఉదయం 10:30 గంటలకు భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని కేవీఎన్ ఫంక్షన్ హాల్ లో భూత్పూర్ మండలం, మున్సిపాలిటీ చెందిన నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే అలాగే కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ లబ్ధిదారుల కు చెక్కులను పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం 3-30 గంటలకు అడ్డాకుల మండలం కేంద్రంలోని రైతు వేదిక వద్ద నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొంటారు. అలాగే అక్కడ కూడా కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారు. కావున ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బిసి, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.

# విధులకు తప్పనిసరిగా హాజరవ్వాలి

## జిల్లా పశువైద్య,పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్



**నేటి సాక్షి,వేమనపల్లి :** విధులకు తప్పనిసరిగా హాజరవుతూ సమయపాలన పాటించాలని జిల్లా పశువైద్య,పశు సంవర్ధక శాఖాధికారి డా. ఈ. శంకర్ సూచించారు. శుక్రవారం నీల్వాయి,వేమనపల్లిలో గల పశు వైద్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం వైద్య సేవలు,మందుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత సిబ్బందికి క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని హాస్పటల్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎప్పుడు పాడి రైతులకు అందుబాటులో ఉండి పాడి పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారులు డా. పవన్ కుమార్,సుప్రియ పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లా కలెక్టర్ గారిపై లోకాయుక్త లో ఫిర్యాదు

## మాదిగ సంక్షేమ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ మాదిగ




**నేటి సాక్షి, నారాయణపేట, జులై 25 :** అనుమతులు లేని అక్రమ కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాలని గత 18 నెలలుగా సోమవారం రోజు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి నేను 42 వారాలు దరఖాస్తులు ఇవ్వడం జరిగింది మరియు ఇన్వార్డులో కూడా ఫిర్యాదు చేయడం జరిగింది రిసీవ్డ్ కాఫీలు తీసుకోవడం జరిగింది. అయినా ఎలాంటి చర్యలు లేవు. కనుక విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అని భావిస్తున్నాను. అందుకే లోకాయుక్తలో నారాయణపేట జిల్లా కలెక్టర్ గారిపై ఫిర్యాదు చేయడం జరిగింది. మరియు ఆర్డీవో డిపిఓ తహసిల్దార్ గార్లకు మరియు ఎంపీడీవోలకు గ్రామపంచాయతీ కార్యదర్శులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది నేనిచ్చిన ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరియు జీవో నెంబర్ 80 మరియు 88 ప్రకారం చర్యలు తీసుకోవాలని సంక్షేమ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ మాదిగ శుక్రవారం ఒక ప్రకటనలో కోరడం జరిగింది.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్సై జి.నరేందర్ రెడ్డి



**నేటిసాక్షి,గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్) :** రానున్న మూడు రోజులు విస్తరంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అత్యవసర సమయాల్లో తప్ప బయట తిరగరాదని గన్నేరువరం మండల ఎస్సై జి.నరేందర్ రెడ్డి తెలిపారు. వర్షం కారణంగా ప్రయాణం సమయంలో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది కావున పరిమితి వేగంతో నడపాలని అతివేగం వల్ల వాహనాలు ప్రమాదాలు బారిన పడే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్తంభాలు ట్రాన్స్ఫారంలు ముట్టుకోరాదని కోరారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు కాలువలు రిజర్వాయర్లు చెరువుల వద్దకు వెళ్లారాదన్నారు. పిల్లలను వృద్ధులను ఒంటరిగా బయటకు పంపవద్దని మండల పోలీస్ శాఖ 24/7 ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కి కాల్ చేయాలని ఎస్సై.జి నరేందర్ రెడ్డి, కోరారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జలపల్లి మున్సిపల్ లో చెన్నం పాండు సీఎం రిలీఫ్ ఫండ్ మహేశ్వరం కాంసెన్సీ ఇన్చార్జ్ కించన్న లక్ష్మారెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు టిపిసి మాజీ సభ్యులైనటువంటి దేప భాస్కర్ రెడ్డి .అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మసూన రవికుమార్ మరి సీనియర్ నాయకులు పరమేష్ శాంతమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు

# గద్వాల్ టు గాంధీభవన్ పాదయాత్ర

**నేటి సాక్షి జోగులాంబ గద్వాల :**కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు తీరని అన్యాయం పక్క పార్టీ నుండి వొచ్చిన ఎమ్మెల్యే వర్గానికి 1)ఇందిరమ్మ ఇల్లు 2)నామినేటెడ్ పదవులు 3)ఇందిరమ్మ కమిటీలు అన్ని ప్రాధాన్యతలు వారికే నంటు కాంగ్రెస్ ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి సరిత తిరుపతయ్య వర్గీయులు మాకు న్యాయం జరగాలి..... లేని పక్షం లో గ్రామానికి 20 మందితో పాదయాత్ర గా వెళ్లాలని నిర్ణయించుకోవడం జరిగింది అంటూ సోషల్ మీడియాలో వార్త చెక్కర్లు కొడుతుంది. మొత్తం గా 3000 మంది కార్యకర్తలు తమ సమస్యలను గాంధీ భవన్ లో చెప్పుకోడానికి సిద్దమైనట్లు తెలుస్తుంది

# మహాలక్ష్మితో ఆర్టీసీ బలోపేతం

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు & జిల్లా ఓబీసీ చైర్మన్ ఎం సి నల్లారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి జోగులాంబ గద్వాల :** మహాలక్ష్మి పథకం కింద మహిళ ఉచిత ప్రయాణంతో ఆర్టీసీ ఆర్థికంగా బలోపేతం అవుతుందని నల్లారెడ్డి అన్నారు ఈ పథకానికి సంబంధించి జీరో టికెట్ మొత్తాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు సంస్థకు చెల్లి స్తోందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 200400 కొత్త బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేసింది హైదరాబాద్ ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు 2008 ఎలక్ట్రిక్ బస్సులను కొనేందుకు సంస్థ కసరత్తు చేస్తుంది అని తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా 20,000 కోట్లతో రోడ్లు మరమ్మత్తులు అభివృద్ధి చేయడానికి సర్కారు ప్రణాళిక రూపొందిస్తుంది అన్నారు ప్రభుత్వం ఈ పథకం ద్వారా వచ్చిన ఆదాయంతో కొత్త బస్సులు కొంటుంది మహాలక్ష్మి పథకానికి ముందు ఒకరోజు 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ప్రస్తుతం 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు అని తెలిపారు మహాలక్ష్మి పథకం అమలు కాకముందు 69 శాతంగా ఉన్న ఆక్యుపెన్సి రేషియో ఇప్పుడు 97 శాతానికి పెరిగింది అన్నారు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఆదా చేసుకున్న 6680 కోట్లు చెక్కును ప్రభుత్వం ఆర్టీసీ ఉన్నత అధికారులకు అందజేసింది అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు

# హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెటీరియల్ పంపిణీ



**నేటి సాక్షి గద్వాల (కేటి దొడ్డి) :** మెటీరియల్ పంపిణి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కేటి దోడ్డి మండలములోని కుచినెర్ల, చింతలకుంట, నందిన్నె , మరియు కొండాపురం గ్రామాల్లో 10 వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు గారు హాజరై మాట్లాడుతూ గద్వాలలోని పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్ పంపిణీ చేయడం చాలా మంచి కార్యక్రమమని ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేసి ట్రస్టు చైర్మన్ రత్నసింహారెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఈ మెటీరియల్ను సద్వినియోగపరచుకొని మంచి మార్కులు తెచ్చుకుని పాఠశాలలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వరరావు గారు,ట్రస్ట్ చైర్మన్ రత్నసింహారెడ్డి గారు ఆయ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి

- ఫిర్యాదుదారులకు, బాధితులకు పోలీసులు న్యాయం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించాలి-నారాయణపేట ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 25, ( ఇమామ్ సాబ్) :**పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల బాధితులకు పోలీస్ అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిపిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ సూచించారు. శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ మరికల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఎస్పీ గారు ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన



వాహనాలను పరిశీలించారు. స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్ అధికారులు సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు. గవర్నమెంట్ ఇచ్చిన ప్రతి ఆర్టికల్స్ ని జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. స్టేషన్ లోని పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా పరిష్కరించాలని సూచనలు చేశారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాలను ప్రతిరోజు విధిగా సందర్శించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే పండగలకు అందరూ సిద్ధంగా ఉండాలనీ తెలిపారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి ఎస్పీ గారు క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... 24ఌ7 నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి అని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించాలసిన బాధ్యత అందరిపై ఉంది అని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బిట్లు, పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరు సాంకేతిక వ్యవస్థను సద్వినియోగం చేసుకొని, నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు సామాజిక విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ ఎన్. లింగయ్య, మరికల్ సీఐ.రాజేందర్ రెడ్డి, ఎస్సై రాము, ఏఎస్ఐలు ఎల్లయ్య, మహమ్మద్ మక్సుద్, పోలీసు సిబంది ఉన్నారు.

# భూములు కాజేస్తున్న కుబేరుడు

## గిరిజనులు ఇబ్బంది పెడుతున్న పట్టించుకోని అధికారులు న్యాయం చేయమని వేడుకుంటున్న రైతు

### కబ్జా చేస్తున్న కాంగ్రెస్ సీనియర్ లీడర్

**నేటి సాక్షి మహబూబాద్ జిల్లా రిపోర్టర్ రవి నాయక్ జులై 25 :** మహబూబా జిల్లా నర్సింహులపేట మండలం పెదనాగరం స్టేజి గ్రామపంచాయతీలో ఇద్దరు అన్నదమ్ముల భూమి విషయంలో కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ సర్పంచ్ మధ్యలో కలగజేసుకుని నా భూమిని కాజేసే ప్రయత్నం నీకు దిక్కున చోట చెప్పుకో అంటూ లంబాడి లంబడోళ్లు అని చెప్పుకుంటూ తనదైన స్టైల్ లో తన అనుచరులు వేసుకొని ఇది నా భూమి అని బెదిరిస్తూ ఎదురు వస్తే ట్రాక్టర్ కింద తప్పిచేసేయ్ అంటూ తను ఒక రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని అతని వెంట మా లంబాడి నాయకులను వేసుకొని నిన్ను ఏం చేసినా ఆపే టుడే లేదు అని తన గుండాయిజం చూపిస్తూ అదేంటి నా భూమిలో మీరు వచ్చారని అడగంగా ఇది నాది నేను కొన్నాను అని భయభ్రాంతులకు గురి చేస్తూ ఏం చేయలేని పరిస్థితిలో మా అన్నదమ్ములు మధ్య ఇన్వాల్వ్ అయి నీకేం అవసరం రా అన్నట్లు బెదిరిస్తూ ఇంత అన్యాయమని స్థానిక ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ గారికి మా విషయం మేము చెప్పగా ఎమ్మెల్యే గారు ఈ విషయంపై పిటిషన్ ఇచ్చి పరిష్కారం చేయవలెను ఎస్ఐ గారికి సూచన ఇచ్చారు అయినా స్థానిక స్టేషన్ కి వెళ్ళాము కానీ అక్కడ మాకు అధికారులు ఎలాంటి స్పందన ఇవ్వకపోవడం గమనార్థం ఏం చేయాలో తోసిన పరిస్థితిలో మేము రాసిన పిటిషన్ను మళ్లీ మేము తీసుకురావడం జరిగింది ఎక్కడ చెప్పాలో తెలియని పరిస్థితి న్యాయం జరగట్లే స్థానికంగా స్టేషన్ కి వెళ్లిన ఇది సివిల్ మ్యాటర్ కోర్టులో చూసుకొని చెప్తున్నారు



# ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి తెలంగాణ రథసారథి

- శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి తెలంగాణ రథసారథి ఎన్ రామచందర్ రావు

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్ పేట్ గ్రామంలో అతి ప్రాచీన దేవాలయం అయినటువంటి స్వయంభు శ్రీ పద్మావతి అలవేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములుతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ బిజెపి చీఫ్ రామచందర్ రావుకి వేద ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, కార్పొరేషన్



బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు బ్రాహ్మణ సంఘం నాయకులు చక్రవర్తుల జగన్మోహన చార్యులు, మంగ రాఘవరావు, మదన్మోహన చార్యులు, ప్రమోద్, భువన చందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు చట్టాల గురించి తెలుసుకోవాలి

- పంటలను పరిశీలించి,సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే.
- రైతు సాగు యాత్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య.

**నేటి సాక్షి ప్రతినిధి చేవెళ్ల (చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్లే నియోజకవర్గం మొయినాబాద్ మండల కేంద్రంలో రైతులతో ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ...రైతులు చట్టాల గురించి తెలుసుకుని,ప్రతి రైతుకు సాగుకు సంబందించిన న్యాయ సేవల గురించి కచ్చితంగా అవగాహనా కలిగి ఉండాలని కోరారు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్,చేవెళ్ల పట్టణంలోని రైతు వేదికలలో నిర్వహించిన రైతు సాగు యాత్ర కార్యక్రమంలో లీఫ్ సంస్థ భూమి సునీల్, భూదాన్ మాజీ చైర్మన్ రాజేందర్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే యాదయ్య హాజరయ్యారు.ఇందులో భాగంగా భూమీ సునీల్ సారథ్యంలో 'లీఫ్స్' సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చట్టాలను చెయ్యడమే లక్ష్యంగా ఎవరి కోసమైతే చట్టాలు,సంక్షేమ పథకాలు తీసుకువచ్చారో వారికి ఆ విషయాలు అవగాహన లేకపోతే ఎలా అనే విషయాల పై ప్రతి రైతుకు సాగుకు న్యాయ సేవలు



అందాలంటూ సూచించారు.మొయినాబాద్ మండలం షాపూర్ గ్రామంలో పంటలను పరిశీలించి,రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం మొయినాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూపాయలు.. 6,33,000/-ఆరులక్షల ముప్పైమూడు వేలు విలువ గల 11 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు...

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
26 జూలై 2025


# 3 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ

- గద్వాల వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో 3 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి జోగులాంబ గద్వాల :** జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో 3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీ.సీ. రోడ్డు, డ్రైనేజీ, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శుక్రవారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అధికారుల సమక్షంలో ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి, రైతులకు మరియు స్థానికులకు వాడుబాటులోకి తీసుకురావాలి" అని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా, మార్కెట్ యార్డులో పనిచేస్తున్న దడవాయులు, హమాలీలు, చాట కూలీలకు అవసరమైన వస్తువులు మార్కెట్‌యార్డ్ చైర్మన్, వైస్‌చైర్మన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్లు, డైరెక్టర్లు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# సీడ్ పత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలి



**నేటి సాక్షి ప్రతినిధి :** తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ జోగులాంబ గద్వాల జిల్లా : నేటి సాక్షి నడిగడ్డ ప్రాంతమైన జోగులాంబ గద్వాల జిల్లాలో గత 25 సంవత్సరాల నుంచి 25 వేల మంది రైతులు 40 వేల ఎకరాలలో సీడు పత్తి విత్తన ఉత్పత్తి రైతులు పంటలు సాగు చేస్తున్నారని దీనికి సంబంధించి ప్రతి సంవత్సరం ఏదో ఒక విపత్తు వల్ల రైతంగం పెద్ద ఎత్తున పంట నష్టపోయి లక్షల రూపాయలు అప్పుల ఊబిలో కి పోతున్నారని దీని పరిష్కరించడానికి ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కరించడంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటి వరకు కంపెనీ వ్యవసాయం వాణిజ్య పంట అయినందువల్ల అగ్రిమెంట్ ఉండాలి కానీ ఇప్పటివరకు ఏ రైతుతో కంపెనీలు నేరుగా అగ్రిమెంట్ చేసుకోలేదు దానితోపాటు పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం లేదు పెట్టుబడి సాయం కింద రుణాలు కూడా వడ్డీతో ఇస్తున్నారు. ఈ సంవత్సరం కంపెనీలు ఆర్గనైజర్లు రైతులకు విత్తనాలు ఇచ్చారు రైతులు పొలంలో నాటి పంట క్రాసింగ్ ప్రారంభించారు ఇప్పుడు కంపెనీలు, ఆర్గనైజర్లు మేము కేవలం ఎకరాకు రెండు కింటాలు మాత్రమే కొనుగోలు చేస్తాము మిగతా పంటను మీరు తొలగించుకోండి

# నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్

- 15 వాహనాలు సీజ్
- ట్రాఫిక్ ఎస్సైబాలచంద్రుడు

**నేటి సాక్షిగద్వాల :** జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం గద్వాల పట్టణ కేంద్రంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ పరిధిలో రిజిస్ట్రేషన్ నంబర్ లేని, నంబర్ ప్లేట్ దాచి,కొన్ని నంబర్లు తొలగించిన వాహనాలను ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు ముమ్మర తనిఖీలు చేసారు.వాహనాల తనిఖీ చేయగా ఇందులో సరైన నెంబర్ ప్లేట్స్ లేని 15 వాహనాలను సీజ్ చేయడం జరిగింది అని ట్రాఫిక్ ఎస్సై తెలియజేసారు.నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలను, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి వాటికి సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాత వాహనాలను విడిచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు మాట్లాడుతూ... నిబంధనలకు విరుద్ధంగా , ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలాన్ నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నంబర్ తో పాటు తప్పుడు నంబర్ లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆయా నంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్ష రాలు గుర్తించలేనంతగా ఉంటున్నాయి.కొందరు కావాలనే వాటిని తొలగించడం, నంబర్ గుర్తించకుండా నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారు.ఇలాంటి వారు వాహన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కావున గద్వాల పట్టణ పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించి తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ నిబందనల ప్రకారం బిగించు కోవాలని, లేని పక్షం లో వాహనాలపై నంబర్ లేకుండా, నిబందనలకు విరుద్దంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసి వాహనం నడిపితే వాహనదారుడి పై ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా ఈ యొక్క తనిఖీలు నిరంతర నిర్వహించడం జరుగు తుందని కావున పట్టణ పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించాలని కోరారు. ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సిబ్బంది రమేష్, సుధాకర్, శివకుమార్, యూగేందర్,కృష్ణ పాల్గొన్నారు.



# చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- విద్యార్థులే దేశ భవిష్యత్తు
- శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి
- తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఏ డే విత్ తుడా చైర్మన్ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఏర్పేడు మండలం మునగల పాల్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు తమ పాఠశాలకు గ్రౌండ్ లేదని తెలియజేయడంతో వెంటనే శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఎకరా స్థలం గ్రౌండ్ కు కేటాయించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రౌండ్ కు కావలసిన వసతులు. క్రీడ సామాగ్రి తూడ నుంచి అందజేస్తామని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సభలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నా సంకల్పంతో వారికి కావలసిన శిక్షణ ఆట వస్తువులు ఇవ్వడానికి తుడా నిర్ణయించిందని తెలియజేశారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి జిల్లాకు రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల ఉన్నతికి అహర్నిశలు లేదా శ్రమిస్తున్నారని ఆయన శ్రమలో భాగం పంచుకోవడానికి తుడా తనవంతుగా విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందిస్తుందని తెలియజేశారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అడిగిన గ్రౌండ్ రెండు నెలల్లో ఏర్పాటు చేస్తామని తుడా ఆధ్వర్యంలో మరో ఆరు నెలల్లో పూర్తి సదుపాయాలతో గ్రౌండ్ ను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చాలని సూచించారు.



# కరెంట్ సమస్య రానివ్వం

## విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ఫార్మర్ల కొరతను భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ నేత



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలో.. వర్షాకాలంలోనూ విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు. తుక్కుగూడ కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కేఎల్ఆర్ ను కలిసి కరెంట్ మరియు ట్రాన్స్ఫార్మర్ల సమస్యలను వివరించారు.వెంటనే స్థానిక విద్యుత్ అధికారులతో మాట్లాడి... ఢిల్లీ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు కిచ్చెన్న. నియోజకవర్గంలో ఎక్కడా రైతులు, గృహ వినియోగదారులకు కరెంట్ సమస్య లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు. ఇప్పటికే గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తూ... ఒక్కో ఇంటికి నెలకు కనీసం రూ. వెయ్యి ఆదా చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లా కలెక్టరేట్ లో విపత్తు కంట్రోల్ రూమ్ ఏర్పాటు.



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 25 :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోనీ కలెక్టరేట్లో విపత్తు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. జిల్లాలో భారీ వర్షం లలో ఎవరైనా వాగులు, వంకలలో చిక్కుకుంటే ఈ టోల్ ఫ్రీ నెంబర్ మరియు కంట్రోల్ రూం 8500844365 నెంబరు కు డైల్ చేసి సంప్రదించగలరు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

## గెలిపే లక్ష్యంగా ఈ క్షణం నుంచే పని చేద్దాం

## బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళ ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని మున్సిపాలిటీలు మహేశ్వరం మండలం కందుకూరు మండలం సరూర్నగర్ మండలం ఈ యొక్క మండల కేంద్రాలలో మహిళలు తమ వంతు పాత్ర నిర్వహించాలని ఇప్పటి నుండే ప్రజలలో మమేకమై తిరుగుతూ.. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏంటి. మనం అధికారంలో ఉన్న 10 సంవత్సరాలలో ఏం చేశాం అనే విషయంపై ప్రజలలోకి తీసుకెళ్లి స్థానిక సంస్థ ఎన్నికలలో మహిళలు ఎక్కువ స్థానాలు గెలుపొందాలని లావణ్య జగన్ నియోజకవర్గం ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది

# మహిళ అదృశ్యం, కేసు నమోదు

## ఎస్సై జె. రమేష్



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** చందుర్తి మండలం అశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గంట్యాల అఖిల (24) అనే మహిళ అదృశ్యమైన ఘటన చోటు చేసుకుంది. ఈమె భర్త శ్రీనివాస్ ఉపాధి కోసం దుబాయ్‌లో ఉంటుండగా, అఖిల తన ఇద్దరు పిల్లలతో అశిరెడ్డిపల్లిలో ఉండేది. జూలై 24వ తేదీ ఉదయం 9 గంటల సమయంలో కిరాణా వస్తువుల కోసం వేములవాడకు వెళ్లిన అఖిల మళ్లీ ఇంటికి రాలేదని, ఆమె ఫోన్ స్విచాఫ్ వస్తోందని, బంధువుల వద్ద విచారించినా ఎటువంటి సమాచారం లభించలేదని అఖిల అత్త పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి, ఎస్సై జె. రమేష్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- ఎం.ఎల్.హెచ్.పి ల సమస్యలు పరిష్కరించాలి .
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు డిమాండ్




**నేటి సాక్షి ప్రతినిధి జోగులాంబ గద్వాల :** నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎం ఎల్ హెచ్ పి ) ల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయం గద్వాల జిల్లాలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రంగన్న అధ్యక్షతన జరిగిన మీడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 2019వ సంవత్సరంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ డబ్ల్యూహెచ్ఓ నిబంధనల మేరకు మన రాష్ట్రంలో దాదాపు 2000 మంది మిడ్ లెవెల్ హెల్త్ వం-ర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది అన్నారు. వాస్తవానికి డబ్ల్యూహెచ్వో నిబంధన ప్రకారం కేవలం బిఎస్సి నర్సింగ్ పూర్తి చేసిన వారిని మాత్రమే నియమించాలని, కానీ మన రాష్ట్రంలో ఎంబీబీఎస్ డిగ్రీ చేసిన వైద్యులతో పాటు, ఆయుర్వేదిక్, హోమియో, యునాని డిగ్రీ చేసిన వారిని కూడా నియమించారన్నారు. వారిని నియమించటానికి ఏఐటీయూసీ వ్యతిరేకం కాదని కాకపోతే వారికి 52 వేల నుండి 40000 వరకు జీతాలు చెల్లిస్తే బీఎస్సీ నర్సింగ్ డిగ్రీ చేసిన వారికి కేవలం 29 వేలు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. నోటిఫికేషన్ వివరాల ప్రకారం పర్ఫామెన్స్ బేసిడ్ ఇన్సెంటివ్ ( పిబిఐ) 15వేల రూపాయలు చెల్లించాల్సి ఉన్న తెలంగాణ రాష్ట్రంలో చెల్లించడం లేదన్నారు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సిందేనన్నారు10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ తో పాటు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కూడా వీళ్లకు వర్తింపజేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జిల్లాలో వీరికి పనిభారం తీవ్రంగా ఉందని పేర్కొన్నారు వీరి సమస్యలపై త్వరలో వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ను కలిసి విన్నవించనున్నట్లు అలాగే జిల్లా కలెక్టర్ ను కూడా కలసి విన్నవిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు . అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. లినూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా నందకుమార్, బి రేణుక ఉపాధ్యక్షులుగా హైమావతి , సుజాత, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శివతేజ. సహాయ కార్యదర్శులు గా వెంకటేశ్వరీ, శ్వేతా, కోశాధికారి గా ఎం శిరీష, కార్యవర్గ సభ్యులు గా మరో 11మందిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వీరితో పాటుగా తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు వెంకటేష్, నరసింగ్ రావు ఐ హెచ్ పి ఎస్ వైద్య ఉద్యోగులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో... జర భద్రం



**నేటి సాక్షి,నల్లబెల్లి ప్రతినిధి జులై 25 :** నల్లబెల్లిమండల ప్రజలందరికీ వర్షాకాలంలో జర భద్రం అంటూ,బీఆర్ఎస్ నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం. యువ నాయకుడు గుమ్మడి వేణు, మండల గ్రామస్తులకు తెలియజేయునది.కరెంటు స్తంభాలను విద్యుత్ వైర్లను ట్రాన్స్ఫార్మర్లను తాకకండి. మ్యానువల్స్ డ్రైనేజీలను చూసుకొని నడవండి.ఉదృతంగా ప్రవహించే చెరువులో వాగుల వద్దకు ఈతకు,చేపల వేటకు వెళ్ళకండి. వ్యవసాయ తదితర పరిసర ప్రాంతాలలో కరెంటు మోటార్లతో జాగ్రత్త.పాత గోడలు, పాత ఇండ్లు కూలిపోయే స్థితిలో ఉంటే ముందస్తు జాగ్రత్తగా ఉండండి.అత్యవసరం ఉంటే తప్ప బయటకి వెళ్ళకండి. పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోండి వాటి వల్ల వచ్చే అనారోగ్యాలతో ఆసుపత్రి పాలు కాకండి, ఈగలు,దోమలు నుండి ఆరోగ్యాన్ని రక్షించుకోండి. నల్లబెల్లి మండల బిఆర్ఎస్ యువ నాయకుడు గుమ్మడి వేణు.

## రైతులు విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి

ఆసిఫాబాద్ ఎస్ ఈ శేషారావు



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జూలై 25 :** కొముురం భీమ్ ఆసిఫాబాద్.జిల్లా.తిర్యాణి. మండలంలో రైతులు విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని ఆసిఫాబాద్ ఎస్ ఈ శేషగిరిరావు అన్నారు. శుక్రవారం రోజున తిర్యాణి మండలంలోని దుగ్గపూర్ గ్రామ శివారులో గల బొల్లం వెంకన్న, మేడిశెట్టి వెంకటేష్, పనస సంతోష్, మేడిశెట్టి శివకుమార్, అనే రైతులకు సంబంధించిన పంట పొలాలలో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని సూచించారు. విద్యుత్తును క్రమబద్ధీకంగా వాడుకొని ఆదాకు సహకరించాలని రైతులను కోరారు పొలాలలో వంగిన స్తంభాలు, విద్యుత్ తీగలు కిందికి జరడం వంటివి రైతులు గమనిస్తే వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలంతా విద్యుత్ వినియోగం పట్ల తగు జాగ్రత్త చర్యలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ వీరేష, ఏ డి ఈ శ్రీనివాస్, ఏఈ రవీందర్ సబ్ ఇంజనీర్ సౌమ్య, లైన్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి, లైన్మెన్ కృష్ణ, అన్ మ్యాన్ రాజేందర్, విద్యుత్ శాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## బస్సు సౌకర్యం కల్పించండి



**నేటి సాక్షి ప్రతినిధి జోగులాంబ గద్వాల : (కేటి దొడ్డి) :** కేటి దొడ్డి మండలం లోని కొండాపురం, వెంకటాపురం, ఇరుకుచేడు, పగుంట గ్రామాల్లో 10 నుండి 15వేల జనాభా ఉన్న ఒక్క పల్లె వెలుగు బస్సు కూడా లేదు అని ముఖ్యంగా గద్వాల,ధరూర్ , చదువుకునే దుకు వెళ్లే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గాజుల కృష్ణ పత్రికా ముఖంగా ప్రభుత్వాన్ని కోరారు గతంలో గద్వాల టు ఇరుకుచేడు వరకు బస్సు నడిచేది ఇంత జనాభా ఎన్ని గ్రామాలు విద్యార్థులు ఉన్న ఒక్క పల్లె వెలుగు బస్సు వేయడం లేదని విద్యార్థులను ప్రయాణికుల ఇబ్బందులు ప్రభుత్వం గుర్తించాలని కోరారు లేనియెడల పెద్ద ఎత్తున జిల్లా కేంద్రంలో ధర్నాకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## కట్ట మైసమ్మ దేవాలయానికి విరాళం



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 24,( ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గల శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయం నిర్మాణానికై నారాయణపేట జిల్లా కాంగ్రెస్ ఎస్.సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 24 వేల రూపాయల విరాళమును దేవాలయ కమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మరికల్ మండల అధ్యక్షులు బెల్లగొంది వీరన్న, మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, నాయకులు టైసన్ రాఘవేంద్ర, పెంట మీది రఘు, కమిటీ సభ్యులు మల్లేష్, కూసుర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మారాలి

- ప్రకృతి వ్యవసాయ శాఖ సీనియర్ కన్సల్టెంట్ సురేంద్ర రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మారాలని ప్రకృతి వ్యవసాయ శాఖ సీనియర్ కన్సల్టెంట్ సురేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల వెలుగు కార్యాలయ ఆవం-ణలో ఆర్ వై ఎస్ ఎస్ కార్యకర్తలు సిబ్బందితో ఆయన సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో జరిగే మహిళా సంఘ సభ్య సమావేశాలకు సిబ్బంది విధిగా హాజరై ప్రకృతి వ్యవసాయ సాగు ప్రగతి విధివిధానాలను తెలియజేయాలన్నారు. తద్వారా రైతులను ప్రకృతి వ్యవసాయ సాగు వైపుకు మార్చటానికి మహిళా సంఘ సభ్యులు కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం మామిడి వరి పంట నూర్పిడి అవటంతో ఆ పొలాలలో పిఎండిఎస్ కిట్లను చల్లటానికి రైతులను ప్రోత్సహించాలని చెప్పారు. రైతుల పొలాలలో ఏటీఎం , ఏ గ్రేడ్ కిచెన్ గార్డెన్ వేయుటకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ సాగుతో పండించిన పంటలను ఆహారంగా తీసుకోవడం ద్వారా చక్కని ఆరోగ్యం పొందడానికి వీలవుతుందని రైతులకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ అడిషనల్ డిపిఎం పట్టాభిరెడ్డి మండల టీం లీడర్ విమల ఎంటీ రంగయ్య ఆర్ వై ఎస్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారుల నమోదు పెంచాలి

- బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి
- డిడబ్ల్యుఓ కృష్ణవేణి కృష్ణవేణి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ప్రతి అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారుల యొక్క నమోదును పెంచాలని డిడబ్ల్యుఓ కృష్ణవేణి అన్నారు. పట్టణ ప్రాజెక్ట్ పరిధిలో సీడీపీఓ మమత ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్వాడీ టీచర్లకు ప్రాజెక్ట్ సమావేశాన్ని వాసవి భవన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిడబ్ల్యుఓ కృష్ణవేణి కృష్ణవేణి, పోషన్ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిడబ్ల్యుఓ కృష్ణవేణి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారంను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి నెల పిల్లల యొక్క కచ్చితమైన బరువులను గుర్తించి, వారిలో ఎస్ఏఎం, ఎంఏఎం పిల్లలను గుర్తించి, వారి యొక్క తల్లులకు పౌష్టికాహారం గురించి తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ప్రతి గ్రామంలో బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు జరగకుండా, అదేవిధంగా శిశు మరణాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. అనంతరం అర్బన్ సీడీపీఓ మమత మేడమ్ నెల వారి అంగన్వాడీ టీచర్స్ నిర్వహించవలసిన కార్యక్రమాల గురించి వివరించారు. డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ, అంగన్వాడీ టీచర్స్ కి గల పోషన్ ట్రాకర్ యాప్ సాంకేతిక లోపాలు, సందేహాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సూపర్వైజర్స్ రాధిక, నాగమణి, లీలా కుమారి, పద్మ, వాణి, హేమాదేవి, మొహ్మద్ నజీమా బేగం, బ్లాక్ కో-ఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దారుల జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవిందు నరేష్ మాదిగ



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000, మరియు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత, బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 పెంచాలని డిమాండ్ చేస్తూ, మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయడం కోసం, ఆగస్టు 1 న మిర్యాలగూడలో చేయూత పెన్షన్ దారుల జిల్లా మహసభను నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవిందు నరేష్ మాదిగ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్య సమాజ మందిరంలో ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ మరియు చేయూత పెన్షన్ దారుల సదస్సును ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ, అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయకర్త జానకి రామయ్య చౌదరి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దైద సత్యం, మాదిగ జిల్లా నాయకులు నూకపంగ మోహన్ మాదిగ, దైద శీను మాదిగ, బిహెచ్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి హైమత్ ఖాన్, వీహెచ్పీఎస్ వేములపల్లి మండల ఇంచార్జి పాల్వాయి సుధాకర్, బిహెచ్పిఎస్ మిర్యాలగూడ మండల ఇంచార్జి మదన్ నాయక్, రాచూరి సైదులు, పుట్టల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
26 జూలై 2025


# దాతల ఔదార్యం విద్యార్థులకు సౌకర్యం

## విద్యార్థులకు టీ షర్ట్స్, టై-బెల్ట్ అందజేత




**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా దాతలు విద్యార్థులకు సహకారాలు అందిస్తున్నారు. మండలంలోని కొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారి విద్యార్థులకు శుక్రవారం దాతలు ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.గురువారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు రాజిరెడ్డి లు టీ షర్ట్స్, టై-బెల్ట్ ఉచితంగా అందించారు. తమ గ్రామా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ప్రయివేట్ పాఠశాలకు ధీటుగా ఏ మాత్రం తీసిపోకుండా వస్త్రధారణ (యూనిఫారం) ఉండాలని తద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం పెంపొంది చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారనే ఉద్దేశంతో వీటిని పంపిణీ చేసినట్లు దాతలు అభిప్రాయపడ్డారు. దాతల ఔదార్యం విద్యార్థులకు సౌకర్యంతో పాటు ప్రభుత్వ విద్యాభివృద్ధికి సహకారం లాంటిదని మీ చేయూత అభినందనీయమని మండల విద్యాధికారి రామచంద్రం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుక్క మల్లికార్జున్, కాంప్లెక్స్ హెచ్.ఎం శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ లు వెంకట స్వామి, కుమార స్వామి, యువ నాయకులు మన్నె జితేందర్, శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు




**నేటి.సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్. ప్రతినిధి జులై 25 :** కొమురం భీం జిల్లా చింతలమానేపల్లి. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈ రోజు 32 కల్యాణలక్ష్మి మరియు షాదిముబారక్ చెక్కులను సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే మూడు నాలుగు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికార యంత్రాంగం హెడ్ క్వార్టర్స్ లోనే ఉంటూ ఎప్పటికప్పుడు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ దౌలత్, జూనియర్ అసిస్టెంట్లు రావుల ప్రకాష్, రేవంజీ, మాజీ జడ్పీటీసీ ఎల్ములే మల్లయ్య, మాజీ ఎంపీటీసీలు సుధాకర్, తిరుపతి, బాలాజీ, నాయకులు తుకారాం, చారి, తివారి, రమేష్, పోషన్న, శంకర్, కారు, మోహన్, భాస్కర్, బలరాం, కృష్ణ, లచ్చన్న, రాజన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా హనుమంతు

- నియామకపత్రాన్ని అందజేసిన టీపీసీసీ లీగల్‌సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ భిక్షమయ్య గౌడ్



**నేటి సాక్షి, రంగారెడ్డి:** టీపీసీసీ లీగల్‌సెల్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా హ్యూమన్‌రైట్స్, ఆర్టీఐ కన్వీనర్‌గా వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం అంతారం గ్రామానికి చెందిన భ్యాగారి హనుమంతు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ లీగల్‌సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్, టీపీసీసీ లీగల్‌సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ భిక్షమయ్య గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ భిక్షమయ్య గౌడ్‌ను న్యాయవాది హనుమంతు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీపీసీసీ లీగల్‌సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ మాట్లాడుతూ.యువ న్యాయవాది హనుమంతుకు టీపీసీసీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. టీపీసీసీ లీగల్‌సెల్ కోసం కృషిచేస్తూ మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమం లో టీపీసీసీ లీగల్‌సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ దేవగౌడ్, టీపీసీసీ లీగల్‌సెల్ రాష్ట్ర కన్వీనర్ కుర్మ నరేందర్ పాల్గొన్నారు. చాలా సంతోషంగా ఉంది.రంగారెడ్డి జిల్లా టీపీసీసీ లీగల్‌సెల్‌లో నాకు అవకాశం కల్పించిన రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ భిక్షమయ్యగౌడ్‌కు భ్యాగారి హనుమంతు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. గౌరవ పెద్దలు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నా బాధ్యతలను జాగ్రత్తగా నిర్వహిస్తానని చెప్పారు. టీపీసీసీ లీగల్‌సెల్‌కు తన వంతు సహకారం అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని చెప్పారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులను అందిస్తాం



## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ధర్మపురి మండల కేంద్రంలోని స్థానిక యస్ హెచ్ గార్డెన్స్‌లో శుక్రవారం నాడు నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కలిసి పాల్గొని నియోజకవర్గానికి మంజూరు అయిన 5,630 కొత్త తెల్ల రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం 1.24 లక్షల రూపాయలు విలువ గల 124 కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తున్నదని, సన్న బియ్యం,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి,మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నదని, రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాలని,రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని,10 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల కల ఈ రోజు నెరవేరిందని,రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వీటన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,రేషన్ కార్డులు రానివారు ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం వెంటనే వారి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం కొత్త కార్డు రాని వారు ఇబ్బందులు పడాల్సిన పని లేదని,రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని,మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే వీలు ఉంటుందని, ఇది కాకుండా ప్రజాపాలనలో నూ ధరఖాస్తులు స్వీకరిస్తారని, వివరాలను పరిశీలించి.. అర్హత ఉంటే కార్డును వెంటనే మంజూరు చేస్తారనీ, కుటుంబ సభ్యుల పేర్లు జోడింపు ప్రక్రియ కూడా వేగవంతం చేయడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులను మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, ఆర్డీఓ మధు సుధన్ గౌడ్, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర నిధుల ద్వారానే గ్రామాల అభివృద్ధి

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్



**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూలై 25 :** కొమరం భీం జిల్లా రెబ్బెన మండలం గోలేటి గౌతం నగర్ లో కేంద్ర ప్రభుత్వ నిధులచే నిర్మించిన హైమాస్ లైట్లను ప్రారంభించిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్రం నుండి ఇచ్చిన నిదులు ద్వారానే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని 6 గ్యారంటీలు 420 హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన రెండు సంవత్సరాలు కావస్తున్న గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో గ్రామాల్లో అబివృద్ధి లేక కుంటుపడుతున్నాయని కేవలం కేంద్రం నిధులతోనే గ్రామాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు బిజెపి ఓటు వేసి గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు దుర్గం వసంతరావు ఎర్ర రాజేష్, మండల ఉపాధ్యక్షులు చికనం పద్మ ములుకుట్ల ప్రకాష్ దుర్గం సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# భారాస పార్టీ విస్తృతస్థాయి, సమ్మేళన జెండా ఆవిష్కరణ



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు బుగ్గారం మండలం గోపులపూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గాలిపెల్లి మహేష్ ఆధ్వర్యంలో గోపులాపూర్ గ్రామ శాఖ నాయకులు కల్లెం మోహన్ అధ్యక్షతన పార్టీ జెండా అవిస్కరించుకోని భారాస పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి రాబోయే స్థానిక ఎంపీటీసీ,జడ్పీటీసి స్థానాలను కైవసం చేసుకోవడానికి మరియు రాబోయే రోజుల్లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎర్పడటానికి దోహాధపదుతుంధని ధీనికి ప్రతీఒక్కరం పార్టీని బలోపేతం చేయాలని కోరడం జరిగింది.అధేవిదంగా గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు రైతులకు సకాలములో రైతు బంధు రైతు భీమా, చెరువుల నిండా నీళ్లు, 24 గంటల కరెంట్ అందివ్వడం జరిగింది.కాని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత వరకు ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నేరవేర్చకుండా కాలక్షేపం చేస్తు,ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతు బెధిరింపులకు పాల్పడుతు ,నిజాలు తేలియనీయకుండ ప్రజలను మోసం చేస్తున్నట్టువంటి ఈ పార్టీకీ తగిన బుద్ధి చెప్పి ఈ స్థానిక ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్ధులను గెలిపించుకోవలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమము లో స్థానిక నాయకులు, బుగ్గారంమండల మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# ధరల వివరాల బోర్డులు డిసిప్లే చేయాలి

## రాష్ట్ర మీడియా అండ్ జర్నలిజం వైస్ ప్రెసిడెంట్, జెరిపిటి వీరాంజనేయులు



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి** :అన్నమయ్య జిల్లా,జూలై,24: జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్ లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ల్యాబ్ లు నిర్వహించే ప్రతీ ఒక్కరు ప్రజలకు తెలిసేవిధంగా సేవల ధరల వివరాల బోర్డులు తప్పనిసరిగా డిసిప్లే చేయాలని ప్రజా సంకల్ప వేదిక, రాష్ట్ర మీడియా అండ్ జర్నలిజం వైస్ ప్రెసిడెంట్ వీరాంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం-2002 రూల్ 2007, 2009 ప్రకారం ప్రతీ ఆసుపత్రులు, క్లినిక్ లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ల్యాబ్ లు సేవకు వసూలు చేసే రేట్ల వివరాలను తెలుగు, ఆంగ్ల భాషలో రోగుల ప్రయోజనం కొరకు రిసెప్షన్ కౌంటర్ వద్ద కనిపించే విధంగా కంప్లైంట్ టోల్ ఫ్రీ నెంబర్ తో సహా ప్రదర్శించాలని యాజమాన్యాన్ని మరియు ప్రభుత్వాన్ని కోరారు. ప్రతీ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం-2002లో పొందుపరచిన అనుబంధం 3 ప్రకారం ధరల బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. మేనేజ్మెంట్ ప్రతీ సంవత్సరం జూలై 1వ తేదీన సేవల ధరలలో సవరణలు ఉంటే సరిచేసి సదరు జాబితాను రిసెప్షన్ కౌంటర్లో ప్రదర్శించాలి. ప్రతి క్లినిక్ లో వసూలు చేస్తున్న కన్సల్టింగ్ (ఎంట్రీ) ఫీజును సక్రమమా... అక్రమమా... తేల్చాలని, ఇప్పటికే జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు క్లినిక్ ను తొలగించాలని,నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న ప్రైవేటు యాజమాన్యంపై వైద్య ఆరోగ్యశాఖ తక్షణ చర్యలు చేపట్టాలని, మౌలిక వసతులకు పూర్తిగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతల సమావేశం

- ఢిల్లీ లోని తాల్కటోర స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతల సమావేశంలో పాల్గొన్న - గద్వాల్ ఇంచార్జ్ సరిత




**నేటి సాక్షి ప్రతినిధిజోగులాంబ గద్వాల :** దేశ వ్యాప్తంగా ఓబీసీ వర్గాలకు ఏకం చేయడంలో అవగాహన కల్పించడంలో బీసీ నేతల పాత్ర పై సమావేశం కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , బీసీ మంత్రులతో పాటు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత హాజరై ప్రసంగించారు,ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ అణగారిన వర్గాల సామాజిక , విద్యా, ఆర్థిక అభ్యున్నతి కోసం అవశ్యకత ,బలమైన శక్తివంతమైన ఓబీసీ ఉద్యమం పై దిశా నిర్దేశం చేయటానికి రాహుల్ గాంధీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 42 శాతం బిసి బిల్లును ఆమోదం పొందడం జరుగుతుందన్నారు..రాబోయే కాలానికి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ గారిని చేయడం కోసం బడుగు బలహీన వర్గాల బిడ్డలు అండగా పిలుస్తారని సరిత అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎమ్మెల్యేలు , ఎంపీలు, ఎమ్మెల్సీలు ,కార్పొరేషన్ చైర్మన్లు ,మాజీ ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్సీలు ,కాంగ్రెస్ పార్టీ బీసీ ముఖ్య నేతలు , డిసిసి అధ్యక్షులు,పార్టీ బీసీ అనుబంధ సంఘాల నేతలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ,గ్రంథాలయ సంస్థ చైర్మన్లు,మార్కెట్ కమిటీ చైర్మన్లు, బీసీ మేధావులు , బీసీ సంఘాల ముఖ్య నేతలు, బీసీ కుల సంఘాలు నేతలు తదితరులు ఉన్నారు

# చందోలుకు ముఖద్వార వాగ్దానాన్ని సాకారం చేయాలి

**రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు**



**నేటి సాక్షి ప్రతినిధి, (బాపట్ల)జూలై25 :** 1999 వ సంవత్సరంలో జరిగిన కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన బాపట్ల జిల్లా చందోలు గ్రామ వాసి హాజీ బాషా పేరు మీద చందోలు గ్రామానికి ముఖ ద్వారం ఏర్పాటు చేస్తాము అని చెప్పిన వాగ్దానాన్ని నిజం చేసి చందోలుకు అమర జవాన్ హాజీ బాషా పేరుతో ముఖ ద్వారాన్ని ఏర్పాటు చేయాలి అని అదేవిధంగా జిల్లా హెడ్ క్వార్టర్ అయిన బాపట్లలో వార్ మెమోరియల్ మరియు జిల్లా వ్యాప్త మాజీ సైనికుల సంక్షేమం కోసం ఆఫీసుకు స్థలాన్ని కేటాయించాలి అని బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి గారికి వినతి పత్రాన్ని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ, రేపు అనగా 26 జులై 2025 వ తేదీన కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన బాపట్ల ప్రాంతంలోని చందోలుకు చెందిన అమర వీరులు హాజీ బాషా మరియు నిజ%శీ%పట్నం గ్రామానికి చెందిన మస్తాన్ వలి ల చిత్రపటాలకు నివాళులు అర్పించబడును అని తెలియ జేశారు. అంబేద్కర్ సర్కిల్ లో జరపబోవు కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ని ఆహ్వానించినట్లు అదేవిధంగా బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ని కూడా ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు.రేపు అంబేద్కర్ సర్కిల్ లో కార్గిల్ అమర వీరులకు నివాళులు అర్పించిన అనంతరం అంబేద్కర్ సర్కిల్ నుండి త్రవ్వ కాలువ వద్ద ఉన్న అబ్దుల్ కలాం విగ్రహం వరకు జరగబోవు కార్గిల్ విజయోత్సవ ర్యాలీలో కులమతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొనాలని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పిలుపునిచ్చారు. కార్గిల్ వీరులతో పాటు బాబా సాహెబ్ అంబేద్కర్ కి మరియు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కి కూడా నివాళులు అర్పించుకోవటం జరుగుతుంది అని తెలియ జేశారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చలికొండ వెంకట కృష్ణా రావు, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, డి వెంకటేశ్వర్లు, వల్లూరి భావన్నారాయణ, రుక్మధర రావు మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పొగాకు కొనుగోలు చేసే బాధ్యత తీసుకుంటాం

**పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలూరి**



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (ఇంకొల్లు) జూలై25 :** ప్రతి రైతు పొగాకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని కొంత సమయమనం పాటించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఇంకోలు మండలం ఇడుపులపాడు లో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో కూటమి ప్రభుత్వం సంచల నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. రైతుల పట్ల ప్రేమ అభిమానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో ఇబ్బందులు ఉన్న రైతులను ఆదుకోవాలని లక్ష్యంతో ప్రభుత్వం పొగాకు కొనుగోలుకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వమే కొనుగోలు చేయడం అనేది సాహసోపేత నిర్ణయమని రైతుల కోసం చంద్రబాబు వెనకాడకుండా ఈ నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు. 25 వేల ఎకరాల్లో పొగాకు సాగు చేశారని ప్రతి రైతు పంట కొనుగోలు చేసేందుకు అన్ని మౌలిక సదుపాయాలు,వనరులు సమకూర్చుకొని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి రైతు ఆకు కొనుగోలు చేసే వరకు కొనుగోలు కేంద్రాలు ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయాలకతీతంగా కొనుగోలు చేస్తున్నామని ఒక్కరికి న్యాయం చేయడం కోసం వంద మందిని ఇబ్బంది పెట్టలేనని... రాజకీయాలకు తావు లేకుండా ప్రతి రైతు సహకరించాలని కోరారు. రైతులు అధైర్య పడవద్దని ఉన్న పంట మొత్తం కొనుగోలు చేసే బాధ్యత తీసుకుంటామని రాబోయే రోజుల్లో ఎవ్వరు కూడా బర్లీ సాగు చేయవద్దని సూచించారు. కంపెనీలు అగ్రిమెంట్ ఉంటేనే సాగు చేయాలని చివరకు తాను చెప్పిన పంట సాగు చేయవద్దని చెప్పారు. రాజకీయ స్వార్థం కోసం రైతులను గందరగోళపరిచే ప్రకటనలు వార్తలు ప్రచురించొద్దని హితో పలికారు. రాబందుల్లా ఓ రాజకీయ పార్టీ స్వార్థం కోసం పత్రికను అడ్డంపెట్టి రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం మానుకోవాలన్నారు. జనంతో తిరిగే వ్యక్తినని పారిపోయే రకం కాదని ఒక పట్టుదలతో పద్ధతి ప్రకారం ప్రజల కోసం పనిచేసే వ్యక్తిగా ప్రజల కోసం పనిచేస్తున్నట్లు వెల్లడించారు. వైసిపి హయాంలో మార్కెట్లో శనగలు కొనుగోలు చేసి డబ్బులు వసూలు చేసిన చరిత్ర ఎవరిదో చూసుకోవాలన్నారు. ప్రతి పొగాకు కొనుగోలు కేంద్రంలో ఎలాంటి ప్రయోజనం ఆశించకుండా రైతులకు సేవ చేయాలని తలంపుతో ఐదు పదివేలు ఖర్చు పెట్టుకుని భోజనం సైతం పెడుతున్నట్లు వెల్లడించారు. ఇకనైనా పిచ్చి రాతలు మానుకొని రైతులకు ధైర్యం చెప్పేలా సహకరించాలన్నారు. రానున్న రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు కొనసాగించేందుకు... ప్రస్తుతం కొనుగోలు చేసిన ఉత్పత్తులను సెంట్రల్ గోడౌన్ కు తరలిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు కొనుగోలు చేయని ప్రాంతాల రైతుల ఉత్పత్తులను గుళ్ళపల్లి చిలకలూరిపేట మేదరమెట్ల కొనుగోలు కేంద్రాలకు అనుసంధానం చేస్తున్నట్టు తెలిపారు. రైతులు అధికారులకు సహకరించి పంట ఉత్పత్తులను విక్రయించాలన్నారు. నిబంధనల మేరకు పంటను తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, మార్క్ఫెడ్ డిఎం కరుణశ్రీ, సుబ్రహ్మణ్యం , ఇంకొల్లు మండల పార్టీ అధ్యక్షుడు నాయిడు హనుమంతరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు కర్రి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఐదేళ్ల పాలనలో ఏపీ సర్వనాశనం

- రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి ఊబిలోకి నెట్టారు
- సీఎం చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమం వైపు
- ఏపీకి అప్పు ఇవ్వొద్దంటూ వైసీపీ నేతల మెయిల్స్
- అగ్రికల్చర్ డ్రోను ప్రారంభించిన మంత్రి పయ్యావుల,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు





**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (పర్చూరు) జూలై25 :** వైసీపీ గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని, ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిన పెడుతున్నాడని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లు అన్నారు. శుక్రవారం పర్చూరు మండలంలోని పర్చూరు నాగులపాలెం గ్రామాలలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పర్యటించారు. తొలుత పర్చూరు వై జంక్షన్ లోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నేతలు ఆలయ కమిటీ సభ్యులు మంత్రి, ఎమ్మెల్యే కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పర్చూరు బొమ్మల కూడలి లో ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పర్చూరు నగరంలోని నెహ్రూ కాలనీలో,నాగులపాలెం లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను ఆరాతీశారు.. కూటమి ప్రభుత్వం ఏడాదికాలంగా చేసిన సంక్షేమ పథకాలపై కరపత్రాన్ని ఇంటింటికి మంత్రి పయ్యావుల, ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్చూరులో కోటి రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను, నాగులపాలెంలో 60 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను మంత్రి ప్రారంభించారు.అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని నాలుగు కోట్ల రూపాయల శ్రీనిధి చెక్కులను స్వయం సహాయ సంఘాలకు అందజేశారు. సీఎం సహాయనిధి ద్వారా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకున్న 145 మందికి 85 లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను భాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అగ్రికల్చర్ డ్రోన్ మంత్రి పయ్యావుల,ఎమ్మెల్యే ఏలూరి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జగన్ రెడ్డి 10 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిలో పెడుతుంటే ఓర్వలేని జగన్ తన వైసిపి మూకలతో రాష్ట్రానికి అప్పులు ఇవ్వద్దంటూ బ్యాంకర్స్ కు రెండు వందల ఈ మెయిల్ పెట్టించారని మండిపడ్డారు. బుద్ధి జ్ఞానం ఉన్న వాళ్ళు ఎవరు ఇలా రాష్ట్రానికి ద్రోహం చేయాలని చూడరని మండిపడ్డారు. ఇలా రాష్ట్రానికి ద్రోహం చేయాలని కుట్రలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాసిరకం మద్యం అమ్మి 3500 కోట్ల రూపాయల ప్రజల సొమ్మును జగన్ దోచుకున్నాడన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో వ్యవస్థలన్ని భ్రష్టుపట్టాయన్నారు. 15 ఏళ్లు రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తర్ల చేశారని ఎమ్మెల్యే ఏలూరి మండిపడ్డారు. రాష్ట్రాన్ని బాగుచేసే బాధ్యత ప్రజలు సీఎం చంద్రబాబుపై పెడితే ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తే కీలక బాధ్యత మంత్రి పయ్యావులపై చంద్రబాబు ఉంచారని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. స్పష్టమైన అవగాహన ముందు చూపు కలిగిన ఏకైక వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఎన్నడూ లేని విధంగా పొగాకు రైతులను ఆదుకునేందుకు మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు జరపటం కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పేందుకు నిదర్శనం అన్నారు. 35 ఏళ్లుగా క్రియాశీలక రాజకీయాల్లో మంత్రి పయ్యావుల కీలక భూమిక పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామస్థాయి సమస్యల నుంచి అంతర్జాతీయ అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి అని కొనియాడారు. రాజకీయాలలో నూతన పంథాలో ఐకానిక్ గా ఉన్నారని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో మైకు పట్టుకుంటే అసెంబ్లీ వణికి పోయేది.. అధికారంలో మైక్ పట్టుకుంటే అపోజిషన్ మాట్లాడే అవకాశం లేకుండా అన్ని అంశాలపై స్పష్టత బాధ్యతతో చెప్పగలిగే శక్తి సామర్థ్యాలు ఉన్న వ్యక్తి పయ్యావుల అన్నారు. అనంతరం పర్చూర్ మార్కెట్ యార్డ్ లోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులతో పొగాకు కొనుగోలు తీరును అడిగి తెలుసుకున్నారు. బయ్యర్లను కొనుగోలు విధానాన్ని, సమస్యలను అడిగి తెలుసుకుని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. చివర రైతు ఆకు వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, వైస్ చైర్మన్ శంకర శెట్టి చిరంజీవి,మండల పార్టీ అధ్యక్షులు షేక్ శంషుద్దీన్, నాయుడు హనుమంతరావు, తిరుమల శెట్టి శ్రీహరి, పొద వీరయ్య, నల్లపనేని రంగయ్య చౌదరి, తాటి నాగేశ్వరరావు ఆర్డిఓ గ్లోరియా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న పాలనలో ప్రతి ఇంట్లో వెలుగులు

- సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి అపూర్వ స్పందన
- ఏడాది పాలనపై అడుగడుగునా ప్రజల ఆనందోత్సాహం



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) జూలై 25 :** కూటమి ప్రభుత్వ పాలన పై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం కొత్త నందా పాలెం గ్రామంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి , బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ముందుగ హైదర్ పేట్ నుండి కొత్త నందాయపాలెం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కొత్త నందాయపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి అపూర్వ స్పందన లభించింది అక్క చెల్లెమ్మలు, ప్రజలు ఎదురొచ్చి పూలమాలు వేసి హారతులు పట్టి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతి ఇంట్లో సాదరంగా ఆహ్వానించి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి పాలనలో ప్రభుత్వం పై తమకున్న నమ్మకాన్ని చాటి చెప్పారు. గ్రామస్థుల ఆనందోత్సాహాల మధ్య ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అందించిన సంక్షేమం వివరాలు తెలియజేసి కరప త్రాలను పంపిణి చేశారు. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి ప్రణాళికలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి,రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు,బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,రూరల్ పార్టీ అధ్యక్షుడు ముక్కావల సాంబశివరావు, పిట్టలవానిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు అఫ్జల్, కొత్త నందాయపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు రావి రామి రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
26 జూలై 2025


# ముగ్గురు యువకుల ప్రాణాలు కాపాడిన పోలీసులు

- సముద్ర అలల తాకిడికి కొట్టుకు పోతున్నట్లు డ్రోన్ సహాయంతో గుర్తించిన చీరాల రూరల్ ఎస్.ఐ చంద్రశేఖర్
- పోలీస్ సిబ్బందిని, గజ ఈతగాళ్ళను అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**నేటి సాక్షి ప్రతినిధి,(బాపట్ల జిల్లా) జూలై25 :** బాపట్ల జిల్లాలోని వాడరేవు, రామాపురం బీచ్ లకు యాత్రికులు ఎక్కువ సంఖ్యలో వస్తుండడంతో యాత్రికుల రక్షణ కొరకు పటిష్ట భద్రత చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం వాడరేవు సముద్ర తీరంలో ముగ్గురు యువకులు అలల తాకిడికి సముద్రంలో కొట్టుకుపోతుండగా డ్రోన్ సహాయంతో వారిని గుర్తించిన చీరాల రూరల్ ఎస్.ఐ చంద్రశేఖర్ వెంటనే ఆ ప్రదేశంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందిని, గజ ఈతగాళ్ళను అప్రమత్తం చేసి యువకుల ప్రాణాలను కాపాడినారు. వివరాలలోకి వెళితే జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల డిఎస్పీ మోయిన్ సూచనల మేరకు యాత్రికుల భద్రత నిమిత్తము స్థానిక పోలీసులు, గజ ఈతగాళ్ళను వాడరేవు, రామాపురం సముద్రతీరాల వెంబడి పోలీస్ అధికారులు నియమించారు. శుక్రవారం మార్టూరు మండలం కోలలపూడి గ్రామంలో అంకాలమ్మ తల్లి కొలుపుల సందర్భంగా గ్రామానికి చెందిన సుమారు 1000 మంది యాత్రికులు వాడరేవు సముద్ర తీరంలో స్థానాలు ఆచరించడానికి వచ్చినారు. వారిలో ముగ్గురు యువకులు సముద్రంలో ఎక్కువ లోతుకు వెళ్లి మునుగుతుండడంతో ఒక్కసారిగా వచ్చిన అలల తాకిడికి యువకులు సముద్రంలోకి కొట్టుకుపోతుండగా డ్రోన్ సహాయంతో యువకులను గుర్తించిన చీరాల రూరల్ ఎస్సై చంద్రశేఖర్ వెంటనే విధులలో ఉన్న పోలీస్ సిబ్బందిని, గజ ఈతగాళ్లను అప్రమత్తం చెయ్యడంతో వారు వేగంగా స్పందించి తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సముద్రంలోకి ఈదుకుంటూ వెళ్లి కొట్టుకుపోతున్న ముగ్గురు యువకులను కాపాడి ఒడ్డుకు తీసుకొని వచ్చినారు. ఈపురుపాలెం ఎస్సై యువకులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారితో పాటు వచ్చిన గ్రామస్తులకు క్షేమంగా అప్పగించారు. పోలీసులు శరవేగంగా స్పందించి ముగ్గురు యువకుల ప్రాణాలను కాపాడిన తీరు పట్ల యాత్రికులు హర్షం వ్యక్తం చేసినారు. యాత్రికుల రక్షణ కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్, చీరాల రూరల్ ఎస్.ఐ చంద్రశేఖర్ లకు కృతజ్ఞతలు తెలిపినారు తమ ప్రాణాలు సైతం లెక్క చెయ్యకుండా శరవేగంగా స్పందించి సముద్రంలోకి దూకి ఆపదలో ఉన్న ముగ్గురు యువకుల ప్రాణాలను రక్షించిన పోలీస్ సిబ్బందిని, గజఈతగాళ్లను, సముద్ర తీరంలో డ్రోన్ లతో పటిష్ట నిఘా ఉంచిన రూరల్ ఎస్.ఐ ని జిల్లా ఎస్పీ అభినందించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని చీరాల వాడరేవు, రామాపురం సముద్రతీరాలకు వచ్చే యాత్రికులకు రక్షణ కొరకు పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. గతంతో పోలిస్తే మెరుగైన భద్రత చర్యలు తీసుకున్నామన్నారు. ఎక్కువ సంఖ్యలో పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్లను సముద్రతీరం వెంబడ నియమించడం జరిగిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని డ్రోన్ లతో నిఘా ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామన్నారు. ఎక్కువ లోతుకు వెళ్ళే యాత్రికులను హెచ్చరించడానికి పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ఏర్పాటు చేశామన్నారు. యువత పోలీస్ వారి హెచ్చరికలు, సూచనలను పెడచెవిన పెట్టి ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారన్నారు. పోలీస్ శాఖ యాత్రికుల భద్రత, రక్షణ కొరకు పలు సూచనలు, నిబంధనలు చెయ్యడం జరుగుతుందని ప్రజలు గ్రహించాలన్నారు. వాటిని తప్పనిసరిగా యాత్రికులు పాటించాలన్నారు. మద్యం సేవించి సముద్రంలోకి దిగినా, పోలీస్ హెచ్చరికలను ఆచరించకపోయిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# కూటమి ప్రభుత్వంలో పాఠశాల విద్యపై ప్రత్యేక శ్రద్ధ

- 453 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి ఉచితంగా సైకిళ్ల పంపిణీ
- డిసెంబర్ నాటికి 10,000 మంది విద్యార్థులకు సైకిళ్లు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (అద్దంకి) జూలై 25 :** కూటమి ప్రభుత్వ హయాంలో మంత్రి లోకేష్ పాఠశాల విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. ముందుగా సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 104 మంది విద్యార్థులకు సీఎస్ఆర్ నిధులతో ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం మక్కెనవారిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 349 మంది విద్యార్థినీ, విద్యార్థులకు కూడా ఉచితంగా సైకిళ్లను అందజేశారు. 6వ తరగతి నుంచి పదో తరగతి చదువుతున్న మొత్తం 453 మంది విద్యార్థులకు సైకిళ్లను అందించిన అనంతరం కొమ్మాలపాడు పాఠశాల ఆవరణలో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ అద్దంకి నియోజవర్గ పరిధిలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యను అభ్యసిస్తున్న సుమారు 10 వేల మంది విద్యార్థులందరికీ ఈ ఏడాది చివరి నాటికి సీఎస్ఆర్ నిధులతో సైకిళ్లను ఉచితంగా అందిస్తామని స్పష్టం చేశారు. సైకిళ్లు తొక్కడం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో మంచిదని చెప్పిన మంత్రి, ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోనూ సైకిళ్ల వినియోగం తగ్గిందని గుర్తు చేశారు. విద్యార్థినీ, విద్యార్థులు సైకిళ్లను వినియోగించడం వల్ల పాఠశాలకు త్వరగా రావడంతో పాటు శారీరక వ్యాయామంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సీఎస్ఆర్ నిధులతో సైకిళ్లు అందించిన కార్పొరేట్ కంపెనీ ఉపాధ్యక్షులు రఘురామ్ తో పాటు ఇతర కంపెనీల ప్రతినిధులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

### విద్యార్థులకు మంచి వాతావరణంలో విద్యభ్యాసం

కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యార్థులందరూ మంచి వాతావరణంలో విద్యనభ్యసించే విధంగా చర్యలు చేపట్టామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. మంచి భోజనం, మంచి బ్యాగు, నాణ్యమైన పుస్తకాలు ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు సరఫరా చేశామని తెలిపారు. గత ప్రభుత్వంలో విద్యార్థుల బ్యాగులు, పుస్తకాలుపైనా బొమ్మలు వేశారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బొమ్మలు లేకుండా పార్టీలతో సంబంధం లేకుండా మంత్రి లోకేష్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది చదువుకున్న వారు ఉన్నా వారందరికీ నగదు జమ చేశామని చెప్పారు. సాంకేతిక కారణాలతో ఎవరికైనా పథకం అమలు కాకపోయినా... వారికి కూడా నగదు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మక్కెనపాడు పాఠశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ అవసరమని కొందరు అధ్యాపకులు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకురాగా, వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా అసంపూర్తి భవనాలను వెంటనే పూర్తి చేయడంతో పాటు విద్యార్థులకు అవసరం అయితే నూతన భవనాల నిర్మాణం కూడా చేపడతామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు.

### చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం....

రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చివరి ఆయకట్టు వరకు నీరందిస్తామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. మేజరు, మైనరు కాల్వలను కూడా శుభ్రం చేసామని, పూడికతీత పనులు చేపట్టామని తెలిపారు. పూడికతీత పనులకు ఇంకా అవసరమైతే సొంత మిషన్లు పంపిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అవసరమైన గ్రామాల రైతులు సంప్రదించాలని కోరారు. గతేడాది కూడా ఇదే విధంగా సొంత మిషన్లతో కాలువల పూడికతీత పనులు పూర్తి చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. త్వరలోనే రైతులకు కూడా రూ.20వేలు ఆర్థిక భరోసా అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.

అద్దంకి నియోజకవర్గం, సంతమాగులూరు మండలంలో శుక్రవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల అమలును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను



ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 46 మంది లబ్ధిదారులకు చెక్కులను, ఎల్ఓసీలను మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. మక్కెనవారిపాలెం గ్రామంలో రూ.30 లక్షలతో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర చెల్లించాలి

### సిఐటియు. ఏపీ రైతు సంఘం డిమాండ్




**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజక వర్గంలోహెబొప్పాయి రైతులకు కనీసం 25 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఏఐకేఎస్ అనుబంధం, మండల కన్వీనర్, సి సుభాన్,హెవిలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. వ్యాపారస్తులు, మధ్య దళారులు, ప్రారంభంలో 16 రూపాయలు, పెట్టి,హెసిండికేట్ ఐ, రోజు రోజుకి ధర తగ్గించుకుంటూ,13 రూపాయలకు, చేశారన్నారు. రైతులు ఏడాది పంటకి,హెపెట్టిన పెట్టుబడి రావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర కోసం, చిట్వేల్ ,కోడూరులో, బొప్పాయి రైతులు, చేస్తున్న ఆందోళనకు సంపూర్ణహెమద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు విత్తనాలకే, లక్షల్లో ఖర్చు చేస్తున్నారన్నారు. దుక్కెలు, కూలీలు, ఎరువులు, ట్రాన్స్పోర్ట్, ఏడాది పాటు, మధ్యహె దళారులు దగ్గర, వడ్డీకి తేవడం, వారికే సరిపేయాలని కండిషనర్ తో, సిండికేట్ఐ, ధర తగ్గిస్తున్నారు అన్నారు, అనంతపురం, పీలేరులో, 30రూపాయలు ధర పలుకుతుంటే, కోడూరులో మాత్రం, అతి ఘోరంగా, 13 రూపాయలకు, దళారులు కొనుగోలు చేస్తున్నారన్నారు. సూటు పేరుతో, టన్నుకి, 100 కేజీలు తీసివేయాలన్నారు. విపరీతమైన దోపిడీ కారణంగా, రైతులు మోసపోతున్నారు అన్నారు. గత ఏడాది, ఇదే విధాన కొనసాగితే, సిఐటియు ఆందోళన చేసి, కలెక్టరు జాయింట్ కలెక్టర్, మార్కెట్ అధికారులతో, మీటింగ్హెపెసి, గిట్టుబాటు ధర కల్పించాలని, ఆదేశించారు. కానీ అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చూసుకుని, మేలు రకం, ఢిల్లీ కటింగ్, కనీసం 25 రూపాయలు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కోడూరు నియోజకవర్గం లో, గురువారం నుండి రైతులతో స్వచ్ఛందంగా, కోతలు నిలిపివేసి, సమ్మె చేస్తున్నారని, వారికిహెసిఐటియు, ఏపీ రైతు సంఘం,సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి,హెపి. జాన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# స్వీట్ కార్న్ తినడం వల్ల ఇన్ని లాభాలు ఉన్నాయా...?

**నేటి సాక్షి నల్లబెల్లి ప్రతినిధి జులై 25 :** స్వీట్ కార్న్ (తీపి మొక్కజొన్న) తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది కేవలం రుచికరమైన చిరుతిండి మాత్రమే కాదు, అనేక పోషకాలకు నిలయం. ఇందులో కార్బోహైడ్రేట్లు అధికం. ఇవి శరీరానికి తక్షణ, దీర్ఘకాలిక శక్తిని అందిస్తాయి. పీచు పదార్థం కూడా చాలా ఎక్కువ. ఇది జీర్ణక్రియకు చాలా సహాయపడుతుంది. కరిగే ఫైబర్, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. విటమిన్ సి, ఫోలేట్ (విటమిన్ B9), విటమిన్ B3 (నియాసిన్), విటమిన్ B 5 (పాంటోథెనిక్ ఆమ్లం), విటమిన్ B6 ఉంటాయి. విటమిన్ B12 ఉంటుందికానీ చాలా తక్కువగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది.

# సప్తవరి కాలనీలో తాజుద్దీన్ బాబా దర్గ మొక్కులు



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** సప్తగిరి కాలనీలో పవిత్రమైన హజ్రత్ తజుద్దీన్ బాబా దర్గా భక్తుల విశ్వాసానికి చిరునామాగా నిలుస్తోంది. కోరికలు తీర్చే దేవునిగా ఆయనపై భక్తులు అపారమైన భక్తిని ఉంచుతారు. ఎన్నో సాక్షాత్కారాలు, నెరవేరిన మొక్కులు ఈ దర్గాను మరింత పవిత్రతతో నింపాయి. శాంతి, నమ్మకం, మరియు ఆదరణకు నిలయమైన ఈ స్థలం శుక్రవారాలు, ఉరూస్, ఇతర పండుగ సందర్భాల్లో వేలాదిమంది భక్తులతో కిటకిటలాడుతుంది. దర్గా భక్తి మార్గంలో ఉన్నవారికి ఆశాకిరణంగా నిలుస్తూ, అనేక ఆధ్యాత్మిక అనుభూతులను ప్రసాదిస్తుంది. అటువంటి మహత్ముల పుణ్యక్షేత్రంలో ఇటీవల అన్నదాన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. సేవా కార్యక్రమం భక్తుల మనసులను హత్తుకుంది. ఈ పుణ్యకార్యాన్ని చాంద్ పాషా -పటాన్ జాభీర్ కుటుంబ సభ్యులు భక్తి పూర్వకంగా నిర్వహించడం విశేషం. సేవా మనోభావం అందరి హృదయాలను హరిస్తూ, భక్తులలో ఆనందాన్ని నింపింది.

# వివాహిత మహిళ అదృశ్యం



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూలై 25 :** మిర్యాలగూడ మండలం తక్కెళ్ళ పాడు గ్రామానికి చెందిన వివాహిత మహిళ ఈనెల 21వ తేదీన రాత్రి అదృశ్యం కాగా ఆమె కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు గ్రామీణ ఎస్ఐ పీ లక్ష్మయ్య తెలిపారు. వివరాల్లోకి వెళితే తక్కెళ్ళపాడ్ గ్రామానికి చెందిన పొట్టేపాక శైలజ భర్త:శ్రీను 35 సం.లు అను మహిళా ఈనెల 21న రాత్రి తన కుటుంబ సభ్యులతో పాటు భోజనం చేసి ఇంట్లో నిద్రపోయింది అదే రోజు రాత్రి ఎవరికి చెప్పకుండా ఎటో వెళ్ళి పోయి ఇప్పటి వరకు ఇంటికి రాలేదని చుట్టుప్రక్కల ప్రదేశాలు, భంధువుల వద్ద వెతికి వచ్చినా ఆమె జాడ తెలియలేదు. మహిళా ఎత్తు సుమారు 5’4 మరియు చామన ఛాయ రంగు తో పాటు చీర ధరించి వున్నది. కుమారుడు పొట్టేపాక వేణు శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి ముమ్మరముగా దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు ఆమె గురించి ఆచూకీ తెలిసిన వారు 8712670189 ఎస్ ఐ మిర్యాలగూడ రూరల్, 87126715151 సీఐ మిర్యాలగూడ రూరల్ సర్కిల్ లకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

# గ్రంథాలయాల ద్వారా పఠనాశక్తి పెరుగుతుంది:

### మండల విద్యాధికారి బాలు నాయక్:



**నేటి సాక్షి :** గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని ముఖ్యంగా విద్యార్థులు గ్రంధాలయాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని మిర్యాలగూడ మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్ అన్నారు. శుక్రవారం యాదగిరి పల్లి ఉన్నత పాఠశాలలో ఆలగడప, ఉట్లపల్లి, యాదగిరి పల్లి కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ గ్రంధాలయం యొక్క నిర్వహణ ఆవశ్యకతను ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగింది గ్రంథాలయం ద్వారా పఠన శక్తి పెరుగుతుందని విద్యార్థులు ఇష్టపూర్వకంగా కథల పుస్తకాలు చదువుతారని కావున ప్రతి పాఠశాలలో గ్రంథాలయ పీరియడ్ నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాలు ఇవ్వడం జరిగింది కావున వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు కార్యక్రమంలో ఉట్లపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగ్య నాయక్ ఆలగడప కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు